ఈ పేపర్ కోసం
www.visionandhra.in
చూడండి




# విజన్ ఆంధ్ర
తెలుగు దినపత్రిక
VISION ANDHRA TELUGU DAILY

మంగళవారం 17-06-2025 | సంపుటి: 27 సంచిక: 77 | Tuesday 17-06-2025 | Vol.No 27 Issue No .77 | హైదరాబాద్ Hyderabad | పేజీలు: 12+12 | వెల: రూ.4.00 | PUBLISHED FROM: HYDERABAD,NALGONDA | www.visionandhra.in


# నేటి నుంచే రైతు భరోసా అందచేత

- రైతు ఖాతాల్లో నేరుగా నగదు జమ
- ఎకరాలతో సంబంధం లేకుండా అందరికీ వర్తింపు
- సిఎం రేవంత్ రెడ్డి స్పష్టీకరణ



హైదరాబాద్,జూన్16 : తెలంగాణ రైతులకు సీఎం రేవంత్ రెడ్డి శుభవార్త చెప్పారు. రైతు భరోసాకు సంబంధించిన నగదు.. రైతుల ఖాతాల్లో వేస్తున్నట్లు వెల్లడించారు. జూన్ 16వ తేదీ హైదరాబాద్ పోలీస్ కమాండ్ కంట్రోల్ రూంలో జరిగిన మంత్రుల సమావేశంలో ఈ విషయాన్ని స్పష్టం చేశారు సీఎం రేవంత్ రెడ్డి. జూన్ 17వ తేదీ.. మంగళవారం నుంచి రైతు బ్యాంక్ ఖాతాల్లో.. రైతు భరోసా డబ్బులు జమ చేయనున్నట్లు చెప్పారాయన. ఎకరాలతో సంబంధం లేకుండా.. అంటే ఎన్ని ఎకరాలు ఉంటే అన్ని ఎకరాలకు రైతు భరోసా డబ్బులు వేయనున్నట్లు ప్రభుత్వం స్పష్టం చేశారు సీఎం. ఎకరాలకు సీలింగ్ అంటూ ఏమీ లేదని.. ఎన్ని ఎకరాలు ఉంటే అన్ని ఎకరాలకు రైతు భరోసా డబ్బులు వేయనున్నట్లు వెల్లడించారు. ఎకరాలతో సంబంధం లేకుండా రైతులందరికీ ఒకే విడుతలో రైతు భరోసా సొమ్ము జమ చేస్తామని చెప్పారు. మంత్రులంతా గ్రామాల బాట పట్టాలని, ప్రభుత్వం అమలు చేస్తున్న సంక్షేమ పథకాలను ప్రజల్లోకి విస్తృతంగా తీసుకెళ్లాలని సూచించారు. బీఆర్ఎస్ బలంగా ఉన్న జిల్లాల్లో స్థానిక మంత్రులు, ఇన్ చార్జి మంత్రులు కోఆర్డినేట్ చేసుకుంటూ ముందుకు సాగాలని అన్నారు. ఈ నెల చివరి వరకు ప్రభుత్వ పథకాల పై విస్తృత ప్రచారం కల్పించాలని సూచించారు. స్థానిక సంస్థల ఎన్నికలను ప్రతిష్టాత్మకంగా తీసుకొని పార్టీ విజయం కోసం కృషి చేయాలన్నారు. ఇదిలావుంటే రైతు భరోసా నిధులను రేవంత్ ప్రభుత్వం ఇవాళ(సోమవారం) విడుదల చేసింది. రైతు నేస్తం వేదిక నుంచి ఆన్‌లైన్ మీట నొక్కి రైతుల బ్యాంకు ఖాతాల్లో నిధులు జమ చేశారు. 9 రోజుల్లో రూ.9వేల కోట్లు రైతు భరోసా నిధులు జమ చేస్తామని ఈ సందర్భంగా ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి ప్రకటించారు. రైతును రాజుగా చేయడమే కాదు.. వ్యవసాయాన్ని పండుగ చేస్తామని ఉద్ఘాటించారు. రైతు భరోసా వేయగానే విస్తృత ప్రచారం

మిగతా 2లో..

## రాష్ట్రంలోని 34 వైద్య కళాశాలలు పూర్తి స్థాయి వసతులు

- కార్యాచరణ ప్రణాళికను వెంటనే సిద్ధం చేయండి
- అవసరాలు, నిధులపై నివేదిక ఇవ్వాలని సిఎం రేవంత్ ఆదేశం



హైదరాబాద్,జూన్16 : తెలంగాణ రాష్ట్రంలోని 34 వైద్య కళాశాలలు పూర్తి స్థాయి వసతులతో పని చేయాలని.. ఇందుకు అవసరమైన కార్యాచరణ ప్రణాళికను వెంటనే తయారు చేయాలని ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి అధికారులను ఆదేశించారు. ఇందుకోసం అధికారులతో ఒక కమిటీని ఏర్పాటు చేయాలని, ఆ కమిటీ ప్రతి కళాశాలను సందర్శించి అక్కడ ఏం అవసరాలు ఉన్నాయి. ఎంత మేర నిధులు కావాలి, తక్షణమే పూర్తి చేయాల్సిన పనులు, ప్రభుత్వపరంగా అందించాల్సిన సహాయం తదితర వివరాలతో నివేదికను సమర్పించాలని సీఎం ఆదేశించారు. వైద్యారోగ్య శాఖపై ముఖ్యమంత్రి ఎ.రేవంత్ రెడ్డి ఐసీసీసీలో సోమవారం ఆ శాఖ అధికారులతో సమీక్ష నిర్వహించారు. జాతీయ వైద్య మండలి ఎన్ఎంసీ రాష్ట్రంలోని వైద్య కళాశాలలకు సంబంధించి లేవనెత్తిన పలు అంశాలపై చర్చించారు. ప్రభుత్వ వైద్య కళాశాలల్లో నియామకాలు, బోధన సిబ్బందికి ప్రమోషన్లు, వైద్య

మిగతా 2లో..

## మోడీపై నమ్మకంతోనే మూడుసార్లు విజయం

- భాజపా రాష్ట్ర అధ్యక్షురాలు, ఎంపీ దగ్గుబాటి పురందేశ్వరి



రాజమహేంద్రవరం,జూన్16 : ప్రజలు తమపై నమ్మకంతో కేంద్రంలో మూడుసార్లు ఎన్డీయే కూటమిని గెలిపించారని భాజపా రాష్ట్ర అధ్యక్షురాలు, ఎంపీ దగ్గుబాటి పురందేశ్వరి అన్నారు. మోడీ అంటే ఓ నమ్మకమని అన్నారు. అవినీతి రహిత పాలన అందిచిన ఘనత మోడీదేనని అన్నారు. ప్రభుత్వ సుపరిపాలన, పేదల సంక్షేమంపై రాజమహేంద్రవరంలో ఆమె సమీక్ష నిర్వహించారు. అనంతరం మీడియాతో మాట్లాడారు. '2047 నాటికి మనం 'వికసిత్ భారత్' లక్ష్యాన్ని చేరుకోవాలి. ప్రధాని మోదీ ఏ పథకం చేపట్టినా పేదలను కేంద్ర బిందువుగా చేసుకుని కార్యక్రమాలు చేపడతారు. గతంలో కేవలం ఏడు కోట్ల మంది మాత్రమే బ్యాంకింగ్ రంగానికి దగ్గరగా ఉండేవారు. ప్రస్తుతం 52 కోట్ల మందికి సేవలు అందుతున్నాయి. దేశవ్యాప్తంగా 15 కోట్ల మందికి జలజీవన్ మిషన్ కింద మంచినీటి సరఫరా జరుగుతోంది. 12 కోట్ల మందికి మరుగుదొడ్ల సౌకర్యం కల్పించాం' అని పురందేశ్వరి తెలిపారు. ఎపిలో కూటమి ప్రభుత్వం ఇచ్చిన హామీలను నెరవేరుస్తూ సుపరిపాలన అందిస్తోందని అన్నారు. ప్రజలకు మెరుగైన పాలన అందించే కృషి జరుగుతోందని అన్నారు.

## స్థానిక ఎన్నికలపై త్వరలోనే స్పష్టత

- జైలుకు పోవాలన్న తొందరలో కెటిఆర్
- మంత్రి సీతక్క సంచలన వ్యాఖ్యలు



ములుగు,జూన్16 : స్థానిక ఎన్నికల నిర్వహణపై త్వరలోనే స్పష్టత వచ్చే అవకాశం ఉందని రాష్ట్ర మంత్రి సీతక్క అన్నారు. సోమవారం నిర్వహించిన కార్యకర్తల మీటింగ్‌లో స్థానిక సంస్థల ఎన్నికలపై కీలక వ్యాఖ్యలు చేశారు. ఈ ఎన్నికల విషయంలో త్వరలోనే స్పష్టత వచ్చే అవకాశం ఉందని మంత్రి తెలిపారు. నాలుగు నుంచి ఐదు రోజుల్లో పూర్తి వివరాలు బయటకు వస్తాయి. నోటిఫికేషన్ గురించి ఇప్పటివరకు ఎవరూ అధికారికంగా ప్రకటన చేయలేదు. అలాగే తాను కూడా ఎటువంటి తప్పుడు ప్రకటన ఇవ్వలేదు.. నా మాటల్లో మార్పు లేదని స్పష్టతనిచ్చారు. ఈ అంశంపై పూర్తి అవగాహన వచ్చే అవకాశముందని మంత్రి తెలిపారు. ఎన్నికలపై పార్టీ శ్రేణుల అభిప్రాయాలు తీసుకొని ముందుకు సాగుతామని, అన్ని వర్గాలను ప్రతినిధ్యం కలిగించేలా చర్యలు తీసుకుంటామని ఆమె హామీ ఇచ్చారు. ఇది ఇలా ఉండగా.. మంత్రి సీతక్క మరోసారి ఆసక్తికర వ్యాఖ్యలు చేశారు. బీఆర్ఎస్ నేత, ఎమ్మెల్యే కేటీఆర్‌పై ఆసక్తికర వ్యాఖ్యలు చేసారు. కేటీఆర్ జైలుకు పోవాలని కుతూహలంగా ఉన్నారు.. వీలైనంత త్వరగా జైలుకు పంపించాలని మా సీఎంను రెచ్చగొడుతున్నారు.

మిగతా 2లో..

## బిజపి కార్యాలయం ముందు ధర్నా చేయండి

- నిధుల కోసం కిషన్ రెడ్డిని నిలదీయండి
- బిజెపి కార్పోరేటర్ల ధర్నాపై మంత్రి పొన్నం విమర్శలు




హైదరాబాద్,జూన్16 : బిజెపి కార్పోరేటర్లు సమస్య పరిష్కారం కోసం వెళ్లి బిజెపి కార్యాలయం వద్ద ధర్నా చేయాలని హైదరాబాద్ లోని జీహెచ్ఎంసీ కార్యాలయం ఎదుట బీజేపీ నాయకులు, కార్పొరేటర్లు నిర్వహించిన ధర్నాపై తెలంగాణ రాష్ట్ర మంత్రి పొన్నం ప్రభాకర్ తీవ్రంగా స్పందించారు. నిధులను కూడా కిషన్ రెడ్డి వద్ద నిలదీయాలని అన్నారు. జీహెచ్ఎంసీ అభివృద్ధిపై బీజేపీ చేస్తున్న విమర్శలను మంత్రి ఖండించారు. ఈ విషయమై మంత్రి పొన్నం ప్రభాకర్ మాట్లాడుతూ.. బీజేపీ నేతలు ధర్నా చేయాల్సింది జీహెచ్ఎంసీ కార్యాలయం ముందు కాదు.. హైదరాబాద్ నగరం నుండి ప్రాతినిధ్యం వహిస్తున్న కేంద్ర మంత్రి కిషన్ రెడ్డి ఇంటి ముందు ధర్నా చేయాలని మండిపడ్డారు. హైదరాబాద్ నగర అభివృద్ధికి కేంద్రం నుండి ఒక్క రూపాయి కూడా తెచ్చేందుకు ప్రయత్నించకుండా బీజేపీ నాయకులు రాజకీయ స్టంట్లు వేయడం సరికాదని విమర్శించారు. నగర అభివృద్ధికి ప్రధాన అడ్డంకిగా కేంద్ర ప్రభుత్వం మారిందని, దీనికి కేంద్రమంత్రి కిషన్ రెడ్డి వైఫల్యమే కారణమని తెలిపారు. జీహెచ్ఎంసీ అభివృద్ధి,

మిగతా 2లో..

## స్థానిక ఎన్నికలపై ముందే ఎలా చెబుతారు

- మంత్రి పొంగులేటి వ్యాఖ్యలపై పిసిసి చీఫ్ అసహనం



మిగతా 2లో..

హైదరాబాద్,జూన్16 : స్థానిక సంస్థల ఎన్నికలపై రెవిన్యూ మంత్రి పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి చేసిన వ్యాఖ్యలపై టీపీసీసీ అధ్యక్షుడు మహేష్ కుమార్ గౌడ్ తీవ్ర అసంతృప్తిని వ్యక్తం చేశారు. రిజర్వేషన్ల అంశంతో ముడిపడి ఉన్న ఈ ఎన్నికల విషయంలో మంత్రి పొంగులేటి ప్రకటన చేయడాన్ని టీపీసీసీ చీఫ్ మహేష్ కుమార్ గౌడ్ తప్పుబట్టారు. ఈ తరహా అంశాలను కేబినెట్‌లో చర్చించి నిర్ణయం

## కాళేశ్వరంతో ఏమాత్రం ఉపయోగం లేదు

- ఎంతమాత్రం ఇది పనికి వచ్చే ప్రాజెక్ట్ కాదు
- గతంలోనే దీనిపై బిజెపి స్పష్టత ఇచ్చింది
- నేషనల్ డ్యామ్ సేఫ్టీ అథారిటీ నివేదిక కూడా తెలిపింది
- కేంద్రమంత్రి కిషన్ రెడ్డి సంచలన వ్యాఖ్యలు



హైదరాబాద్,జూన్16 : కాళేశ్వరం ప్రాజెక్ట్ రాష్ట్రానికి ఉపయోగం కన్నా నష్టం ఎక్కువగా కలిగించిందని, కేంద్ర మంత్రి కిషన్ రెడ్డి తెలంగాణలోని పాలక పార్టీలపై తీవ్ర విమర్శలు గుప్పించారు. దీనిపై నేషనల్ డ్యామ్ సేఫ్టీ అథారిటీ ఈ మేరకు నివేదిక ఇచ్చిందని వెల్లడించారు. ఈ ప్రాజెక్ట్ ఫీజిబిలిటీ లేనిదిగా బీజేపీ గతంలోనే చెప్పిందని, ఇప్పుడు కూడా సీబీఐ విచారణ కోరుతున్నామని తెలిపారు. కాంగ్రెస్ పార్టీ ఇప్పుడు సీబీఐ విచారణపై మొహం మార్చుకుందని వ్యాఖ్యానించారు. అలాగే బీసీ గణనపై మాట్లాడుతూ, దేశ స్వాతంత్రం తర్వాత తొలిసారి బీసీ జనాభా సేకరణ జరుగుతోందని పేర్కొన్నారు. జనగణనలో వ్యక్తిగత సమాచారం గోప్యంగా

మిగతా 2లో..

## ఏసీబీ ఎదుట హాజరైన కేటీఆర్



హైదరాబాద్ జూన్16 : బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ ఫార్ములా-ఈ కార్ రేసు కేసులో ఏసీబీ విచారణకు హాజరయ్యారు. ఆయనతో పాటు మాజీ అదనపు అడ్వకేట్ జనరల్ రామచందర్‌రావు కూడా విచారణకు హాజరయ్యారు. అంతకుముందు నందీనగర్‌లో బీఆర్ఎస్ అధినేత కేసీఆర్‌తో కేటీఆర్ భేటీ అయ్యారు. ఈ సందర్భంగా ఫార్ములా వన్ విచారణకు సంబంధించి పలు అంశాలపై చర్చించినట్లు తెలుస్తున్నది. ఈ భేటీలో సిద్దిపేట ఎమ్మెల్యే హరీశ్ రావు కూడా పాల్గొన్నారు. అనంతరం తెలంగాణ భవన్‌కు చేరుకున్నారు. మాజీ మంత్రులు, ఎమ్మెల్యేలు, పార్టీ ముఖ్యనాయకులతో భేటీ అయ్యారు. అనంతరం తెలంగాణ భవన నుంచి నుంచి బంజారాహిల్స్‌లోని ఏసీబీ కార్యాలనికి చేరుకున్నారు. ఈ సందర్భంగా ఏసీబీ కార్యాలయం వద్ద పోలీసులు అత్యుత్సాహం

మిగతా 2లో..

# యోగా ప్రతి ఒక్కరి జీవితంలో భాగం కావాలి

- విశాఖ యోగా దినోత్సవంతో గిన్నీస్ రికార్డు
- విశాఖ బీచ్‌లో యోగా ఏర్పాట్లు పరిశీలన
- అధికారులకు పలు సూచనలు చేసిన బాబు



విశాఖపట్నం,జూన్16 : యోగా ప్రతి ఒక్కరి జీవితంలో భాగం కావాలనేదే ప్రభుత్వ ఉద్దేశమని సీఎం చంద్రబాబు అన్నారు. ఆఫ్‌లైన్, ఆన్‌లైన్‌లో నిరంతర శిక్షణ ఇచ్చేలా చర్యలు చేపట్టాలని ఆదేశించారు. విశాఖలో ఈ నెల 21న నిర్వహించబోతున్న యోగా దినోత్సవ ఏర్పాట్లపై సీఎం చంద్రబాబు సమీక్ష నిర్వహించారు. యోగా దినోత్సవ ఏర్పాట్లపై స్పెషల్ చీఫ్ సెక్రటరీ కృష్ణబాబు సీఎంకు వివరించారు. భద్రత ఏర్పాట్లపై డీజీపీ హరీశ్‌గుప్తా వివరించారు. అనంతరం చంద్రబాబు మీడియాతో మాట్లాడుతూ.. పదేళ్ల తర్వాత అతిపెద్ద యోగా కార్యక్రమం చేపడుతున్నాం. వరల్డ్ బుక్ ఆఫ్ రికార్డులకు ఎక్కేలా ఏర్పాట్లు పర్యవేక్షించాలి. సెక్రటేరియట్ యూనిట్ సిబ్బంది పర్యవేక్షణ ఏర్పాట్లు చేయాలి. క్షేత్రస్థాయిలో ఇతర సిబ్బందిని ఏర్పాటు చేస్తే జవాబుదారీతనం ఉండదు. సెక్రటేరియట్ సిబ్బంది, పోలీసులు సమన్వయంతో పని చేయాలి. యోగా నిర్వహణలో కొత్త రికార్డు సృష్టించబోతున్నాం. దాదాపు 3.4 లక్షల మందికి ఒకే ప్రాంతంలో ఏర్పాట్లు చేస్తున్నాం' అని చంద్రబాబు అన్నారు. అంతకుముందు యోగా కార్యక్రమానికి సంబంధించిన ఏర్పాట్లను సీఎం పరిశీలించారు. ఆర్కే బీచ్ వద్దకు వెళ్లి జిల్లా అధికారులతో మాట్లాడి పలు సూచనలు చేశారు. వీఐపీల భద్రత తదితర అంశాలపై అధికారులు సీఎంకు వివరించారు. విశాఖపట్నం నగరంలో నిర్వహించే యోగా కార్యక్రమంతో సరికొత్త రికార్డ్ సృష్టించబోతున్నామని ఆంధ్రప్రదేశ్ ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు అన్నారు. బీచ్ రోడ్ నుంచి రుషికొండ వరకూ ఏర్పాట్లు ఎలా జరుగుతున్నాయో అధికారులను అడిగి ముఖ్యమంత్రి తెలుసుకున్నారు. దీనికి సంబంధించిన వివరాలను సీఎంకు అల్లూరి జిల్లా కలెక్టర్ దినేశ్, ఐపీఎస్ అధికారులు వివరించారు. అనంతరం ఆంధ్ర యూనివర్సిటీలో మంత్రుల కమిటీ, అధికారులతో ముఖ్యమంత్రి సమీక్షా సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా అధికారులకు సీఎం చంద్రబాబు కీలక ఆదేశాలు జారీ చేశారు. సెక్రటేరియట్ యూనిట్‌గా సిబ్బంది పర్యవేక్షణపై ఏర్పాట్లు చేస్తున్నామని పేర్కొన్నారు. క్షేత్రస్థాయిలో ఇతర సిబ్బందిని నియమిస్తే జవాబుదారీ ఉండదని ముఖ్యమంత్రి చంద్రబాబు స్పష్టం చేశారు. సెక్రటేరియట్ సిబ్బంది, పోలీసులు సమన్వయంతో పనిచేయాలని సీఎం చంద్రబాబు సూచించారు. వరల్డ్ బుక్ ఆఫ్ రికార్డ్‌లోకి యోగా కార్యక్రమం ఎక్కేలా ఏర్పాట్లు చేస్తున్నామని అన్నారు. ఆఫ్‌లైన్, ఆన్‌లైన్‌లో నిరంతర శిక్షణ ఇచ్చేలా చర్యలు తీసుకున్నామని అన్నారు. దాదాపు 3.4 లక్షల మంది ఒకే చోట యోగా చేయడానికి ఏర్పాట్లు చేశామని సీఎం చంద్రబాబు వెల్లడించారు. విశాఖలో ఐదు లక్షల మందితో యోగా కార్యక్రమం నిర్వహిస్తున్నామని తెలిపారు. ఒక్కచోటే మూడు లక్షల మందితో యోగా చేసేలా ఏర్పాట్లు చేశామని అన్నారు. ఏపీవ్యాప్తంగా

మిగతా 2లో..

## ఈ- ఫార్మూలాలో అర్వింద్ కుమార్ కీలకం

ఎంపి చామల కిరణ్ కుమార్ రెడ్డి



హైదరాబాద్,జూన్16 : ఫార్ములా ఈ-రేసు కేసులో ఐఏఎస్ అధికారి అరవింద్‌కుమార్ కీలకమైన వ్యక్తి అని, కానీ ఇప్పుడు ఆయన కనిపించట్లేదని ఎంపీ చామల కిరణ్‌కుమార్‌రెడ్డి చెప్పారు. కేటీఆర్ ఏసీబీ విచారణకు హాజరయ్యే ముందు మీడియాతో మాట్లాడుతూ ఎన్నిసార్లయినా జైలు వెళ్లేందుకు సిద్ధమన్నారు. ఆయన వ్యాఖ్యలపై ఎంపీ స్పందించారు. 'అరవింద్ కుమార్ ఎక్కడున్నారో ఎవరికీ తెలియని పరిస్థితి. ఆయన లేరు కాబట్టి ఏమీ కాదని కేటీఆర్ భావిస్తున్నారు. తప్పులు కప్పిపుచ్చుకోవడానికి కేటీఆర్ ఏమైనా చేస్తారు. గతంలో కేటీఆర్ మిత్రుడు కేదార్ విదేశాల్లో చనిపోయారు. కేటీఆర్ ఎ-లాన్‌తోనే ప్రభాకర్‌రావు అమెరికాకు వెళ్లి దాక్కున్నారు'అని ఎంపీ చామల ఆరోపించారు.

# నేటి నుంచే రైతు భరోసా అందచేత

కల్పించాలని ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి కోరారు. ఎన్ని కష్టాలు ఎదురవుతున్నా అన్నదాతలకు అండగా నిలుస్తున్నామని తెలిపారు. 18 నెలల్లో రైతాంగం కోసం రూ.లక్ష కోట్లు కేటాయించామని చెప్పుకొచ్చారు. రుణమాఫీ చేయకుండా రైతులను బీఆర్ఎస్ ప్రభుత్వం మోసం చేసిందని ఆయన మండిపడ్డారు. తమ ప్రభుత్వానికి ఆర్థిక ఇబ్బందులు ఉన్నా హామీలు అమలు చేస్తున్నామని స్పష్టం చేశారు. రుణమాఫీపై ఇచ్చిన మాట నిలబెట్టుకుంటున్నామని అన్నారు.

పదేళ్లు అధికారంలో ఉన్న వాళ్లు రైతుల పేరుతో నాటకాలు ఆడుతున్నారని ధ్వజమెత్తారు. వరి సాగు వేస్తే ఉరి వేసుకోవాల్సిందేనని మాజీ సీఎం కేసీఆర్ గతంలో చెప్పారని, కానీ కాంగ్రెస్ ప్రభుత్వంలో ఇప్పుడు రైతు పండించిన చివరి గింజ వరకూ ధాన్యం కొనుగోలు చేస్తున్నామని వెల్లడించారు. ప్రజాప్రతినిధులు గెలవాలంటే రైతన్నల ఆశీర్వాదం తప్పనిసరిగా ఉండాల్సిందేనని.. ఇందిరమ్మ రాజ్యంలో రైతులే రాజులని సీఎం రేవంత్ రెడ్డి పేర్కొన్నారు. అన్నదాతల అందరి ఖాతాల్లో తొమ్మిది రోజుల్లోనే రైతు భరోసా డబ్బు మొత్తం జమ చేస్తామని డిప్యూటీ సీఎం మల్లు భట్టి విక్రమార్క తెలిపారు. రైతులు పంట పండించే ప్రతి ఎకరాకు రైతు భరోసా వేస్తామని అన్నారు. రైతుల కోసం ప్రతి సంవత్సరం రూ. 70 వేల కోట్లు ఖర్చు చేస్తున్నామని వివరించారు. కాంగ్రెస్, వ్యవసాయానికి విడదీయరాని అనుబంధం ఉందని ఉద్ఘాటించారు. బీఆర్ఎస్ నేతలు పదేళ్ల పంట పరిహారం గురించి ఎందుకు పట్టించుకోలేదని మల్లు భట్టి విక్రమార్క ప్రశ్నించారు. మంగలవారం నుంచే రైతుల ఖాతాల్లోకి రైతు భరోసా వేస్తున్నామని మంత్రి తుమ్మల నాగేశ్వరరావు తెలిపారు. ఎంత కష్టమైనా వెంటనే రైతుల ఖాతాల్లో డబ్బులు జమ చేయాలని సీఎం రేవంత్‌రెడ్డి ఆదేశించారని అన్నారు. దేశంలో నంబర్‌వన్‌గా తెలంగాణ రైతులను నిలిపే బాధ్యతను రేవంత్ సర్కార్ తీసుకుందని మంత్రి తుమ్మల నాగేశ్వరరావు పేర్కొన్నారు.

# స్థానిక ఎన్నికలపై ముందే ఎలా చెబుతారు

తీసుకోవాల్సిన అవసరం ఉందని, వాటిని ముందుగానే మీడియాకు వెల్లడి చేయడం సరైంది కాదని ఆయన అన్నారు. ఒక మంత్రిత్వ శాఖ పరిధిలోని అంశంపై వేరొకరు మాట్లాడడం అనవసరమైన మాట్లాడ్డం ఏంటని టీపీసీసీ చీఫ్ మహేష్ గౌడ్ మండిపడ్డారు. అంతేకాదు, ప్రస్తుతం కోర్టు పరిధిలో ఉన్న వివాదాస్పద అంశాలపై మాట్లాడేటప్పుడు మంత్రులు ఎంతో జాగ్రత్తగా వ్యవహరించాల్సిన అవసరం ఉందని ఆయన సూచించారు. అలాంటి సున్నితమైన విషయాలను మీడియా ముందుకు తీసుకురావడం పట్ల పార్టీ అధిష్ఠానం అసహనం వ్యక్తం చేసింది. ఈ తరహా ప్రకటనలు పార్టీని, ప్రభుత్వాన్ని ఇబ్బందుల్లోకి నెట్టే అవకాశం ఉన్నందున పార్టీతో సంప్రదించకుండా ఏ విధమైన ప్రకటనలు చేయొద్దని టీపీసీసీ చీఫ్ మంత్రులకు సూచించారు. ప్రతి మంత్రి తమ శాఖ పరిధిలోని అంశాల పట్ల మాత్రమే స్పందించాలని, కోర్టు పరిధిలో ఉన్న విషయాలపై మాట్లాడేటప్పుడు మరింత బాధ్యతాయుతంగా వ్యవహరించాలన్నారు. ఇలాంటి వ్యాఖ్యలు మళ్లీ పునరావృతం కాకుండా చూడాలని టీపీసీసీ చీఫ్ ప్రభుత్వ మంత్రులను కోరారు.

# రాష్ట్రంలోని 34 వైద్య కళాశాలలు

కళాశాలలకు అనుబంధంగా ఉన్న ఆసుపత్రుల్లో పడకల పెంపు, ఆయా కళాశాలలకు అవసరమైన వైద్య పరికరాలు, ఖాళీల భర్తీ వీటన్నింటిపై సమగ్ర నివేదిక రూపొందించి అందించాలని అధికారులను సీఎం ఆదేశించారు. రాష్ట్ర ప్రభుత్వం నుంచి విడుదల చేయాల్సిన నిధులను వెంటనే విడుదల చేస్తామని సీఎం తెలిపారు. కేంద్ర ఆరోగ్య శాఖ నుంచి నిధులు, అనుమతులకు సంబంధించిన అంశాలుంటే వెంటనే తెలియజేయాలని కేంద్ర మంత్రి నడ్డా, ఆ శాఖ అధికారులను సంప్రదించి వాటిని పరిష్కరిస్తామని సీఎం పేర్కొన్నారు. నర్సింగ్ కళాశాలల్లో జపనీస్ (జపాన్ భాష) ను ఒక ఆప్షనల్‌గా నేర్పించాలని, జపాన్‌లో మన నర్సింగ్ సిబ్బందికి డిమాండ్ ఉందని సీఎం తెలిపారు. ఈ విషయంలో మనకు మద్దతు ఇచ్చేందుకు జపాన్ ప్రభుత్వం సిద్ధంగా ఉందని సీఎం వెల్లడించారు. ఆసుపత్రులకు వచ్చే రోగులు, వారిని పరీక్షించే వైద్యులు, ఆసుపత్రుల సమయాల పర్యవేక్షణకు ఒక యాప్‌ను వినియోగించే అంశంపై అధ్యయనం చేయాలని సీఎం అధికారులకు సూచించారు. విద్యా, వైద్య రంగాలు ఎంతో కీలకమని, ప్రతి నెలా మూడో వారంలో ఈ రెండు శాఖలపై సమీక్ష నిర్వహించాలని ప్రభుత్వ ప్రధాన కార్యదర్శిని సీఎం రేవంత్ రెడ్డి ఆదేశించారు.

# కాళేశ్వరంతో ఏమాత్రం ఉపయోగం లేదు

ఉంటుందని స్పష్టం చేశారు. మోదీ 11 ఏళ్ల పాలనపై బీజేపీ చేపట్టిన కార్యక్రమాలకు ప్రజలు విశేషంగా స్పందిస్తున్నారని తెలిపారు. తెలంగాణలో స్థానిక సంస్థల ఎన్నికలపై రాష్ట్ర ప్రభుత్వం సమయం తీసుకుంటోందని చెప్పారు. ఇప్పటికే ఎన్నికలు ఆలస్యం అయ్యాయని, బీసీలకు 42 శాతం రిజర్వేషన్లు అమలు చేయాలని డిమాండ్ చేశారు. ఎన్నికలు ప్రజాస్వామ్య స్ఫూర్తితో జరగాలే కానీ తూతూ మంత్రంగా కాకూడదని హితవు పలికారు. అన్ని స్థానాల్లో బీజేపీ స్వతంత్రంగా పోటీ చేస్తుందని చెప్పారు. తెలంగాణలో ఫోన్ ట్యాపింగ్ వ్యవహారంపై హైకోర్టులో బీజేపీ పిటిషన్ వేసిందని, అది పెండింగ్‌లో ఉందని పేర్కొన్నారు.

ప్రభుత్వం సీబీఐకి కేసు ఎందుకు ఇవ్వడం లేదని ప్రశ్నించారు. తమ ఫోన్లను ట్యాప్ చేశారన్నది హైకోర్టుకు ఇచ్చిన ప్రభుత్వ నివేదికలో కూడా ఉందని వెల్లడించారు. అలాగే గోదావరి జలాల విషయంపై రాష్ట్రాల మధ్య సంప్రదింపులు జరిపి పరిష్కారం వెతుకుతామని కిషన్ రెడ్డి స్పష్టం చేశారు. రెండు ప్రభుత్వాలు కలిసి చర్చించుకోవాలన్నది ఆయన అభిప్రాయం. రెండు రాష్ట్రాల ప్రజలు 'మనవారే' అనే భావనతో కలిసి పనిచేయాలన్నారు. కేసీఆర్ గతంలో 'బేసిన్లు లేవు, భేషజాలు లేవు' అని అన్నారని, ఇప్పుడు మాత్రం ఆయనే మౌనంగా ఉన్నారని విమర్శించారు. మూడు టీఎంసీలు పోతున్నా, కేసీఆర్ తన ఫార్మ్‌హౌస్‌లో నిద్రిస్తున్నారని ఎద్దేవా చేశారు.

కాంగ్రెస్, బీఆర్ఎస్ కలిసి డ్రామాలు ఆడుతున్నాయని, ప్రజలు ఈ రెండు పార్టీలను తిరస్కరించారని అన్నారు. ఇక కేసీఆర్ ప్రభుత్వం గతంలో మెడికల్ కాలేజీల కోసం దరఖాస్తు చేయలేదని, మౌలిక వసతుల లోపం కారణంగా కేంద్ర ప్రభుత్వం తిరస్కరించిందని కిషన్ రెడ్డి తెలిపారు. కొత్త ప్రభుత్వంపైనా ఇదే పరిస్థితి కొనసాగుతోందని విమర్శించారు. ఇక తాజాగా రాజాసింగ్ చేసిన వ్యాఖ్యలపై స్పందిస్తూ.. ఆయన పార్టీ కార్యకర్త. పార్టీ కోసం త్యాగాలు చేసిన వ్యక్తి అని పేర్కొన్నారు. అయినా, ఆయన చెప్పిన మాటలపై పార్టీ లోపల చర్చిస్తామని చెప్పారు. చివరిగా హింస ద్వారా మార్పు రాదని, ఆయుధాలను వదిలి పెట్టి శాంతి మార్గాన్ని అనుసరించాలని మావోలను కోరారు. ప్రజాస్వామ్యంలో మార్పు హింసతో కాదు, చర్చతో సాధ్యమవుతుందని అన్నారు.

# నిరుపేద ఆర్యవైశ్య కుటుంబాలకు ఉప్పల ట్రస్ట్ ఆధ్వర్యంలో గృహనిర్మాణం ప్రారంభం

కల్వకుర్తి,( విజన్ ఆంధ్ర )ఫ జూన్ 16 : కల్వకుర్తి పట్టణానికి చెందిన ఇద్దరు నిరుపేద ఆర్యవైశ్య కుటుంబాలకు ఉప్పల చారిటబుల్ ట్రస్ట్ ఆధ్వర్యంలో ఉచితంగా గృహ నిర్మాణ కార్యక్రమం ప్రారంభమైంది. సోమవారం ఈ కార్యక్రమంలో ట్రస్ట్ చైర్మన్, బీఆర్ఎస్ పార్టీ రాష్ట్ర నాయకులు, మిషన్ భగీరథ మాజీ వైస్ చైర్మన్ ఉప్పల వెంకటేష్ భూమిపూజ నిర్వహించారు. ఈ కార్యక్రమంలో బీఆర్ఎస్ పార్టీ నాయకులు, కార్మిక సంఘం అధ్యక్షుడు సూర్యప్రకాశ్ రావు, పట్టణ అధ్యక్షుడు బావండ్ల మధు, మాజీ మున్సిపల్ చైర్మన్ శ్రీశైలం, తెలంగాణ జాగృతి పట్టణ అధ్యక్షుడు దారమోని గణేష్, భగత్ సింగ్, కనుక సత్యం, అల్లుడు కృష్ణ తదితరులు పాల్గొన్నారు. ఆర్యవైశ్య సంఘాల తరపున మండల అధ్యక్షుడు గంధం కిరణ్ ప్రసాద్, పట్టణ అధ్యక్షుడు వాస శేఖర్, ప్రధాన కార్యదర్శి సంబు ముత్యాలు, జిల్లా యూత్ ప్రధాన కార్యదర్శి పూరి రమేష్, ఆర్గనైజింగ్ కార్యదర్శి కొండూరు కృష్ణయ్య, యువజన సంఘం అధ్యక్షుడు సంబు తరుణ్, కోశాధికారి గుండ్ల రేవంత్, సంఘ నాయకులు గందె రవి,



బచ్చు మురళి, రాము తదితరులు హాజరయ్యారు. కాలనీవాసులు ఈ సహాయానికి కృతజ్ఞతలు తెలిపారు.

**PUBLIC NOTICE**

It is hereby informed to the general public that my client, **SRI GOLLA RAMCHANDRAIAH**, S/o. Golla Shivaiah, aged about 37 years, Occ: Business, R/o. H.No. 3-50, Ekmamidi Village, Nawabpet Mandal, Vikarabad District, Telangana; has entered into an Agreement of Sale for purchasing Agricultural land admeasuring Ac.1-39 guntas in Survey No.135/అ/1/2 and Ac.0-01 guntas in Survey No.136/అ/2/2/2 (Totally admeasuring Ac of 2-00 Acers), situated at Ekmamidi Village, Nawabpet Mandal, Vikarabad District, Telangana State; with SMT. THUMUKUTA KAMSAMMA alias MYATHARI KAMSAMMA, W/o. Thumukuta Ravi Kumar alias Myathari Ravi Kumar who had earlier acquired title and ownership over the same from her mother Smt. Devaram pally Yadamma, W/o. Devaram pally Kistaiah vide Gift Deed (Gift Settlement in favour of Family Member) bearing Doct.No.1415/2024 registered at the Office of Tahsildar & Joint Sub-Registrar, Nawabpet.

As such any person/s having any right, claim, interest or demand over the said property may intimate the same with all relevant documents, if any, to the undersigned within seven days from the date of publication of this notice, failing which my client shall proceed further with registration of sale deed in his favour and no claims shall be entertained later.

SD/-
A. SAI KHANNA, Advocate
H.No.11-1-624/6/44, NTR Nagar,
Chilkalguda, Secunderabad-61.
Cell: 99124 35670

# నూతన కలెక్టర్ కు అభినందనలు తెలిపిన టీఎన్జీవో నేతలు



హనుమకొండ జిల్లా ప్రతినిధి జూన్ 16( విజన్ ఆంధ్ర ) హనుమకొండ జిల్లా టీఎన్జీవో అధ్యక్షులు ఆకుల రాజేందర్ ఆధ్వర్యంలో టీఎన్జీవో నాయకులు నూతన కలెక్టర్ గా బాధ్యతలు స్వీకరించిన స్నేహ షబరీష్ ఐఏఎస్ ను సోమవారం మర్యాదపూర్వకంగా కలెక్టరేట్ కార్యాలయంలో కలిసి పుష్పగుచ్చం అందించి అభినందనలు తెలియజేయడం జరిగినది. ఈ కార్యక్రమంలో జిల్లా కార్యదర్శి బైరి సోమయ్య, అసోసియేట్ అధ్యక్షులు పుల్లూరు వేణుగోపాల్, కేంద్ర సంఘ నేతలు రాము నాయక్, పెన్షనర్ల సంఘం నేతలు సర్వర్ హుస్సేన్, గోవర్ధన్ జిల్లా టీఎన్జీవో నేతలు సురేష్, శ్రీనివాస్, రాజీవ్, ప్రణయ్, పృథ్వి,మెహబూబ్ ,అజీమ్ ,రమేష్ ,ఫాతిమా, సురేఖ,నాగరాణి గ్రేస్,చైతన్య, రవళిక, నిఖిల్, సుధాకర్, సాయి, రాజు, లక్ష్మణ్ తదితరులు పాల్గొన్నారు.

# బిజెపి కార్యాలయం ముందు ధర్నా చేయండి

సమస్యల పరిష్కారానికి రాష్ట్ర ప్రభుత్వం ఎప్పటికప్పుడు తగిన చర్యలు తీసుకుంటోందని మంత్రి స్పష్టం చేశారు. ఎన్నికల ముందు ఈ విధమైన రాజకీయాలు చేయడం కన్నా, కిషన్ రెడ్డి ఇంటి ముందు ధర్నా చేస్తే మేము కూడా వస్తాం అని మంత్రి పిలుపునిచ్చారు. హైదరాబాద్ అభివృద్ధికి అందరం కలిసి నిధులు తీసుకురావాలన్న మంత్రి, ఈ విషయాన్ని రాజకీయాలకు దూరంగా ఉంచాలని అన్నారు. నగర అభివృద్ధి మా బాధ్యత. రాజకీయాలు దానికి అడ్డుకావద్దు అని హెచ్చరించారు. మొత్తంగా కేంద్రం నుండి నిధులు తీసుకురావడానికి బీజేపీ నాయకులు తమ సొంత నేత కిషన్ రెడ్డిపై ఒత్తిడి తీసుకురావాలని మంత్రి పొన్నం ప్రభాకర్ సూచించారు.

# స్థానిక ఎన్నికలపై త్వరలోనే స్పష్టత

కేటీఆర్, కవిత మధ్య పోటీ ఉంది.. కవిత జైలుకు పోయివచ్చి బీసీ ఎజెండా ఎత్తుకుంది.. నేను వెనకబడ్డా అని కేటీఆర్ కూడా జైలుకు వెళ్లే పథకం రచించాలని అనుకుంటున్నాడు. కేటీఆర్ పొగరుతో మాట్లాడుతున్నాడు. ఏదో ఆశించి కేటీఆర్ జైలుకు పోవాలను కుంటున్నాడని వ్యంగ్యంగా వ్యాఖ్యానించారు. ప్రస్తుతం ఈ వ్యాఖ్యలు హాట్ టాపిక్ గా మారాయి.కేటీఆర్‌కు జైలుకు పోవాలని కుతూహలంగా ఉన్నారని ఎద్దేవా చేశారు. వీలైనంత త్వరగా జైలుకు పంపించాలని సీఎం రేవంత్ రెడ్డిని రెచ్చగొడుతున్నారని అన్నారు. కేటీఆర్, కవిత మధ్య పోటీ ఉందని తెలిపారు. కవిత జైలుకు పోయివచ్చి బీసీ ఎజెండా ఎత్తుకున్నారని.. తాను వెనకబడ్డానని భావించి కేటీఆర్ కూడా జైలుకు పోయి పథకం రచించాలని అనుకుంటున్నారని సెటైర్ విసిరారు. కేటీఆర్ పొగరుతో మాట్లాడుతున్నారని మండిపడ్డారు. ఏదో ఆశించి కేటీఆర్ జైలుకు పోవాలని అనుకుంటున్నారన్నారు. తోడేళ్ళలా దోచుకుని... ఇప్పుడు వినయం ప్రదర్శిస్తున్నారని మండిపడ్డారు. 'కేటీఆర్ పొగరుతో మాట్లాడుతున్నారు .. మా సీఎం పౌరుషంతో మాట్లాడుతున్నారు' అని అన్నారు. కేటీఆర్ వ్యవహారాన్ని దర్యాప్తు సంస్థలే చూసుకుంటాయని తెలిపారు. ఈరోజు ముఖ్యమంత్రి అధ్యక్షతన ఐసీసీసీలో జరుగనున్న మంత్రివర్గ సమావేశంలో పంచాయతీ ఎన్నికలపై స్పష్టత వస్తుందని మంత్రి సీతక్క పేర్కొన్నారు.కాగా.. ఫార్ములా ఈ కార్ రేస్ కేసులో ఏసీబీ ఎదుట విచారణకు హాజరయ్యారు మాజీ మంత్రి కేటీఆర్. విచారణకు ముందు కేటీఆర్ ఆసక్తికర ట్వీట్ చేశారు. ఇప్పటికి మూడు సార్లు విచారణకు పిలిచారని, ముప్పైసార్లు విచారణకు పిలిచినా హాజరవుతానన్నారు. తనను ఏసీబీ విచారణకు పిలిచి రాక్షసానందం పొందుతున్నారని, అవసరమైతే తనను అరెస్ట్ కూడా చేయొచ్చంటూ వ్యాఖ్యలు చేశారు. అయినప్పటికీ తనకు జైలు, కేసులు కొత్తేమీ కాదని తెలంగాణ ఉద్యమ సమయంలో జైలుకు వెళ్లి వచ్చానంటూ మాజీ మంత్రి ట్వీట్ చేశారు. జైలు గురించి కేటీఆర్ చేసిన ఈ వ్యాఖ్యలపైనే మంత్రి సీతక్క సెటైరికల్ కామెంట్స్ చేశారు.

# యోగా ప్రతి ఒక్కరి జీవితంలో భాగం కావాలి

రెండు కోట్ల మంది యోగా డేలో పాల్గొంటారని చెప్పారు. యోగా డేలో నేవీ 11 యుద్ధ నౌకలను ప్రదర్శిస్తోందని ముఖ్యమంత్రి వివరించారు. ఒక చారిత్రక కార్యక్రమానికి విశాఖపట్నం వేదిక అవుతోందని అన్నారు. 11ఏళ్ల యోగా డేకు విశాఖ అనువైన ప్రదేశమని సీఎం చంద్రబాబు పేర్కొన్నారు. 'ప్రశాంతతకు, పాజిటివ్ యాటిట్యూడ్‌కు నిలయం విశాఖపట్నం. ఇక్కడి ప్రజలకు ఒక పిలుపునిస్తే దాన్ని పాటిస్తారు. 11వ అంతర్జాతీయ యోగా దినోత్సవం విశాఖలో చేయాలని ప్రధానమంత్రి నరేంద్రమోదీ కోరారు. విశాఖపట్నం యోగాకు అనువైన ప్రదేశం. యోగ అందరి జీవితాల్లో భాగం కావాలి. ఒత్తిడి, ఆరోగ్య సమస్యలు యోగా ద్వారా తగ్గుతాయి. యోగా అనేది వారసత్వ సంపద.. ప్రజల భవిష్యత్తు కోసం చేస్తున్న పెద్ద ఈవెంట్ ఇది. అందరూ అన్నివర్గాల ప్రజలు భాగస్వాములు కావాలని కోరుతున్నాం. యోగా ప్రివెంటివ్ హెల్త్‌కి బాగా ఉపయోగపడుతుంది. యోగా ద్వారా మన కోసం మనం సమయం కేటాయించాలి. యోగాకి చదువు అక్కరలేదు కామన్‌సెన్స్ ఉంటే సరిపోతుంది. హెల్తీ వెల్తి హ్యాపీ సొసైటీ కోసం పనిచేస్తున్నాం. ప్రధానమంత్రి నరేంద్రమోదీ యోగా ఎక్కువగా ప్రమోట్ చేస్తున్నారు.ఆరోగ్య ఆంధ్ర ప్రదేశ్ మా లక్ష్యం' అని సీఎం చంద్రబాబు ఉద్ఘాటించారు. 'విశాఖపట్నం ఒక ప్రాంతంలోని 3.5 లక్షల మంది.. విశాఖ అంతట కలిపి 5 లక్షల మంది పాల్గొంటున్నారు. రాష్ట్రవ్యాప్తంగా రెండు కోట్ల మంది పాల్గొంటున్నారు. యోగా ద్వారా గిన్నిస్ రికార్డుతో పాటుగా సుమారుగా 22 రికార్డులు నమోదు చేయబోతున్నాం. వర్షం వస్తే ప్రత్యామ్నాయ ఏర్పాట్లు కూడా చేశాం. ప్రస్తుతం వర్షం వచ్చేందుకు ఆస్కారం లేదు. సెంట్రల్ ఇన్‌స్టిట్యూట్ ఆఫ్ నేచురోపతి అండ్ యోగా చేయాలని ఆలోచన చేస్తున్నానీ. సమర్థవంతంగా, నిర్వహించేందుకు అన్ని ఏర్పాట్లు చేస్తున్నాం. ప్రజలు, ప్రజా ప్రతినిధులు భాగస్వాములు కావాలి. ఈ కార్యక్రమం తదనంతరం కూడా యోగాని కొనసాగిస్తాం' అని సీఎం చంద్రబాబు వెల్లడించారు. అంతకుముందు విశాఖ చేరుకున్న సీఎం చంద్రబాబుకు పలువురు రాష్ట్ర మంత్రులు కందుల దుర్గేశ్, వంగలపూడి అనిత, గుమ్మిడి సంధ్యారాణి, డోలా బాలవీరాంజనేయస్వామి, కొండపల్లి శ్రీనివాస్, కొల్లు రవీంద్ర, ఎమ్మెల్యేలు, ఉన్నతాధికారులు స్వాగతం పలికారు.

# ఏసీబీ ఎదుట హాజరైన కేటీఆర్

ప్రదర్శించారు. కార్యాలయం గేటు వద్దే బీఆర్ఎస్ నాయకులను అడ్డుకున్నారు. దీంతో పోలీసులకు, బీఆర్ఎస్ శ్రే ణులకు మధ్య వాగ్వాదం చోటుచేసుకున్నది. పోలీసుల తీరుపై ఆగ్రహం ఆగ్రహం వ్యక్తం చేశారు. రేవంత్ రెడ్డి వ్యతిరేకంగా పెద్దపెట్టున నినాదాలు చేశారు.

# మైనర్ బాలికలను ప్రేమ పేరుతో వేధిస్తే కఠిన చర్యలు తప్పవు ఎస్ఐ గొల్లపల్లి అనూష

జన్నారం, జూన్ 16 (విజన్ అంధ్ర) : మైనర్ బాలి కలను ప్రేమ పేరుతో విధించిన, అనుచిత వ్యాఖ్య లు చేసిన కఠిన చర్యలు తప్పవని జన్నారం ఎస్ఐ గొల్లపల్లి అనూష హెచ్చరించారు. సోమవారం రో జున విలేకరులతో ఆమె మాట్లాడుతూ ఈ నెల 1వ తేది రోజున మండలంలోని ఒక గ్రామానికి చెం దిన మైనర్ బాలిక కనబడటం లేదని బాలిక తల్లి ఇచ్చిన ఫిర్యాదు మేరకు దర్యాప్తు చేస్తే అదే గ్రామా నికి చెందిన మోతె అర్జున్ అనే వ్యక్తి ఆ బాలికకు మాయ మాటలు పెళ్లి ఆమెను శారీరకంగా వాడు కొని హైదరాబాద్ తీసుకవెళ్లి పెళ్లి చేసుకున్నాడని అతనిని పట్టుకొని ఆయనపై కిడ్నాప్, రేప్ కేసుల తోపాటు ఫోక్సో కేసు నమోదు చేసి కోర్టులో హాజ రుపరచగా నిందుతునికి కోర్టు 14 రోజుల రిమాం డ్ విధించినట్లు తెలిపారు. అంతేకాకుండా మైనర్ బాలికల విషయంలో చట్టాలు చాలా కటినంగా వు న్నాయని బాలికలను ప్రేమ పేరుతో వేధించిన, అ నుచిత వ్యా ఖ్యలు చేసిన కఠిన చర్యలు తప్పవని హెచ్చరించారు. మైనర్ బాలికలు ఎవరైనా ప్రేమ పేరుతో వేధింపులకు గురౌతుంటే పోలీసులను సం ప్రదించాలని మీ పేరు మీ కుటుంబ సభ్యుల పేర్లు గోప్యంగా వుంచుతామని తెలిపారు.

# ప్రతి ఇంటికి వెళ్లి అవగాహన కల్పించాలి..

## వర్షం కాలంలో సిజినల్ వ్యాధులు వ్యాప్తించకుండా చూడాలి..

## వ్యవసాయ మార్కెట్ కమిటీ చైర్మన్ కొప్పుల వేణారెడ్డి..

సూర్యాపేట జూన్ 16:(విజన్ ఆంధ్ర) : ప్రతి ఇంటికి వెళ్లి మునిసిపల్ సిబ్బంది అవగాహన కల్పించాలని వ్యవసాయ మార్కెట్ కమిటీ చైర్మన్ కొప్పుల వేణారెడ్డి అన్నారు. సోమవారం సూర్యాపేట జిల్లా కేంద్రం 14 వ వార్డులో రాష్ట్ర ప్రభుత్వం ఏర్పాటు చేసిన 100 రోజుల ప్రణాళికలో భాగంగా 15 వ రోజు సమావేశం నిర్వహించారు. ఈ కార్యక్రమానికి హాజరై వేణారెడ్డి మాట్లాడుతూ పట్టణ ప్రజలు తమ ఇండ్లలోని కూలర్లు,టైర్లు,చెట్ల తొట్టిలలో నీరు నిల్వ ఉండు ప్రాంతాలలో మురికినీరు నిల్వ లేకుండా దోమలు వృద్ధి చెందకుండా చూసుకోవాలన్నారు. ఎప్పటి కప్పుడు ఇంటి పరిసరాలను పరిశుభ్రంగా ఉంచుకోవాలని, శిధిలావస్థలో ఉండి కూలిపోవడానికి సిద్ధంగా ఉన్న ఇండ్లలో ప్రజలు నివసించకుండా సురక్షిత ప్రాంతాలకు వెళ్లి నివసించాలని అన్నారు. గృహ, వాణిజ్య ,వ్యాపార సంస్థల వారు తమ ఇండ్ల లోని చెత్తను తడి ,పొడి,హానికరమయిన చెత్తను వేరుచేసి మున్సిపల్ వాహనాలకు ఇవ్వాలన్నారు. వీధులలో సంచరించు కుక్కల పట్ల జాగ్రత్తగా ఉండాలని పెంపుడు కుక్కల మెడకు బెల్ట్ లు, టీకాలు వేయించాలి అన్నారు. నిరుపేద మహిళలను గుర్తించి వారిని స్వయం సహాయక గ్రూప్ గా ఏర్పాటు చేయుటకు మహిళలకు అవగాహన కల్పించాలి. చిరు వ్యాపారాలు చేసుకునే వారిని గుర్తించి స్ట్రీట్ వెండర్ సంఘాలు చేయుటకు ప్రతి పాదనలు తీసుకోవాలి. వ్యాపార సంస్థలను గుర్తించి ట్రేడ్ లైసెన్స్ వసూలు చేయడంతో పాటు రానున్న వర్షా కాలంను దృష్టిలో పెట్టుకొని శిధిలావస్తలో కూలిపోవడానికి సిద్ధంగా



ఉన్న భవనాల వారికీ నోటీసులు జారీచేయాలన్నారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ కమిషనర్ బి శ్రీనివాస్,డీ.ఇ సత్యారావు, సానిటరీ ఇన్స్పెక్టర్ సారగండ్ల శ్రీనివాస్ ,టీఎంసీ శ్వేత, మాజీ మున్సిపల్ ఫ్లోర్ లీడర్ కక్కిరేణి శ్రీనివాస్,14వ వార్డు కాంగ్రెస్ పార్టీ ఇంచార్జ్ పంతంగి దశరద, మార్కెట్ కమిటీ డైరెక్టర్ ధరావత్ వీరన్న నాయక్,వార్డ్ అధికారి, ఎన్విరాన్ మెంట్ ఇంజనీర్ శివప్రసాద్,వార్డు సభ్యులు,వార్డు ప్రజలు తదితరులు పాల్గొన్నారు..

# వినియోగదారుల మన్ననలను పొందాలి...

## మార్కెట్ కమిటీ చైర్మన్ కొప్పుల వేనారెడ్డి...

సూర్యాపేట జూన్ 16:(విజన్ ఆంధ్ర): వినియోగదారుల మన్ననలను పొందినప్పుడే సంస్థ అభివృద్ధి చెందుతుందని వ్యవసాయ మార్కెట్ కమిటీ చైర్మన్ కొప్పుల వేనారెడ్డి అన్నారు. జిల్లా కేంద్రంలో సోమవారం 60 ఫీట్ రోడ్ సమీపంలో నిర్వాహకులు నంద్యాల నాగిరెడ్డి, రణబోతు సంజీవరెడ్డి, యల్క సైదిరెడ్డి ల ఆధ్వర్యంలో నూతనంగా ఏర్పాటుచేసిన ఎస్ఎస్ వీల్స్ అండ్ టైర్స్ షోరూమ్ ను బ్రిడ్జి స్టోన్ ఇండియా ప్రైవేట్ లిమిటెడ్ స్టేట్ హెడ్ వి,శశివదన్, డీఎస్పీ ప్రసన్నకుమార్ తో కలిసి ఆయన ప్రారంభించి మాట్లాడారు. వినియోగదారులకు అనుగుణంగా నాణ్యత ప్రమాణాలు పాటిస్తూ కారు యజమానులకు సేవలను అందించాలని ఆకాంక్షించారు. ఈ సందర్భంగా నిర్వాహకులు మాట్లాడుతూ తమ షో రూమ్ లో ఎలైన్మెంట్, బ్యాలెన్సింగ్, టైరు చేంజర్, నైట్రోజన్, సర్వీసింగ్ తమ ప్రత్యేకతని అధునాతనమైన టెక్నాలజీతో కూడిన సేవలను అందిస్తామని తెలిపారు. కారు వాహనదారులు సద్వినియోగం చేసుకోవాలని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో జిల్లా సేల్స్ మేనేజర్ హర్ష, కాంగ్రెస్ పార్టీ పట్టణ అధ్యక్షుడు ఎండీ అంజద్ అలీ, మాజీ మున్సిపల్ ఫ్లోర్ లీడర్ కక్కిరేణి శ్రీనివాస్, నాయకులు మాలోతు చంద్రు నాయక్, నాగుల వాసు, ఆలేటి మాణిక్యం,చింత వెంకన్న తదితరులు పాల్గొన్నారు.

# సంపాదకీయం

## ఇరాన్ యుద్ధంతో చమురు ధరలపై ప్రభావం

ఇజ్రాయెల్-ఇరాన్ మధ్య మొదలైన యుద్ధం తీవ్ర రూపం దాలుస్తుండటంతో చమురు ధరలకు రెక్కలొచ్చాయి. ఇక ఈ పోరు ఇతర గల్ఫ్ దేశాలకు కూడా వ్యాపిస్తే మాత్రం ప్రపంచ ఇంధనానికి జీవనాడి లాంటి హర్మూజ్ జలసంధి మూతపడే ప్రమాదం ఉంది. కేవలం కొన్ని కిలోమీటర్ల వెడల్పున్న ఈ ప్రదేశం నుంచి ప్రపంచం వాడే చమురులో ఐదో వంతు రవాణా అవుతుందంటే దాని ప్రాముఖ్యత అర్థం చేసుకోవచ్చు. అరేబియా సముద్రంలో ఒమన్‌కు చెందిన ముసాండం ద్వీపకల్పం-ఇరాన్ మధ్య ఉన్న అత్యంత ఇరుకైన జలసంధి ఇది. దీనిలో ఓ చోట అత్యంత ఇరుకుగా కేవలం 33 కిలోమీటర్లు మాత్రమే ఉ ంటుంది. ఇరు దేశాలు ఇందులో అత్యధిక భాగం తమదే అని చెబుతున్నాయి. దీనిలో రెండు షిప్పింగ్ లేన్లు ఉన్నాయి. ఇందులో వెరీలార్జ్ క్రూడ్ క్యారియర్లు సులువుగా ప్రయాణించగలుగుతాయి. దీనిలో ఒమన్ తీరం నుంచి నౌకలు పర్షియన్ గల్ఫ్‌లోకి ప్రవేశిస్తాయి. చమురును నింపుకొని ఇరాన్ సమీపం నుంచి హర్మూజ్‌ను దాటి బయటకు వస్తాయి. పశ్చిమాసియాలో ఈ యుద్ధం వల్ల ఉద్రిక్త పరిస్థితులు నెలకొన్నాయి. ఇజ్రాయెల్-ఇరాన్ మధ్య సంక్షోభం కారణంగా ప్రపంచ వ్యాప్తంగా ముడి చమురు ధరలు పెరుగు తున్నాయి. ఈ ప్రభావం భారత చమురు మార్కెట్‌తో పాటు గ్యాస్ కంపెనీలపై ఆర్థికంగా ఒత్తిడి పడే అవకాశం ఉ న్నది. ఐఐసీఐ సెక్యూరిటీస్ నివేదిక ప్రకారం.. ముడి చమురు ధర ప్రస్తుతం బ్యారెల్‌కు 73 డాలర్ల నుంచి 74 డాలర్ల వరకు ఉన్నది. అయినప్పటికీ.. చమురు మార్కెట్ కంపెనీల ఆదాయంపై ప్రభావితమవుతున్నది. అదే సమయంలో అప్‌స్ట్రీమ్ కంపెనీల ఆదాయం పెరిగే అవకాశాలు కనిపిస్తున్నది. అప్‌స్ట్రీమ్ కంపెనీలు చమురు, గ్యాస్ పరిశ్రమ ప్రారంభ భాగంలో పని చేస్తుంటాయి. భూమి నుంచి చమురు, గ్యాస్‌ను వెలికితీసే పక్రియ. ఇది గ్యాస్ కంపెనీలపై కూడా ప్రతికూల ప్రభావాన్ని చూపే అవకాశాలున్నాయి. ఎల్‌ఎన్‌జీ ముడి చమురుకు సంబంధించింది. ముడి చమురు ధర పెరిగితే.. ఎల్‌ఎన్‌జీ ధర సైతం పెరుగు తుంది. చమురు ధరల్లో ఈ పెరుగుదల ఇప్పటికీ 2025 ఆర్థిక సంవత్సరంలో జరిగిన పెరుగుదల కంటే తక్కువగా ఉందని పేర్కొంది. ప్రస్తుత పెరుగుదల గత నాలుగు సంవత్సరాల సగటు కంటే చాలా తక్కువగా ఉన్నది. ప్రస్తుతం, బ్రెంట్ ముడి చమురు ధర బ్యారెల్‌కు దాదాపు 75 డాలర్లుగా ఉన్నది. ఇది 2026 ఆర్థిక సంవత్సరానికి విశ్లేషకుల అంచనా 68 డాలర్ల కంటే కంటే దాదాపు 6-7 డాలర్లు ఎక్కువ. అయినప్పటికీ, ముడి చమురు ధరలు 2022-25 సగటు కంటే 9డాలర్లు తక్కువగా.. 25 ఆర్థిక సంవత్సరం సగటు కంటే 4డాలర్లు తక్కువగా ఉన్నది. డిమాండ్ లేకపోవడం మార్కెట్‌ను ఆధిపత్యం చేస్తుంది. అయితే, ఇంధన కంపెనీ స్టాక్స్ హెచ్చుతగ్గులను చూస్తున్నాయి. ఇది ప్రపంచ అనిశ్చితుల మధ్య మార్కెట్ ఆందోళనలను ప్రతిబింబిస్తున్నది. దీని వెనుక కారణం హార్మూజ్ జలసంధిలో తీవ్రమవుతున్న సంక్షోభం కారణం. హార్మూజ్ జలసంధి ప్రపంచంలోని కీలకమైన సముద్ర మార్గాల్లో ఒకటి. ఎందుకంటే ఇది పర్షియన్ గల్ఫ్, ఒమన్ గల్ఫ్‌ను కలుపుతుంది. ప్రపంచంలోని చమురు రవాణాలో ఎక్కువ భాగం ఈ మార్గం గుండా వెళుతుంది. భారతదేశం చమురు దిగుమతుల్లో మూడింట రెండు వంతుల కంటే ఎక్కువ, ఎల్‌ఎన్‌జీ దిగుమతుల్లో సగానికిపైగా హార్మూజ్ జలసంధి గుండా వెళతాయి. ఈ మార్గంలో ఏదైనా ఆటంకాలు ఎదురైతే.. భారత్ ఇతర వనరులు, మార్గాల కోసం వెతకాల్సిన అవసరం ఏర్పడుతుంది. భారత్ అవసరాలకు వాడే చమురులో 40 శాతం ఈ మార్గం నుంచే రవాణా అవుతోంది. ఇరాక్, సౌదీ, యూఏఈ, కువైట్, ఖతార్ నుంచి మనం దిగుమతి చేసుకొంటున్నాం. మన దేశం వినియోగించే ఇంధనంలో 90 శాతం వివిధ మార్కెట్ల నుంచి దిగుమతి చేసుకొంటున్నాం. ఈ క్రమంలో హర్మూజ్ జలసంధి మూసుకుపోతే.. ప్రత్యామ్నాయ మార్గాలు వెతుక్కోవడంతోపాటు.. రవాణా, బీమా ఖర్చులు గణనీయంగా పెరుగుతాయి. దీంతో దేశీయంగా పెట్రోల్, డీజిల్, ఎల్‌ఎన్‌జీ ధరలకు రెక్కలు రావడం ఖాయం. దీంతో భారత ప్రభుత్వ రంగంలోని చమురు సంస్థల ఆర్థిక పరిస్థితి మళ్లీ దారుణంగా మారుతుంది. ఈ నేపథ్యంలో జూన్ 13న కేంద్ర పెట్రోలియం శాఖ మంత్రి హర్‌దీప్‌సింగ్ పురి మాట్లాడుతూ దేశీయ అవసరాలకు సరిపడా చమురు సరఫరా అవుతుందని భరోసా ఇచ్చారు. ఇప్పటికే వివిధ దేశాలతో మనకు ఉన్న చమురు ఒప్పందాలకు తోడు.. మనకు ఉన్న వ్యూహాత్మక నిల్వలు 74 రోజులకు సరిపోతాయి. ఇరాన్ ఎన్నడూ హర్మూజ్ జలసంధిని మూయలేదు. వాస్తవానికి టెహ్రాన్ ఉత్పత్తి చేసే చమురులో 80శాతం చైనా కొనుగోలు చేస్తుంది. ఈ నేపథ్యంలో హర్మూజ్‌ను మూస్తే.. దాని ఆర్థిక వ్యవస్థ మరింత దిగజారుతుంది. గతంలో ఇరాన్-ఇరాక్ యుద్ధం సమయంలో కూడా ఈ జలసంధి తెరిచే ఉంది. 1973లో ఈజిప్ట్-ఇజ్రాయెల్ యుద్ధం నేపథ్యంలో పశ్చిమదేశాలపై నాడు సౌదీ అరేబియా, దాని మద్దతుదారులు చమురు వ్యాపారం నిలిపేశారు. కాకపోతే ఇప్పుడు అలాంటి నిర్ణయాలు పెద్దగా ప్రభావం చూపకపోవచ్చు. కొంతకాలం కిందట వరకు అమెరికా అత్యధికంగా ఇంధనం దిగుమతి చేసుకొనేది.. ఇప్పుడు అది కూడా భారీ ఎత్తున చమురును ఎగుమతి చేస్తోంది. ఈ మార్గం నుంచి నిత్యం 2 కోట్ల పీపాల చమురు వివిధ దేశాలకు వెళుతుంది. ఇది మొత్తం ప్రపంచం వినియోగించే దానిలో ఐదో వంతుకు సమానం. సౌదీ, ఇరాన్, యూఏఈ, కువైట్, ఇరాక్‌ల నుంచి ఎగుమతి అవుతోంది. ఇక లిక్విఫైడ్ నేచురల్ గ్యాస్ రవాణాకు కూడా అత్యంత కీలకం. మూడింట ఒక వంతు ఎల్‌ఎన్‌జీ కూడా ఇక్కడి నుంచే వివిధ దేశాలకు చేరుతుంది. దీనిలో అత్యధికం ఖతార్ ఎగుమతి చేస్తుంది. ఈ జలసంధిలో ఏర్పడే ఏ అంతరాయమైనా ప్రపంచ వాణిజ్యాన్ని గజగజలాడిస్తుంది. దీన్ని గుర్తించిన అమెరికా బహ్రెయిన్‌లో తన ఫిఫ్త్ ఫ్లీట్ స్థావరాన్ని ఏర్పాటు చేసుకొంది. ఇక ఈ మార్గం నుంచి వచ్చే చమురు, ఎల్‌ఎన్‌జీ అత్యధికంగా భారత్, చైనా, దక్షిణ కొరియా, జపాన్ దేశాలకు ఎగుమతి అవుతోంది.

## ప్రజల సమస్యలకు పరిష్కార వేదికగా "పబ్లిక్ గ్రీవిన్స్ రిడ్రెస్సల్ (ప్రజా ఫిర్యాదుల పరిష్కారం)" కార్యక్రమం...

### ప్రజా ఫిర్యాదుల పరిష్కారంలో అలసత్వం చేయకండి.

**సోమవారం జరిగిన ప్రజా ఫిర్యాదుల పరిష్కారం కార్యక్రమంలో 44 ఫిర్యాదులు స్వీకరించిన జిల్లా ఎస్.పి వి.ఎన్.మణికంఠ చందోలు, ఐపీస్.**



చిత్తూరు, జూన్ 16 ( విజన్ ఆంధ్ర ): ప్రజా ఫిర్యాదుల పరిష్కారం కార్యక్రమంలో వచ్చిన ఫిర్యాదులన్నింటిపై చట్ట ప్రకారం విచారణ జరిపి, నిర్దేశించిన గడువులోగా ఫిర్యాదుదారుల సమస్యలను త్వరితగతిన పరిష్కరించాలని సంబంధిత పోలీసు అధికారులను జిల్లా ఎస్.పి వి.ఎన్. మణికంఠ చందోలు, ఐపీస్ ఆదేశించారు. "ప్రజలు తమ సమస్యలపై న్యాయం పొందేలా నిబద్ధతతో పని చేయాలి". జిల్లా నలుమూలల నుంచి వచ్చిన ప్రజలు, నేరుగా ఎస్.పి ని అడిషనల్ ఎస్పీ ఆపరేషన్స్ మరియు ఇంచార్జ్ అడ్మిన్ ఎస్.ఆర్.రాజశేఖర రాజు ని మరియు చిత్తూరు సబ్ - డివిజన్ డి.ఎస్పీ టి.సాయినాథ్ ని కలిసి తమ సమస్యలను విన్నవించుకున్నారు. "ప్రతి ఫిర్యాదును సమగ్రంగా పరిశీలించి, త్వరితగతిన విచారణ జరిపి, బాధితులకు న్యాయం చేయడమే మా లక్ష్యం" అని ఎస్.పి అన్నారు. ఈ ఫిర్యాదులపై తక్షణ చర్య తీసుకొని ప్రజలు న్యాయం పొందేలా చూడాలని సంబంధిత పోలీసు అధికారులను ఆదేశించారు. "పోలీసులు ప్రజలకు అందుబాటులో ఉండి, వారి సమస్యలను చట్టబద్ధంగా పరిష్కరించాల్సిన బాధ్యత ఉంది," అని ఎస్.పి మరోసారి గుర్తు చేశారు. ఈ కార్యక్రమంలో మొత్తం 44 ఫిర్యాదులు అందాయి, వాటి వివరాలు...

సైబర్ క్రైమ్ - 1, వేధింపులు - 1, కుటుంబ తగాదాలు - 6, వేధింపులు - 1, ఇంటి తగాదాలు - 3, భర్త వేధింపులు - 1, భూ తగాదాలు -14, ప్రేమ వివాహాలు - 2, డబ్బు తగాదాలు - 12, దారి సమస్యలు - 1, ఆస్తి తగాదాలు - 2.

## ప్రతి అర్జీని బాధ్యతగా పరిష్కరించాలి

### ఈరోజు నిర్వహించిన పిజిఆర్ ఎస్ కార్యక్రమం నందు వచ్చిన అర్జీలు 254

### ఇంచార్జ జిల్లా కలెక్టర్ జి విద్యాధరి



చిత్తూరు, జూన్ 16 ( విజన్ ఆంధ్ర ): పి జి ఆర్ ఎస్ అర్జీల పరిష్కారంపై అధికారులు ప్రత్యేక శ్రద్ధ పెట్టి బాధ్యతతో పని చేయాలని ఇంచార్జ జిల్లా కలెక్టర్ జి. విద్యాధరి వివిద శాఖల జిల్లా అధికారులను ఆదేశించారు. సోమవారం ప్రజా సమస్యల పరిష్కార వేదికలో భాగంగా జిల్లా కలెక్టరేట్లోని సమావేశ మందిరములో గ్రీవెన్స్ హాల్ నందు (పబ్లిక్ గ్రీవెన్స్ రీడ్రసెల్ సిస్టం, పిజిఆర్ఎస్) కార్యక్రమంలో పాల్గొని ప్రజల నుంచి 254 అర్జీలను స్వీకరించారు. జిల్లా ఇంచార్జ్ కలెక్టర్ జి విద్యాధరి, తో పాటు ప్రజల నుంచి అర్జీ స్వీకరించే కార్యక్రమంలో డిఆర్‌వో మోహన్ కుమార్, ఆర్డీవో శ్రీనివాసులు, డిప్యూటీ కలెక్టర్ అనుపమ,వివిధ శాఖల జిల్లా అధికారులు, తదితరులు పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఇంచార్జ్ జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ పి జి ఆర్ ఎస్ అర్జీల పరిష్కారం పై అధికారులు ప్రత్యేక శ్రద్ధ పెట్టి అధికారులు వాటిని పరిష్కరించే విధంగా పని చేయాలని, ప్రతీ అర్జీకి అర్థవంతమైన సమాదానం ఇస్తూ పరిష్కరించాలని ప్రతీ అర్జీని ఆడిటింగ్ చేయడం జరుగుతుందని, ప్రజల నుండి అందే ప్రతి అర్జీని త్వరితగతిన పరిష్కరించాలని, అర్జీల పరిష్కారంలో క్షేత్ర స్థాయిలో అధికారులు సిబ్బందితో సమన్వయం చేసుకుని అర్థవంతమైన సమాధానాలు ఇవ్వాలన్నారు. మొత్తం: 254 ఇందులో శాఖల వారీగా అర్జీల వివరాలు : రెవెన్యూ మరియు సర్వే శాఖ 187, పోలీస్ 13, పంచాయతీరాజ్ శాఖ 1, డి ఆర్ డి ఏ 29, రూరల్ వాటర్ సప్లై 1, డిస్టిక్ రిజిస్టర్ 1, డీ ఎస్ ఓ 3, సిరికల్చర్ 1, మున్సిపల్ అడ్మినిస్ట్రేషన్ 3, డీఈవో 8, హార్టికల్చర్ 2, డిసిసి బ్యాంక్ 1, ఇరిగేషన్ 1, ఏపీఐఐసీ 1, హౌసింగ్ 1, ఎంపీడీవో చిత్తూరు 1, వివిధ ప్రాంతాల నుండి వచ్చిన అర్జీదారులు వినతలను జిల్లా ఇన్చార్జ్ కలెక్టర్, డిఆర్ఓ, స్పెషల్ డిప్యూటీ కలెక్టర్లు చిత్తూరు ఆర్డీవో లకు అందజేశారు. ఈ కార్యక్రమంలో వివిధ శాఖలకు సంబంధించిన అధికారులు తదితరులు పాల్గొన్నారు.

## సంక్షేమ పథకాలు లబ్ధిదారులకు అందేలా కృషి చేయాలి

### - జిల్లా కలెక్టర్ ప్రతీక్ జైన్



వికారాబాద్ జిల్లా ప్రతినిధి జూన్ 16 ( విజన్ ఆంధ్ర ) : ప్రభుత్వం ప్రవేశపెట్టిన సంక్షేమ అభివృద్ధి పథకాలు ప్రజలకు అందేలా అధికారులు ప్రత్యేక దృష్టి సారించాలని జిల్లా కలెక్టర్ ప్రతీక్ జైన్ అధికారులకు సూచించారు. సోమవారం ప్రజావాణి సందర్భంగా జిల్లా నలుమూలల నుండి వచ్చిన ప్రజల నుండి జిల్లా ఆదనపు కలెక్టర్లు లింగ్యా నాయక్, సుధీర్, ఆర్డిఓ వాసు చంద్ర లతో కలసి విజ్ఞప్తులను స్వీకరించారు. ఈ సందర్భంగా అధికారులు ఉద్దేశించి కలెక్టర్ మాట్లాడుతూ... జిల్లాలో అపరిష్కృతంగా ఉన్న సమస్యలను సత్వర పరిష్కారానికి అధికారులకు కృషి చేయాలన్నారు. మండల ప్రత్యేక అధికారులు ఇందిరమ్మ ఇండ్ల నిర్మాణాలు, బడిబాట, వరి ధాన్య కొనుగోలు కేంద్రాలను క్షేత్రస్థాయిలో పర్యవేక్షించి పరిశీలించాలని కలెక్టర్ సూచించారు. చౌక ధర దుకాణాల్లో సన్న బియ్యం పంపిణీ పై కూడా ప్రత్యేక దృష్టి సారించాలని అదేవిధంగా మంజూరు అయిన ఇందిరమ్మ ఇండ్ల గ్రౌండింగ్ చేసి పనుల పురోగతిని ఎప్పటికప్పుడు పర్యవేక్షించాలని కలెక్టర్ అధికారులకు సూచించారు. ప్రజావాణిలో (84) దరఖాస్తులు రాగా రెవెన్యూ సమస్యలతో పాటు వ్యవసాయ, భూముల సర్వే, పెన్షన్లు, ఆర్టీసీ, ఇండ్ల, రేషన్ కార్డు లు మంజూరి తదితర అంశాలపై విజ్ఞప్తులు వచ్చాయి.

## ఉద్యోగ అవకాశాలకు ఆహ్వానం

### - జిల్లా ఉపాధి కల్పనా అధికారి షేక్ అబ్దుస్ సుభాన్



వికారాబాద్ జిల్లా ప్రతినిధి జూన్ 16 ( విజన్ ఆంధ్ర ) : శ్రీ సవితృ ఇన్ఫ్రా ప్రాజెక్ట్స్ (ఇండియా) ప్రవేట్ లిమిటెడ్ హైదరాబాద్ నందు ఉద్యోగాల కొరకు దరఖాస్తు చేసుకోవాలని జిల్లా ఉపాధి కల్పనా అధికారి షేక్ అబ్దుస్ సుభాన్ సోమవారం ఒక ప్రకటన తెలిపారు. జిల్లా ఎంప్లాయిమెంట్ కార్యాలయము, ఐటిఐ క్యాంపస్ వికారాబాదు నందు జూన్ 18 బుధవారం ఉదయము 10:30 గంటలకు " జాబ్ మేళా " ను నిర్వహిస్తున్నట్లు ఆయన తెలిపారు. శ్రీ సవితృ ఇన్ఫ్రా ప్రాజెక్ట్స్ ప్రవేట్ లిమిటెడ్ హైదరాబాద్ లో సుమారు "05" మార్కెటింగ్ మేనేజర్ , "20"ఎగ్జిక్యూటివ్స్ పోస్టులు ఉన్నాయని వీటికి కనీస వయస్సు 18 నుంచి 30 సంవత్సరం లోపు నిరుద్యోగ యువతీ యువకులు అందరూ అర్హులని ఆయన తెలిపారు. ఇట్టి ఉద్యోగానికి ఇంటర్/డిగ్రీ/పీజీ విద్యా అర్హత కలిగి ఉండాలని ఆయన అన్నారు. ఇట్టి ఉద్యోగాలు కూకట్ పల్లి, హైదరాబాద్ లో ఉన్నాయని ఈ జాబ్ మేళ ద్వారా ఎంపిక అయినా వారికీ నేరుగా ఉద్యోగం కల్పించబడును అని ఆయన అన్నారు .ఇట్టి అవకాశాన్ని నిరుద్యోగ యువత సద్వినియోగం చేసుకోవాలని అన్నారు. ఇతర వివరములకు జాబ్ మేళా నిర్వాహకుడు మియా సాబ్ 9676047444 ద్వారా సంప్రదించవచ్చునని ఆయన ఆ ప్రకటనలో తెలిపారు.

## ఆయుష్ డిపార్ట్మెంట్ ద్వారా యోగా వాక్



మహబూబ్ నగర్ (విజన్ ఆంధ్ర) : జిల్లా ఆయుష్ శాఖ ప్రోగ్రాం అధికారి డా .సురేష్ చౌహాన్ ఆధ్వర్యంలో సోమవారం యోగా వాక్ నిర్వహించారు .జిల్లా కలెక్టర్ ఆదేశాల మేరకు నిర్వహించిన యోగా వాక్ ను జిల్లా వైద్య ఆరోగ్య శాఖ అధికారి డా.కె.కృష్ణ,జిల్లా ఒలింపిక్ అసోసియేషన్ అధ్యక్షుడు ఎన్.పి.వెంకటేష్ లు జెండా ఊపి స్పోర్ట్స్ స్టేడియం నుండి ప్రారంభించారు. స్పోర్ట్స్ స్టేడియం నుండి తెలంగాణా చౌరస్తా స్పోర్ట్స్ స్టేడియం వరకు నిర్వహించిన యోగా వాక్ లో ఆయుష్ శాఖ,రిటైర్డ్ ఉద్యోగులు, ఇంటర్మీడియట్ విద్య ఉద్యోగులు,విద్యార్థులు యువజన సంఘాల సభ్యులు,సీనియర్ సిటిజన్ ఫోరం సభ్యులు, పెద్ద ఎత్తున పాల్గొన్నారు. ఈ యోగా వాక్ లో ఎల్.డి.ఎం. కల్వ భాస్కర్,జిల్లా యువజన,క్రీడల అధికారి శ్రీనివాస్,డిప్యూటీ డి.ఎం.హెచ్. ఓ శ్రీధర్ రెడ్డి,మున్సిపల్ కమిషనర్ మహేశ్వర్ రెడ్డి, ఐ.ఎం. ఏ అధ్యక్షులు డా.రాం మోహన్, ఆయుష్ సీనియర్ మెడికల్ ఆఫీసర్ లు డా.ఎం.చంద్ర శేఖర్, డా.శ్రీమతి రూత్ ,, డా పహీం, డా.ఆది శేషయ్య,పతంజలి యోగ సమితి అధ్యక్షులు కె.వెంకట రాముడు,ఎల్.గంగాధర్ తదితరులు పాల్గొన్నారు.

## ఇంటర్ సప్లిమెంటరీలో 57.46% ఉత్తీర్ణత



నిజామాబాద్ జూన్ 16:( విజన్ ఆంధ్ర ): నిజామాబాద్ జిల్లాలో 2024 - 25 విద్యాసంవత్సరానికి గాను గత మే నెలలో జరిగిన సప్లమెంటరీ పరీక్షలలో జిల్లాలో 57.46% మంది విద్యార్థులు ఉత్తీర్ణత సాధించినట్లు జిల్లా ఇంటర్ విద్య అధికారి శ్రీ తిరుమలపుడి రవికుమార్ తెలియజేశారు. జనరల్ సెకండియర్ లో మొత్తం 6,497 మంది విద్యార్థులు పరీక్షలకు హాజరు కాగా 3,733 మంది విద్యార్థులు పాస్ అయి 57.46% ఉత్తీర్ణత సాధించారని తెలియజేశారు. అలాగే వోకేషనల్ సెకండియర్ లో మొత్తం 899 మంది విద్యార్థులు పరీక్షలకు హాజరుకాగా 503 మంది విద్యార్థులు ఉత్తీర్ణులయ్యారని మొత్తం 55% మంది ఉత్తీర్ణత సాధించారని తెలియజేశారు. అలాగే మొదటి సంవత్సరం జనరల్ విద్యార్థులు 10,098 మంది విద్యార్థులు పరీక్షలకు హాజరుకాగా 5,851 మంది విద్యార్థులు పాస్‌అయ్యారని, 58% ఉత్తీర్ణత సాధించారని జిల్లా ఇంటర్ విద్య అధికారి తెలియజేశారు. అలాగే ఒకేషనల్ మొదటి సంవత్సరంలో 1,420 మంది విద్యార్థులు పరీక్షలకు హాజరు కాగా 903 మంది విద్యార్థులు పాసై 63.59% ఉత్తీర్ణత సాధించారని జిల్లా ఇంటర్ విద్య అధికారి తెలియజేశారు. రాష్ట్ర మొత్తం మీద రెండవ సంవత్సరంలో ఉత్తీర్ణత శాతం 20వ స్థానంలో ఉండగా, మొదటి సంవత్సరం ఉత్తీర్ణత శాతం 26వ స్థానంలో ఉందని జిల్లా ఇంటర్ విద్య అధికారి శ్రీ తిరుమలపుడి రవికుమార్ తెలియజేశారు. కాగా పరీక్షలకు హాజరైన విద్యార్థులు తమ జవాబు పత్రాలను రీవాల్యుయేషన్, వెరీ వెరిఫికేషన్ చేసుకోవాలనుకునే వారు ఈనెల 17వ తేదీ నుండి 23వ తేదీ వరకు ఆన్లైన్లో దరఖాస్తు చేసుకోవాలని జిల్లా ఇంటర్ విద్య అధికారి తెలియజేశారు

## పచ్చదనం పెంపొందించడమే లక్ష్యంగా నూరూ శాతం మొక్కలు నాటాలి

### జిల్లా కలెక్టర్ అభిలాష అభినవ్



నిర్మల్ జూన్ 16 (విజన్ ఆంధ్ర జిల్లా ప్రతినిధి): జిల్లాలో పచ్చదనం పెంపొందించేందుకు వన మహోత్సవంలో భాగంగా ప్రతీ ఒక్కరూ మొక్కలు నాటి సంరక్షించే బాధ్యత తీసుకోవాలని జిల్లా కలెక్టర్ అభిలాష అభినవ్ పేర్కొన్నారు.సోమవారం కలెక్టరేట్ లో నిర్వహించిన వన మహోత్సవం జిల్లా స్థాయి అధికారుల సమీక్ష సమావేశంలో కలెక్టర్ పాల్గొన్నారు.ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ, వన మహోత్సవంలో భాగంగా జిల్లాలోని పట్టణ, గ్రామీణ ప్రాంతాలలో విరివిగా పచ్చదనం పెంపొందించేందుకు చర్యలు తీసుకోవాలని అధికారులను ఆదేశించారు. ఈ ఏడాది జిల్లాలో మొత్తం 69,55,268 మొక్కల నాటేందుకు లక్ష్యంగా నిర్ణయించడం జరిగిందని తెలిపారు. ఈ లక్ష్యాన్ని సాధించేందుకు ఇప్పటికే అన్ని శాఖలకు టార్గెట్‌లు కేటాయించామని, ప్రతి శాఖ లక్ష్యం మేరకు మొక్కలు నాటి సంరక్షించాలని సూచించారు. జిల్లా వ్యాప్తంగా ప్రభుత్వ హాస్పిటల్లు, పాఠశాలలు, కార్యాలయాలు, రహదారుల ఇరువైపులా, ఇరిగేషన్ కాలువల వెంబడి ఖాళీ ప్రదేశాలను గుర్తించి విస్తృతంగా మొక్కలు నాటాలని సూచించారు. మొక్కలు నాటేందుకు ముందస్తు చర్యలు తీసుకొని, సమీప నర్సరీల నుంచి అవసరమైన మొక్కలు సమకూర్చుకోవాలి అన్నారు. నాటిన ప్రతి మొక్కకు కంచె లేదా ట్రీ గార్డ్స్ ఏర్పాటు చేయాలని స్పష్టం చేశారు. ప్రతి వారం బుధవారం, శుక్రవారం రోజుల్లో మన ఊరూ - మన పచ్చదనం ఉత్సవాన్ని విజయ వంతంగా నిర్వ హించేందుకు చర్యలు తీసుకోవాలని పేర్కొన్నారు. ప్రభుత్వ పాఠశాలల్లో కిచెన్ గార్డెన్ ఏర్పాటు చేయాలని సూచించారు. జిల్లాలో ఇందిరమ్మ ఇళ్ల మంజూరులో భాగంగా 8089 ఇళ్లకు ఆమోదం లభించిందని తెలిపారు. త్వరితగతిన మార్కౌట్ పూర్తిచేయాలని కలెక్టర్ అధికారులను ఆదేశించారు. పాఠశాలలు ప్రారంభమైన నేపథ్యంలో విద్యార్థులకు వందశాతం యూనిఫాంలు పంపిణీ చేయాలని, ప్రతి విద్యార్థి యూనిఫాంలోనే స్కూల్‌కి హాజరు కావాలన్నారు. సీజనల్ వ్యాధుల నియంత్రణకు ముందస్తు చర్యలు చేపట్టాలని, డ్రై డే యాక్టివిటీలు నిరంతరం చేపట్టాలని ఆదేశించారు.ఈ సమావేశంలో ఈ సమావేశంలో అదనపు కలెక్టర్లు ఫైజాన్ అహ్మద్, కిషోర్ కుమార్, జిల్లా అటవీ సంరక్షణ అధికారి నాగిని బాను, ఆర్డీఓ రత్న కళ్యాణి, వివిధ శాఖల జిల్లా అధికారులు తదితరులు పాల్గొన్నారు.

## కొండపాక మండలంలో బిజెపి రచ్చబండ కార్యక్రమంలో పాల్గొన్నబిజెపి కార్యకర్తలు



సిద్దిపేట జిల్లా (విజన్ ఆంధ్ర ) జూన్ 16: సిద్దిపేట జిల్లా కేంద్రంలో గల గజ్వేల్ నియోజకవర్గం బిజెపి కార్యకర్తల సమావేశం రామాలయం వద్ద జరిగింది ఇప్పటివరకు దేశంలో ప్రజలందరూ పాలన సక్రమంగా ఉండడం రెండవసారి ప్రధానమంత్రి నరేంద్ర మోడీ గారు 11 సంవత్సరాల ప్రధాని పదవి పూర్తి చేసుకున్న సందర్భంగా భారతీయ జనతా పార్టీ సంకల్పంతో సహకార కార్యక్రమాలలో భాగంగా మెదక్ పార్లమెంటు సభ్యులు శ్రీ మాధవనేని రఘునందన్ రావు గారు మరియు సిద్దిపేట జిల్లా అధ్యక్షులు బైరి శంకర్ అన్న గారి ఆదేశాల మేరకు మరియు కొండపాక మండల అధ్యక్షులు నీల సత్యం ఆదేశాల మేరకు నేడు కొండపాక గ్రామంలో రచ్చబండ కార్యక్రమం నిర్వహించడం జరిగింది ఈ కార్యక్రమంలో కొండపాక సీనియర్ నాయకులు మంచాల శ్రీనివాస్ గౌడ్ గారు మాట్లాడుతూ గత 11 ఏళ్లుగా దేశం ఎంతో అభివృద్ధి చెందిందని మరియు ప్రపంచంలో దేశాలలో ఎంతో ప్రఖ్యాతిని సంపాదించిందని అన్నారు అంతర్గతంగా సబ్కా వికాస్ అనే నినాదంతో ప్రతి గ్రామంలో నిరుపేదల వరకు ప్రభుత్వ పథకాలు చేరేలా ఆయన అహర్నిశలు కష్టపడుతున్నారు అన్నారు .అటువంటి గొప్ప నాయకుడికి ప్రజలు మద్దతుగా నిలవాలని, స్థానిక ఎన్నికలలో బిజెపి అభ్యర్థులను ఎన్నుకోవాలని కోరడం జరిగింది. మరియు గ్రామాలలో ఎల్ఈడి లైట్స్ కానీ రైతులకు ఎరువులు కానీ గ్రామాలలో సిసి రోడ్లు కానీ ప్రతి సంక్షేమ పథకంలో కేంద్ర ప్రభుత్వం సహాయం అందిస్తున్నారనికొనియాడారు.ఈకార్యక్రమంలో బిజెపి జిల్లా సిద్దిపేట అధ్యక్షులు బైరి శంకర్ గారు మరియు కొండపాక మండల అధ్యక్షులు నీలా సత్యం గారు జిల్లా అధికార ప్రతినిధి బర్రె కిషన్ గారు కొండపాక మండల్ ప్రధాన కార్యదర్శి తుప్పుడు స్వామి గారు కొండపాక ప్రబారి సొప్పరి సుదర్శన్ గారు కొండపాక మండల బిజెపి అధ్యక్షులు అంజి గారు కొండపాక మండల్ బిజెపి సీనియర్ నాయకులు శేరి నరేందర్ గారు నందాల శ్రీనివాస్ గారు రామస్వామి గారు నారాయణ రెడ్డి గారు రాజు కొండపాక భూత్ అధ్యక్షులు మారమైన కుమార్ యాదవ్ చెన్న హరికృష్ణ నల్ల మధు వల్లపు స్వామి సొప్పరి రమేష్, అంబటి నర్సింహులు, పొడిమకల నరసింహులు చిన్ని గారి కిషన్ తదితులు పాల్గొన్నారు...

## నగరపాలక కార్యాలయంలో వినతుల స్వీకరణ



చిత్తూరు, జూన్ 16 ( విజన్ ఆంధ్ర ): చిత్తూరు నగరపాలక కార్యాలయంలో సోమవారం "ప్రజా సమస్యల పరిష్కార వేదిక" కార్యక్రమాన్ని నిర్వహించారు. కార్యక్రమంలో భాగంగా కమిషనర్ పి. నరసింహ ప్రసాద్ ప్రజల నుంచి వినతులు, ఫిర్యాదులు స్వీకరించారు. ప్రజలు తెలిపిన సమస్యలపై అక్కడికక్కడే సంబంధిత అధికారులతో చర్చించారు. సమస్యలను పరిష్కరించాల్సిందిగా అధికారులను ఆదేశించారు. పీజీఆర్ఎస్ కార్యక్రమంలో అందే వినతులను సంబంధిత అధికారులు క్షేత్రస్థాయిలో విచారించి పరిష్కరించాలని, సంబంధిత నివేదికలను సకాలంలో సమర్పించాలని ఆదేశించారు. సోమవారం నాటి కార్యక్రమంలో ఇంజనీరింగ్ - 3 రెవెన్యూ-2, ప్రధాన కార్యాలయం -2, పింఛను -1 చొప్పున మొత్తం 8 వినతులు అందాయి. కార్యక్రమంలో ఎంహెచ్వో డా లోకేష్, ఎంఈ వెంకటరామి రెడ్డి, ఇతర అధికారులు పాల్గొన్నారు.

**ప్రజావాణిలో వచ్చిన ప్రతి దరఖాస్తును సమగ్రంగా పరిశీలించి, వేగంగా పరిష్కరించాలని జిల్లా కలెక్టర్ అభిలాష అభినవ్ అధికారులను ఆదేశించారు.**



నిర్మల్ జూన్ 16 (విజన్ ఆంధ్ర జిల్లా ప్రతినిధి ):సోమవారం కలెక్టరేట్ సమావేశ మందిరంలో నిర్వహించిన ప్రజావాణి కార్యక్రమంలో కలెక్టర్ పాల్గొని ప్రజల నుంచి వచ్చిన ఫిర్యాదులను స్వయంగా స్వీకరించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ, ప్రతి దరఖాస్తును పూర్తిగా పరిశీలించి, క్షేత్రస్థాయిలో పర్యవేక్షించి తక్షణమే స్పందించాలని అధికారులకు సూచించారు. ఇప్పటివరకు శాఖల వారీగా పెండింగ్ లో ఉన్న దరఖాస్తుల స్థితిపై శాఖల వారీగా సమీక్షించారు. అలాగే వానకాలం నేపథ్యంలో గ్రామీణ, పట్టణ ప్రాంతాల్లో శానిటేషన్ చర్యల అమలులో ఎటువంటి నిర్లక్ష్యం జరగకూడదన్నారు. రైతులకు విత్తనాలు, ఎరువుల సరఫరాలో ఆటంకాలు తలెత్తకుండా ముందస్తు చర్యలు తీసుకోవాలని సూచించారు. ప్రజల సంక్షేమం దృష్టిలో పెట్టుకుని అన్ని శాఖలూ సమన్వయంతో పనిచేయాలని సూచించారు. ఈ కార్యక్రమంలో అదనపు కలెక్టర్లు ఫైజాన్ అహ్మద్, కిషోర్ కుమార్, ఆర్డీవో రత్న కళ్యాణి, వివిధ శాఖల అధికారులు, తదితరులు పాల్గొన్నారు.

## స్పోర్ట్స్ స్కూల్ వాల్ పోస్టర్ విడుదల



భూపాలపల్లి జిల్లా 16 జూన్ (విజన్ ఆంధ్ర): తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం క్రీడా శాఖ ఆధ్వర్యంలో నడిచే క్రీడా పాఠశాలల ప్రవేశాల కోసం నోటిఫికేషన్ విడుదల చేయడం జరిగిందని రెవెన్యూ అదనపు కలెక్టర్ అశోక్ కుమార్ తెలిపారు. ఈ కార్యక్రమంలో భాగంగా సోమవారం ఐడిఓసి కార్యాలయంలో అడిషనల్ కలెక్టర్ రెవెన్యూ శాఖ అశోక్ కుమార్, అడిషనల్ కలెక్టర్ లోకల్ బాడీస్ ఎల్ విజయలక్ష్మి, కాటారం సబ్ కలెక్టర్ మయాంక్ సింగ్, డివైస్ఎస్ఓ సి హెచ్ రఘు, ఆర్డిఓ రవి, ఏ ఏం ఓ కె లక్ష్మణ్ ఆద్వర్యం లో స్పోర్ట్స్ స్కూల్ కి సంబంధించిన వాల్ పోస్టర్ ను విడుదల చేశారు. ప్రస్తుతం నాలుగో తరగతి చదువుతున్న విద్యార్థిని విద్యార్థులు ఈ అవకాశాన్ని సద్వినియోగ పరుచుకోవాలని ఆయన సూచించారు.

## ప్రజావాణి అర్జీలను త్వరగా పరిష్కరించాలి

### హనుమకొండ జిల్లా కలెక్టర్ స్నేహ శబరీష్



హనుమకొండ జిల్లా ప్రతినిధి జూన్ 16 ( విజన్ ఆంధ్ర ): సోమవారం కలెక్టరేట్ సమావేశ మందిరంలో నిర్వహించిన ప్రజావాణి కార్యక్రమంలో అర్జీలను స్వీకరించిన కలెక్టర్, జిల్లా అధికారులు ప్రజావాణి కార్యక్రమంలో ప్రజలు అందించిన అర్జీలను సంబంధిత శాఖల అధికారులు సత్వర పరిష్కారానికి వెంటనే చర్యలు చేపట్టాలని హనుమకొండ జిల్లా కలెక్టర్ స్నేహ శబరిష్ ఆదేశించారు.సోమవారం హనుమకొండ జిల్లా కలెక్టరేట్ లోని కాన్ఫరెన్స్ హాలులో జిల్లా అధికారులతో కలిసి కలెక్టర్ ప్రజావాణి కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా వివిధ సమస్యలను పరిష్కరించాలని కోరుతూ ప్రజలు అందించిన అర్జీలను జిల్లా కలెక్టర్ స్వీకరించారు. ప్రజలు అందించిన అర్జీలపై సంబంధిత శాఖల అధికారులు త్వరగా పరిష్కారం అయ్యే విధంగా కృషి చేయాలని జిల్లా కలెక్టర్ పేర్కొన్నారు. ప్రజావాణి కార్యక్రమంలో రెవెన్యూ, గృహ నిర్మాణ, భూ రికార్డులు సర్వే, విద్యుత్, మున్సిపల్, విద్య, పోలీస్, సాగునీటిపారుదల, ఆర్ అండ్ బి, ప్రొహిబిషన్ అండ్ ఎక్సైజ్, వైద్య ఆరోగ్య, కుడా, ఉపాధి కల్పన, వ్యవసాయ శాఖ, మైన్స్, కోశాధికారి, తదితర శాఖలకు సంబంధించి 145 అర్జీలను ప్రజలు అందించారు. ఈ కార్యక్రమంలో జిల్లా అదనపు కలెక్టర్ వెంకట్ రెడ్డి, జిల్లా రెవెన్యూ అధికారి వై.వి. గణేష్, జిల్లా గ్రామీణ అభివృద్ధి అధికారి మేన శ్రీను, హనుమకొండ, పరకాల ఆర్డీవోలు రాథోడ్ రమేష్, డాక్టర్ కె. నారాయణ, సిపిఓ సత్యనారాయణ రెడ్డి వివిధ శాఖల జిల్లా అధికారులు తదితరులు పాల్గొన్నారు.

# భూ సమస్యలు పరిష్కరించడమే లక్ష్యం

- పులుమద్దిలో 116 దరఖాస్తులు
- ఎంఆర్ఓ లక్ష్మీనారాయణ
- వికారాబాద్ మండల కాంగ్రెస్ పార్టీ వర్కింగ్ ప్రెసిడెంట్ బోయిని శివయ్య ముదిరాజ్





వికారాబాద్ జిల్లా ప్రతినిధి జూన్ 16 ( విజన్ ఆంధ్ర ): భూ సమస్యలను పరిష్కరించడమే లక్ష్యంగా రెవెన్యూ సదస్సులు కొనసాగుతున్నాయని ఎంఆర్ఓ లక్ష్మీనారాయణ, వికారాబాద్ మండల కాంగ్రెస్ పార్టీ వర్కింగ్ ప్రెసిడెంట్ బోయిన్ శివయ్య ముదిరాజ్ అన్నారు. భూభారతి పథకం పథకంలో భాగంగా భూ సమస్యలను పరిష్కరించుకునేందుకు 116 దరఖాస్తులు వచ్చాయని స్పష్టం చేశారు. సోమవారం వికారాబాద్ మండల పరిధిలోగల పులుమద్ది గ్రామంలో రెవెన్యూ సదస్సు నిర్వహించారు. ఈ సందర్భాన్ని పురస్కరించుకొని వారు మాట్లాడుతూ 15 సక్సేషన్, అసైన్మెంట్ ల్యాండ్ సమస్యలకు సంబంధించినవి 40 మిస్సింగ్ సర్వే నంబర్లు 25 పేర్లు మార్పులు చేర్పులు 10 కోర్టు కేసులు రెండు పెండింగ్ మ్యూటేషన్ 10 సాదా బైనామా 4 దరఖాస్తులు వచ్చాయని వివరించారు. రైతుల నుండి స్వీకరించిన దరఖాస్తులను ఉన్నతాధికారుల దృష్టికి తీసుకువెళ్లి పరిష్కరించేందుకు కృషి చేస్తామని స్పష్టం చేశారు ఈ కార్యక్రమంలో రెవెన్యూ సిబ్బంది ఆర్ఐ నరేష్ ప్రవీణ్ సుదర్శన్ కృష్ణ మాజీ సర్పంచ్ తిమ్మాపురం మాధవరెడ్డి తదితరులు పాల్గొన్నారు.

# కమ్యూనిస్టులు బలంగా ఉంటేనే ప్రజలకు రక్షణ

**ఎర్రజెండా భూపోరాటాలతోనే పేదలకు భూములు**

**సిపిఐ రాష్ట్ర సహాయ కార్యదర్శి తక్కళ్లపల్లి శ్రీనివాసరావు**

**వివిధ పార్టీల నుంచి సిపిఐలో చేరికలు**



హనుమకొండ జిల్లా ప్రతినిధి జూన్ 16 ( విజన్ ఆంధ్ర ):కమ్యూనిస్టులు బలంగా ఉంటేనే సమాజంలో ప్రజలకు రక్షణ ఉంటుందని సిపిఐ రాష్ట్ర సహాయ కార్యదర్శి తక్కళ్లపల్లి శ్రీనివాసరావు అన్నారు. సోమవారం హనుమకొండ బాలసముద్రంలోని సిపిఐ జిల్లా కార్యాలయంలో పలువేల్పుల గ్రామానికి చెందిన వివిధ పార్టీల వారు 40 కుటుంబాలు సిపిఐ పార్టీలో చేరారు.ఈ సందర్భంగా సిపిఐలో చేరిన వారికి సిపిఐ రాష్ట్ర సహాయ కార్యదర్శి తక్కళ్లపల్లి శ్రీనివాసరావు కండువాలు కప్పి సాదరంగా ఆహ్వానించారు. అనంతరం తక్కళ్లపల్లి శ్రీనివాసరావు మాట్లాడుతూ దేశంలో రానున్న రోజులలో కమ్యూనిస్టులకే భవిష్యత్తు ఉంటుందని, ప్రజలు చట్టసభల్లో కమ్యూనిస్టులు బలంగా ఉండాలని కోరుకుంటున్నారని అన్నారు. సమాజంలో అన్ని వర్గాల సంక్షేమం కోసం సిపిఐ ఉద్యమిస్తున్నదని,ముఖ్యంగా నిరుపేదలైన గుడిసెవాసులకు ఇండ్లు,ఇండ్ల స్థలాలకు పట్టాల కోసం అలుపెరుగని పోరాటాలు నిర్వహిస్తున్నదని అన్నారు. ఎర్రజెండా పోరాటాలతో పేదలకు భూములు దక్కుతాయని, ప్రజల సమస్యలు పరిష్కారం అవుతాయని అన్నారు. ఈ కార్యక్రమంలో సిపిఐ జిల్లా కార్యదర్శి భిక్షపతి, రాష్ట్ర కార్యవర్గ సభ్యురాలు నేదునూరి జ్యోతి, జిల్లా మాజీ కార్యదర్శి సిరబోయిన కరుణాకర్, జిల్లా సహాయ కార్యదర్శులు తోట బిక్షపతి, మద్దెల ఎల్లేష్, రాష్ట్ర సమితి సభ్యులు అదరి శ్రీనివాస్, ఎన్ ఎ స్టాలిన్, జిల్లా నాయకులు ఎదునూరి వెంకట్రాజం, మునిగాల బిక్షపతి, కొట్టేపాక రవి, ఎషబోయిన శ్రీనివాస్, మాలిత్ శంకర్ నాయక్, దామెర సుదర్శన్ తదితరులు పాల్గొన్నారు. సిపిఐ లో చేరిన వారిలో అలువాల రాజు, జూకంటి పద్మ, దేవరకొండ రమేష్, గడ్డం దేవేందర్, పల్లె బాబు, సింగరవేణి కిష్టయ్య, దేవరకొండ కేతమ్మ, చెర్లంచ శంకర్, నక్క రవి వారితో పాటు 40 కుటుంబాలు ఉన్నాయి.

# నూతన విత్తన చట్టం రైతుల ప్రయోజనాలను కాపాడే విధంగా ఉండాలి



ఖమ్మం ఆర్సి జూన్ 11 (విజన్ ఆంధ్ర ): రాష్ట్ర ప్రభుత్వం తీసుకు వస్తున్న నూతన విత్తన చట్టం రైతుల ప్రయోజనాలను కాపాడే విధంగా ఉండాలని అఖిలభారత ఐక్య రైతు సంఘం రాష్ట్ర కోశాధికారి ఆవుల వెంకటేశ్వర్లు, రాష్ట్ర నాయకులు గుర్రం అచ్చయ్య అన్నారు.అఖిల భారత ఐక్య రైతు సంఘం(ఏఐయుకేఎస్) ఖమ్మం జిల్లా కార్యవర్గ సమావేశం సంఘం అధ్యక్షుడు మలీదు నాగేశ్వరావు అధ్యక్షతన ఖమ్మంలో రామ నరసయ్య విజ్ఞాన కేంద్రంలో జరిగింది. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ తెలంగాణలో నూతన విత్తనం చట్టం తెస్తానన్న ప్రభుత్వం క్షేత్రస్థాయిలో రైతాంగం ఎదుర్కొంటున్న విత్తన సమస్యలను పరిశీలించకుండా ప్రైవేటు విత్తన కంపెనీలతో డీలర్లతో,సమావేశాలు నిర్వహిస్తూ వారి సలహాలు, సూచన మేరకు విత్తన చట్టం రూపొందిస్తున్నారు. ఇది ఏమాత్రం రైతాంగ ప్రయోజనాలు కాపాడదు. ప్రభుత్వానికి చిత్తశుద్ధి ఉంటే రైతు సంఘాల, శాస్త్రవేత్తల, రైతు ప్రజలతో సమావేశం నిర్వహించి వారి సూచనల మేరకు కొత్త విత్తన చట్టం చేయాలని డిమాండ్ చేశారు. వ్యవసాయం సీజన్ ముందస్తుగా ప్రారంభమైనప్పటికీ వ్యవసాయ అధికారులు సరియైన సూచన ఇవ్వనందున రైతాంగం ముందస్తుగా పత్తి విత్తనాలు నాటుకొని అవి మొలకెత్తక నష్టపోయినారు .నష్టపోయిన రైతాంగానికి ఆదుకోవటానికి ప్రభుత్వం తగు చర్యలు చేపట్టాలి. జిల్లాలో విచ్చలవిడిగా కల్తీ విత్తనాల విక్రయం జరుగుతుంది .వారిపై పీ.డి.యాక్ట్ కేసులు నమోదు చేయాలి. సరైన విధానాలు లేకుండానే నర్సరీ ఏర్పాట్లకు ప్రభుత్వం అనుమతులు ఇస్తున్నందున నర్సరీలు సరైన ప్రమాణాలు పాటించకుండా నాణ్యమైన విత్తనాలు కాకుండా అనేక రకాల విత్తనాలతో నారును పెంచుతున్నందున రైతాంగం తీవ్రంగా నష్టపోతున్నారు. నర్సరీల మీద సరైన అజమాయిషీ వ్యవసాయ అధికారులకు ఉండాలని కోరినారు. ఈ సమావేశంలో ఐక్య రైతు సంఘం జిల్లా కార్యదర్శి కోలేటి నాగేశ్వరరావు ఉపాధ్యక్షులు కమ్మకోమటి నాగేశ్వరరావు, బీరెల్లి లాజర్ ,గుగులోతుతేజ, సహాయ కార్యదర్శి పాశం అప్పారావు, ఒగ్గు నాగిరెడ్డి, కుర్ర వెంకన్న, కోశాధికారి కే లోతు లక్ష్మణ్ మరియు సంఘం జిల్లా కార్యవర్గ సభ్యులు పాల్గొన్నారు.

# నీట్ యూజీ 2025 ఆకాశ్ ఎడ్యుకేషనల్ విద్యార్థులు అత్యుత్తమ ర్యాంకులు సాధించి ప్రతిభను చాటారు



హనుమకొండ జిల్లా ప్రతినిధి జూన్ 16 ( విజన్ ఆంధ్ర ): దేశంలోని ప్రముఖ పరీక్షా సిద్ధత సంస్థ ఆకాశ్ ఎడ్యుకేషనల్ సర్వీసెస్ లిమిటెడ్ గర్వంతో ప్రకటించింది వరంగల్ శాఖకు చెందిన 133 మంది విద్యార్థులు అత్యంత ప్రతిష్టాత్మకమైన నీట్ యూజీ 2025 పరీక్షలో టాప్ స్కోరర్లగా నిలిచారు. సోమవారం హనుమకొండలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో అసిస్టెంట్ డైరెక్టర్ సుమన్ గౌడ్ మాట్లాడుతూఈ అద్భుతమైన ఫలితాలు విద్యార్థుల కృషి, శాస్త్రీయంగా కూడిన విద్యా పట్టుదల, అలాగే ఎసల్ ప్రఖ్యాత శిక్షణ, మార్గదర్శకత్వానికి నిదర్శనం.ఈ ఫలితాలను నేషనల్ టెస్టింగ్ ఏజెన్సీ ఎన్ టి ఏ నిన్న ప్రకటించింది.గుర్తించదగిన విద్యార్థుల్లో: దీపికా ఝున్వార్, ప్రత్యికాంతం ప్రణవిత, వర్ణ శ్రీ , తేజస్విని త్రిపురోజు వంటి వారు ఉన్నారు.ఈ విద్యార్థులు ఎసల్ క్లాస్‌రూమ్ ప్రోగ్రాంలో నమోదు అయ్యారు, ఇది ప్రత్యేకంగా నీట్ ప్రపంచంలో అత్యంత కఠినమైన మెడికల్ ప్రవేశ పరీక్షలలో ఒకటికి సిద్ధం చేయడానికి రూపొందించబడినది. విద్యార్థులు తమ విజయంకు సంస్థ ఉంచిన గట్టి అకడమిక్ పునాదులు, భావనాత్మక స్పష్టత క్రమశిక్షణతో కూడిన అభ్యాసాన్ని కారణంగా పేర్కొన్నారు.వారు పంచుకున్న అనుభవం:"ఈ ప్రయాణంలో మాకు మార్గనిర్దేశనం చేసిన ఆకాశ్‌కి మేము ఎంతో కృతజ్ఞతలు తెలుపుతున్నాము. సరళమైన కంటెంట్, నిపుణుల బోధన క్లిష్టమైన అంశాలను తక్కువ సమయంలో నేర్చుకోవడంలో బాగా సహాయపడ్డాయి. ఎసల్ లేకపోతే ఈ విజయాన్ని సాధించడం సాధ్యం కాకపోయేది. చీఫ్ అకడమిక్ బిజినెస్ హెడ్ ధీరజ్ కుమార్ మిశ్రా ఈ సందర్భంలో విద్యార్థులను అభినందిస్తూ మాట్లాడుతూనీట్ యూజీ 2025 లో మా విద్యార్థుల అద్భుతమైన ప్రదర్శనపై మేము ఎంతో గర్వంగా ఉన్నాము. దేశం నలుమూలల నుంచి వేలాది మంది విద్యార్థులు పాల్గొనే ఈ పరీక్షలో ఇలాంటి ర్యాంకులు సాధించడం చిన్న విషయం కాదు. ఈ ఫలితాలు విద్యార్థుల కృషి, పట్టుదలతో పాటు వారి తల్లిదండ్రుల మద్దతును మా అకడమిక్ బృందం చేసిన అంకితమైన శ్రమను ప్రతిబింబిస్తున్నాయి. వీరి మెడికల్ కెరీర్‌లో ముందుగానే విజయం సాధించాలని మనస్ఫూర్తిగా కోరుకుంటున్నాము అన్నారు. ఈ కార్యక్రమంలో బ్రాంచ్ హెడ్ రాజేష్ గౌడ్, రామకృష్ణ ఏ హెచ్ సి, రవికుమార్ ఏహెచ్ఎం, తదితరులు పాల్గొన్నారు.

# బాధ్యతలు స్వీకరించిన మంత్రి వాకిటి శ్రీహరి

**బాధ్యతలు స్వీకరించిన సందర్భంగా సన్మానించిన షాద్ నగర్ ఎమ్మెల్యే వీర్లపల్లి శంకర్**

రంగారెడ్డి బ్యూరో, జూన్16(విజన్ ఆంధ్ర): తెలంగాణ ప్రభుత్వంలో పశుసంవర్ధక, పాడి పరిశ్రమాభివృద్ధి, క్రీడలు, యువజన సర్వీసుల శాఖ మంత్రిగా నియమితులైన వాకిటి శ్రీహరి బాధ్యతలు స్వీకరించారు. సోమవారం ఉదయం డా.బి.ఆర్ అంబేద్కర్ సచివాలయం చేరుకున్న మంత్రి వాకిటి శ్రీహరిని వేదమంత్రోచ్ఛారణలతో పండితులు స్వాగతం పలికారు. అనంతరం ఆయన తనకు కేటాయించిన చాంబర్ లో ప్రత్యేక పూజలు చేసి బాధ్యలు స్వీకరించారు. ఈ సందర్భంగా షాద్ నగర్ ఎమ్మెల్యే, ప్రభుత్వ రంగ సంస్థల కమిటీ చైర్మన్ వీర్లపల్లి శంకర్ గారు మర్యాదపూర్వకంగా కలిసి శ్రీహరి గారిని సన్మానించారు.

## ఖమ్మంలో పెరుగుతున్న బీజేపీ పార్టీ బలం

### జిల్లా అధ్యక్షులు నెల్లూరు కోటేశ్వరరావు



ఖమ్మం, జూన్ 11 (విజన్ ఆంధ్ర): ఖమ్మం త్రీటౌన్ మండల అధ్యక్షురాలు దార్ల మల్లేశ్వరి శంకర్ గౌడ్ ఆధ్వర్యంలో 11 ఏళ్ల ప్రస్థానం సంకల్ప సభ కార్యక్రమం వెంకట సాయి ఫంక్షన్ హాల్‌లో నిర్వహించడం జరిగింది . ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా భారతీయ జనతా పార్టీ జిల్లా అధ్యక్షులు నెల్లూరు కోటేశ్వరరావు పాల్గొని ఇతర పార్టీల నుండి త్రీ టౌన్ ప్రాంతానికి చెందిన 60 కుటుంబాలను బీజేపీ పార్టీ కండువాలు కప్పి ఆహ్వానించారు . వేముల వెంకటేష్ , వేముల ఇంద్రయ్య , వేముల కొండల్ , చల్లా విజయ్ , జ్యోతి , భూలక్ష్మి , శ్వేత , ఉప్పమ్మ నాయకత్వం లో కాషాయ కండువాలు ధరించారు . భాజపా పార్టీ నమ్మకంతో దేశానికి సేవ చేయాలనే భావంతో వారు బీజేపీ లోకి చేరడం విశేషం అన్నారు . ప్రియతమ ప్రధాని నరేంద్ర మోదీ నాయకత్వంలో దేశ అభివృద్ధి వేగంగా సాగుతోంది . ఆ విశ్వాసంతో ప్రజలు బీజేపీ వైపు మొగ్గు చూపుతున్నారు ఖమ్మం నగరంలోని ప్రజలు కూడా ఇప్పుడు బీజేపీ వైపు ఆకర్షితులవుతున్నారు . బీజేపీ అనేది దేశం కోసం , ధర్మం కోసం పని చేసే పార్టీ అని అందుకే అన్ని పార్టీలకు చెందిన కుటుంబాలు ఇప్పుడిప్పుడే బీజేపీ లోకి వస్తున్నారు అని త్వరలో ఖమ్మం జిల్లా మొత్తంలో వేల సంఖ్యలో చేరికలు జరుగుతాయి అని తెలియజేశారు . మేము అభివృద్ధి మార్గంలో ప్రజలతో పాటు నడుస్తాం . అన్ని వర్గాల ప్రజలకు సమాన స్థానం కల్పించే పార్టీ బీజేపీ అని జిల్లా అధ్యక్షులు పేర్కొన్నారు . ఈ కార్యక్రమంలో బీజేపీ నాయకులు , కార్యకర్తలు , మహిళా శక్తి , యువత పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు .

## నిజామాబాద్ పోలీస్ కమిషనర్ ని కలిసిన 7వ బెటాలియన్ కమాండెంట్



నిజామాబాద్ జూన్ 16:( విజన్ ఆంధ్ర): నిజామాబాద్ సోమవారం నాడు నిజామాబాద్ జిల్లా పోలీస్ కార్యాలయం నందు నిజామాబాద్ పోలీస్ కమిషనర్ పి.సాయి చైతన్య, I.P.S.ని మర్యాదపూర్వకంగా కలిసిన 7వ బెటాలియన్ కమాండెంట్ పి.సత్యనారాయణ పువ్వుల మొక్కను అందజేశారు. ఈ సందర్భంగా పోలీస్ కమీషనర్ బెటాలియన్ కమాండెంట్ ను స్వాగతిస్తూ అభినందించారు.

## ప్రజావాణికి 135 అర్జీలు



కామారెడ్డి జిల్లా ప్రతినిధి జూన్ 15 (విజన్ఆంధ్ర): కామారెడ్డి జిల్లా కలెక్టరేట్ కార్యాలయం లోని సమావేశ మందిరంలో ప్రజావాణిలో వచ్చిన దరఖాస్తులను సంబంధిత శాఖలకు వచ్చిన దరఖాస్తులను పూర్తిస్థాయిలో పరిష్కరించాలని జిల్లా కలెక్టర్ ఆశీష్ సాంగ్వాన్ ఆయా శాఖల అధికారులకు సూచించారు. అలాగే ఇందిరమ్మ ఇళ్ల యొక్క పనులను వేగవంతంగా చేయాలని సూచించారు. అనంతరం ఇతర శాఖల యొక్క పనులపై అలా తీసి పూర్తిచేయాలని అన్నారు. భూ సమస్యలు రెండు పడకల గదుల ఇల్లు మంజూరు రైతు భరోసా మంజూరు తదితర అంశాలపై అర్జీలు సొమవారం చేపట్టిన ప్రజావాణి కార్యక్రమంలో 135 అర్జీలు పలు శాఖలకు చెందిన అందాయని తెలిపారు.ఈ కార్యక్రమంలో అదనపు కలెక్టర్ రెవెన్యూ విక్టర్ అదనపు కలెక్టర్ లోకల్ బాడీ చందర్, కామారెడ్డి ఆర్ డి ఓ వీణ అలాగే జిల్లా అధికారులు పాల్గొన్నారు.

## నూతన కలెక్టర్ ను కలిసిన ,రాష్ట్ర ఉర్దూ అకాడమీ చైర్మన్ తాహేర్ బిన్ హందాన్



నిజామాబాద్ జూన్16:( విజన్ ఆంధ్ర): ఇటీవల నిజామాబాద్ జిల్లాకు నూతనంగా కలెక్టర్ గా బాధ్యతలు చేపట్టిన టీ.వినయ్ కృష్ణ రెడ్డి ఈ రోజు కలెక్టర్ కార్యాలయం నందు ,రాష్ట్ర ఉర్దూ అకాడమీ చైర్మన్ తాహేర్ బిన్ హందాన్ మర్యాదపూర్వకంగా కలిసి సన్మానించడం జరిగింది. వీరితో పాటు,రాష్ట్ర nsui ప్రధాన కార్యదర్శి వేణు రాజ్,బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షులు శేఖర్,సిరికొండ మండల కాంగ్రెస్ అధ్యక్షులు రవి,జిల్లా కాంగ్రెస్ ప్రధాన కార్యదర్శి గంగారెడ్డి,కౌశిక్ పాల్గొన్నారు.

# భరత నాట్యం పై మక్కువ పెంచుకోవాలి

## త్రీ టౌన్ సిఐ మోహన్ బాబు



జూన్ 15 (విజన్ ఆంధ్ర) : నేటి చిన్నారులు భరత నాట్యం పై మక్కువ పెంచుకోవాలి అని త్రీ టౌన్ సిఐ మోహన్ బాబు పేర్కొన్నారు. ఆదివారం ఖమ్మం కు చెందిన నటరాజ నృత్యానికేతన్ యాభైవేల వార్షికోత్సవ సందర్భంగా ఏర్పాటు చేసిన ముగింపు కార్యక్రమానికి సిఐ మోహన్ బాబు ముఖ్య అతిథిగా పాల్గొన్ని మాట్లాడారు. భరత నాట్యం అనేది భారత దేశానికి చెందిన ఒక శాస్త్రీయ నృత్యం, ఇది తమిళనాడు లో ఉద్భవించింది. ఇది దేవాలయంలో నృత్యం గా ప్రారంభమైంది. హిందూ మత పరమైన ఇతి వృత్తాలను భక్తి ని వ్యక్తం పరుస్తుంది. ఇది నాట్య శాస్త్ర అనే పురాతన గ్రంథం ఆధారంగా రూపొందించబడింది అని తెలిపారు.

– భరత నాట్యం పై శ్రద్ధ చూపాలి : గుంటుపల్లి శ్రీనివాస్. భరత నాట్యం దక్షిణ భారత దేశం లో నాట్య శాస్త్రం రచించిన భరత ముని పేరుతో పుట్టి ప్రసిద్ధి గాంచిన ఒక శాస్త్రీయ నృత్య విధానం అని చెప్పారు. దక్షిణ భారతదేశంలోని పురాతన దేవాలయాల్లో శిల్పాలు భరతనాట్య భంగిమ లలో అప్సరసలు నాట్యం చేస్తున్నట్లుగా తీర్చి దిద్దబడి ఉంటాయని చెప్పారు.

– భరత నాట్యం పై ఆసక్తి చూపాలి : యర్రం బాలగంగాధర తిలక్ భారత దేశం లోని వివిధ రాష్ట్రాలలో అనేక నృత్య రూపాలు ఉన్నాయి అని తిలక్ తెలిపారు. భరత నాట్యం, కథక్, ఒడిస్సీ, కథాకళీ, మణిపురి, కూచిపూడి, మోహిని, యాట్టం ఇవే కాకుండా ప్రతి రాష్ట్రంలో జాన పద నృత్యాలు కూడా ఉన్నాయి అని తెలిపారు. తొలుత చిన్నారులు ప్రదర్శించిన భరత నాట్యం, కటక్, కూచిపూడి నాట్య ప్రదర్శనలు ఎంతో ఆకట్టుకున్నాయి. అనంతరం వివిధ రంగాలలో ప్రతిభ చూపిన నృత్య కళాకారులకు మోమెంటో, సర్టిఫికెట్ లను అందజేశారు. అనంతరం ముఖ్య అతిధులు పాల్గొన్న వారిని ఘనంగా సన్మానించారు. ఈ కార్యక్రమంలో సీనియర్ జర్నలిస్ట్ మాధవరావు యెగినాటి, నటరాజ నృత్యానికేతన్ వ్యవస్థాపకులు, గురువు ఎస్ మాధవరావు, చిన్నారుల తల్లిదండ్రులు, తదితరులు పాల్గొన్నారు.

# ఆశించే స్థాయి నుంచి శాసించే స్థాయికి ఎదగాలి

**బిసి సేన జాతీయ అధ్యక్షులు బర్క కృష్ణ**
**రంగారెడ్డి జిల్లా బీసీ సేన అధ్యక్షులుగా సదర్ శ్రీనివాస్ యాదవ్ ఎన్నిక**
**జిల్లా అధ్యక్షుడు శ్రీను యాదవ్ ను నియమిస్తూ నియామక పత్రాన్ని అందజేసిన జాతీయ అధ్యక్షులు బర్క కృష్ణ**
**నూతన జిల్లా అధ్యక్షుడిని ఘనంగా సన్మానించిన బీసీ సేన శ్రేణులు**



రంగారెడ్డి బ్యూరో, జూన్16(విజన్ ఆంధ్ర): ఆశించే స్థాయి నుంచి శాసించే స్థాయికి బీసీలు ఎదగాలని, భారతదేశంలో బడుగు బలహీన వర్గాలైన బీసీలు సమాజంలో గణనీయమైన వాటా కలిగి ఉన్నారని సంఖ్యాపరంగా అత్యధికంగా ఉన్నప్పటికీ, సామాజికంగా, ఆర్థికంగా, రాజకీయంగా ఇంకా ఆశించిన స్థాయిలో ఎదగలేకపోయామని బిసి సేన జాతీయ అధ్యక్షులు బర్క కృష్ణ ఆవేదన వ్యక్తం చేశారు. ఇక పై "ఆశించే స్థాయి నుంచి శాసించే స్థాయికి బీసీలు ఎదగాలని ఆయన పిలుపునిచ్చారు. రంగారెడ్డి జిల్లా బీసీ సేన అధ్యక్షులుగా శ్రీను యాదవ్ ను ఎన్నుకున్నా సందర్భంగా ఆదివారం షాద్ నగర్ బైపాస్ లోని హెూటల్ ఎన్ హెచ్ 44 లో నియోజకవర్గం అధ్యక్షులు కత్తి శేఖరప్ప ఆధ్వర్యంలో జిల్లా అధ్యక్షుడి సన్మాన కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమానికి బీసీ సేన జాతీయ అధ్యక్షులు బర్క కృష్ణ ముఖ్య అతిథిగా హాజరయ్యారు. ఈ సందర్భంగా జాతీయ అధ్యక్షులు బర్క కృష్ణ మాట్లాడుతూ.. బీసీ సమాజాభివృద్ధి కోసమే బీసీ సేన పని చేస్తుందని, మనమంతా ఐక్యతగా ఉంటేనే అభివృద్ధి సాధ్యమవుతుందని ఆయన అన్నారు. మన హక్కులు, మన ఉద్యోగాలు మనం సాధించుకోవాలని ఆయన పిలుపునిచ్చారు. బీసీ సమాజ అభివృద్ధి కోసం ఆర్. కృష్ణయ్య 45ఏళ్లుగా ఎన్నో పోరాటాలు చేస్తున్నారని, నేడు బీసీ లకు 44శాతం రిజర్వేషన్ వచ్చింది అంటే అది ఆయన వల్లే అని బర్క కృష్ణ కొనియాడారు. ఆర్. కృష్ణయ్య అడుగు జాడల్లో నడుస్తూ మనమందరం బీసీల అభివృద్ధికి కృషి చేద్దామన్నారు. గత 5 నెలల్లోనే షాద్ నగర్ నియోజకవర్గంలో ప్రతి పల్లెకు బీసీ సేన చేరుకుందని, అందుకు కృషి చేసిన బీసీ సేన శ్రేణులకు పేరు పేరున ప్రత్యేక ధన్యవాదములు తెలియజేస్తున్నామని ఆయన అన్నారు. రంగారెడ్డి జిల్లా అధ్యక్షులుగా ఎన్నికైన సదర్ శ్రీను యాదవ్ బీసీ సేన అభివృద్ధికి నిరంతరం కృషి చేస్తున్నారని, ఇదే విధంగా కొనసాగుతూ బీసీ సేన ను మరింత పటిష్టం చేయాలని ఆయన కోరారు. అనంతరం బీసీ సేన జిల్లా అధ్యక్షులు శ్రీనివాసులు మాట్లాడుతూ.. బీసీ సేన అభివృద్ధి కోసం నిరంతరం పని చేస్తాను అని, అందరి సహకారం తో, జాతీయ అధ్యక్షులు బర్క కృష్ణ ఆధ్వర్యంలో ముందుకు సాగుతానని ఆయన అన్నారు. అనంతరం జిల్లా అధ్యక్షులు శ్రీనివాసులు ను బీసీ సేన శ్రేణులు ఘనంగా సన్మానించారు. ఈ కార్యక్రమంలో బీసీ సేన జిల్లా ప్రధాన కార్యదర్శి జువ్వ సుధాకర్, నియోజకవర్గం ప్రధాన కార్యదర్శి చంద్రశేఖర్, నియోజకవర్గం మహిళా అధ్యక్షులు వరలక్ష్మి, కార్యదర్శి శారద, ఫరూఖ్ నగర్ మండల అధ్యక్షులు వెంకటేష్, కేశంపేట అధ్యక్షులు దేవేందర్, నియోజకవర్గం మహిళా ప్రధాన కార్యదర్శి సౌజన్య, ఫరూఖ్ నగర్ మండలం మహిళా అధ్యక్షులు జలజక్క, ఉపాధ్యక్షులు స్రవంతి రాజ్ బీసీ సేన నేతలు భాగ్యలక్ష్మి, అనిత, శ్రీనివాస్, శివకుమార్, మహేష్, వరప్రసాద్, గణేష్, వెంకటేష్ తదితరులు పాల్గొన్నారు.

# జిల్లా టైక్వాండో అసోసియేషన్ నూతన కార్యవర్గం




నిజామాబాద్ జూన్ 15 :( విజన్ ఆంధ్ర) నిజామాబాద్ జిల్లా టైక్వాండో అసోసియేషన్ నూతన కార్యవర్గం ఏకగ్రీవంగా ఎన్నికైంది. ఈ ఎన్నికలకు టైక్వాండో అసోసియేషన్ ఆఫ్ తెలంగాణ రాష్ట్ర సంఘం ప్రధాన కార్యదర్శి మీర్ వాహజ్ అలీ ముఖ్య అతిథిగా హాజరయ్యారు. ఆయన సమక్షంలోనే నూతన కార్యవర్గం ఎన్నిక ప్రక్రియ పూర్తయ్యింది. ఈ సందర్భంగా మీర్ వాహజ్ అలీ మాట్లాడుతూ, మినిస్ట్రీ ఆఫ్ యూత్ అఫైర్స్ తమ సంఘానికి గుర్తింపునిచ్చిందని వెల్లడించారు. గత ఐదు సంవత్సరాలుగా నిజామాబాద్ జిల్లా నుంచి ఎంతోమంది క్రీడాకారులను టైక్వాండో క్రీడారంగంలో ప్రోత్సహిస్తూ, వారిని ప్రయోజకులుగా తీర్చిదిద్దుతున్నారని ప్రశంసించారు. అదే స్ఫూర్తితో రాబోయే రోజుల్లో జాతీయ, అంతర్జాతీయ స్థాయిలో నిజామాబాద్ జిల్లా క్రీడాకారులను తీర్చిదిద్దాలని నూతన కార్యవర్గానికి సూచించారు. టైక్వాండో క్రీడారంగాభివృద్ధి కోసం తమ వంతు సహాయ సహకారాలను నిజామాబాద్ జిల్లా అసోసియేషన్‌కు ఎల్లవేళలా అందిస్తామని హామీ ఇచ్చారు. అనంతరం ఆయన నూతన కార్యవర్గాన్ని శాలువాతో సత్కరించి అభినందించారు. నూతన కార్యవర్గం ఆధ్వర్యంలో రాష్ట్ర సంఘం ప్రధాన కార్యదర్శి వాహజ్ అలీని ఘనంగా సత్కరించారు. ఈ ఎన్నికలకు ఎలక్షన్ ఆఫీసర్‌గా ఫుట్‌బాల్ కోచ్ జి. నాగరాజు వ్యవహరించగా, ఒలంపిక్ అసోసియేషన్ అబ్జర్వర్‌గా అబ్దుల్ ఉమర్ వ్యవహరించారు. ఈ కార్యక్రమంలో నెట్‌బాల్ అసోసియేషన్ నిజామాబాద్ జిల్లా అధ్యక్షుడు జి. వెంకటేశ్వరరావు, జిల్లా వెయిట్ లిఫ్టింగ్ అసోసియేషన్ ప్రధాన కార్యదర్శి సి. ఎస్. జయపాల్ తదితరులు పాల్గొన్నారు.

నూతన కార్యవర్గం వివరాలు

నిజామాబాద్ జిల్లా టైక్వాండో అసోసియేషన్ నూతన కార్యవర్గంలో ఏకగ్రీవంగా ఎన్నికైన సభ్యులు చైర్మన్ డాక్టర్ రమేష్ పవర్ అధ్యక్షుడు మహమ్మద్ అజ్మత్ ఖాన్ ప్రధాన కార్యదర్శి వినోద్ నాయక్ కోశాధికారి వినోద్ ఉపాధ్యక్షులు వాగ్మా రే సుభాష్, శ్యామ్, మంజునాథ్, వినోద్ రెడ్డి, రాము సంయుక్త కార్యదర్శులు ప్రశాంత్ కుమార్, బుచ్చన్న, మురళి, వినోద్, ప్రవీణ్, సంతోష్ కాగా, పూర్తి కార్యవర్గాన్ని త్వరలో నియమిస్తానని నూతన అధ్యక్షుడు అజ్మత్ ఖాన్ వెల్లడించారు.

# యువ అధికారుల సారథ్యంలో పాలన పరుగులు పెట్టేనా

## కలెక్టర్, సి, పి. ఇన్చార్జి మంత్రి రాకతో జిల్లాలో ఆశలు







నిజామాబాద్ జూన్ 16:( విజన్ ఆంధ్ర ) ప్రభుత్వం ఏర్పడ్డాక మంత్రిమండలిలో జిల్లాకు ప్రాతినిధ్యం లేకుండా పోయింది. ఇదే జిల్లాకు ప్రగతి ప్రతికూలంగా మారింది. బృహ త్తర కార్యాల్లోనూ అధికారులను పరుగులు పెట్టించే నాథుడే లేకుం డాపోయారు. ఎంతో కాలంగా ఎదురు చూస్తున్న మంత్రివర్గ విస్తరణలోను మరోసారి జిల్లాకు నిరాశే ఎదురైంది. ఈ నేపథ్యంలో పాలన వ్యవస్థ మరింత మెరుగ్గా తీర్చిదిద్దేలా ప్రభుత్వం చర్యలు తీసుకుంది. యువ సారథులు పాలనా పగ్గాలు అప్పగించింది. ఇంచార్జ్ మంత్రిగా సీనియర్ మంత్రిని తప్పించి మొదటిసారి మంత్రి అయినా సీతక్కకు బాధ్యతలు అప్పగించారు. ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా భావి స్తున్న అనేక పథకాలు అమల్లోకి తెచ్చింది. లబ్ది దారాల ఖరారులో పారదర్శకతతో ఆయా పథకాలు నిర్దేశించిన లక్ష్యంలా మేరకు సాగేలా యంత్రాంగం పరుగులు పెట్టాలి. అందుకు తగ్గట్టుగా కొత్త సారథులు సైతం అధికారులను పురమాయించాలి. ఈ మధ్యే పోలీస్ కమిషనర్ యువ అధికారి సాయి చైతన్యకు మొదటిగా కమిషనర్ హెూదా జిల్లా బాధ్యతలు అప్పగించింది. గంజాయి డ్రగ్స్ ల నుంచి విముక్తి చేయడాన్ని సవాల్ గా భావిస్తున్న ప్రభుత్వం ఆ విభాగంలో పనిచేస్తున్న యువ ఐపియస్ ను జిల్లాకు పంపింది. ఆయన అందుకు తగ్గట్టుగానే మత్తు మహమ్మారిపై ఉక్కుపాదం మోపుతున్నారు. ఆయన మార్క్ స్పష్టంగా కనబడుతోంది అంతే కాకుండా రాబోయే రోజుల్లో మరింత కఠిన కార్యచరణకు సిద్ధం అవుతున్నారని సమాచారం. మరో పాలన సారథి జిల్లా కలెక్టర్, సుదీర్ఘ కాలంగా పనిచేస్తున్న రాజీవ్ గాంధీ హనుమంతును బదిలీ చేస్తూ రాష్ట్ర ప్రభుత్వం ఉత్తర్వులు జారీ చేశారు. ఈ మేరకు ఆయన్ని స్టాంపులు, రిజిస్ట్రేషన్లు, రెవెన్యూ శాఖ స్పెషల్ సెక్రటరీగా బదిలీ చేశారు. అలాగే రిజిస్ట్రేషన్ల శాఖ కమిషనర్, భూభారతి కమిషనర్ గానూ అదనపు బాధ్యతలు అప్పగించింది. నూతన జిల్లా కలెక్టర్ గా 2013 ఐఎఎస్ బ్యాచ్ కు చెందిన టీ.వినయ్ కృష్ణారెడ్డిని నియామకం అయ్యారు. ఆయన గతంలో నల్గొండ జిల్లా కలెక్టర్గా పనిచేశారు. కలెక్టర్ సైతం వచ్చి రాగానే జిల్లా పై పాలపై పట్టు దిశగా వెళ్తున్నారు. పోలీస్ సారథులు ఇద్దరు జిల్లాకు కొత్తగా బాధ్యతలోకి వచ్చిన వారే. మరో వైపు జిల్లా ఇంచార్జ్ మంత్రిగా సీతక్క నియామకం అయ్యారు. ఆమె సైతం మొదటి మంత్రిగా పనిచేస్తున్నా రు. అందులోనూ అత్యంత కీలకమైన గ్రామీనాభివృద్ధి శాఖ మంత్రిగా ఉన్నారు. ఇదివరకు ఇంచార్జి మంత్రి జూపల్లి కృష్ణ రావు ఏడాదిలో మూడే సార్లు జిల్లాకు వచ్చారు. ఆయన హైదరాబాద్ లేదంటే ఆయన సొంత సెగ్మెంట్ కు పరిమితం కావడంతో అధికారులు అధికార పార్టీ నేతలకు అందు బాటులో ఉండలేని పరిస్థితి ఉండే. కీలక నేతలు సైతం ఆయన దొర క లేదు. ఇందిరమ్మ ఇల్లు, రాజీవ్ యువవికాసం లాంటి బృహత్తర పథకాల్లో లబ్ది దారులను ఖరారు చేయడంలో ఇంచార్జి మంత్రి కీలకం కావడంతో పూర్తి స్థాయిలో అందుబాటులో ఉండే వారికే ఇంచార్జ్ మంత్రి బాధ్యతలు ఇవ్వాలని కొందరు నేతలు సీఎంను ఒత్తిడి చేసారు. ఈ నేపథ్యంలో సీతక్కను రంగంలోకి దించారు. ఇద్దరు యువ అధికారులతో కలిసి సీతక్క జిల్లా ప్రగతిని పరుగులు పెట్టిస్తారనే ఆశాభవంతో అధికార పార్టీ శ్రేణులు ఎదురుచూస్తున్నాయి.

# కృషితో నాస్తి దుర్భిక్షం

## విద్యార్థులు ఇష్టంతో కష్టపడి చదివి మంచి ఫలితాలు సాదించాలి







నిజామాబాద్ జూన్16:( విజన్ ఆంధ్ర): కృషితో నాస్తి దుర్భిక్షం అనే విషయాన్ని దృష్టిలో ఉంచుకొని విద్యార్థులు ఇష్టంతో కష్టపడి చదివి మంచి ఫలితాలు సాదించాలని నిజామాబాదు పోలీసు కమీషనర్ పి.సాయిచైతన్య ఉద్బోదించారు. యం ఎస్ ఆర్ చారిటబుల్ ట్రస్ట్ ఆద్వర్యంలో పది, ఇంటర్మీడియట్ తరగతుల్లో అత్యుత్తమ ఫలితాలు సాదించిన తెలంగాణ లోని 11 జిల్లాల నుంచి వచ్చిన రెండు వందల మంది విద్యార్థినీ విద్యార్థులకు ఆదివారం నిజామాబాదు నగరంలోని బస్వా గార్డెన్స్ లో పదివేల రూపాయల చొప్పున యం ఎస్ ఆర్ సహాయత చెక్కులు పంపిణీ చేశారు. ఈ కార్యక్రమానికి నిజామాబాదు పోలీసు కమీషనర్ పి.సాయి చైతన్య ముఖ్యాతిథిగా హాజరయ్యారు. ఈ సందర్భంగా సీపీ మాట్లాడుతూ జీవితంలో ప్రతి ఒక్కరూ ఒక లక్ష్యాన్ని ఎంచుకొని ఆ లక్ష్యసాధనకు కష్టపడి ముందుకు సాగితే ఫలితం దక్కుతుందన్నారు. ఆర్థిక స్థితిగతుల మీద కాకుండా కష్టపడి చదివినందున ఈ రోజు యం ఎస్ ఆర్ ట్రస్ట్ ద్వారా పదివేల రూపాయల చొప్పున అందజేసిన చెక్కులకు తాము అర్హులమయ్యామనే విషయాన్ని విద్యార్థులు గుర్తెరగాలని సీపీ పేర్కొన్నారు. ఉన్నత విద్యాభ్యాసం కోసం పై తరగతులకు వెళ్తున్న విద్యార్థులు కొత్త పరిచయాలను తమ ఉన్నతి కోసం వాడుకోవాలని సూచించారు... చెడు పరిచయాలకు దూరంంగా ఉండాలని,కొత్త పరిచయాల క్రమంలో మత్తుపదార్థాలకు అలవాటు పడవద్దన్నారు..వ్యక్తిత్వ వికాసం కోసం కష్టపడాలని సీపీ సాయిచైతన్య సూచించారు.కార్యక్రమంలో యం ఎస్ ఆర్ చారిటబుల్ ట్రస్ట్ చైర్మెన్ ఎం.సాంబశివారెడ్డి,డైరెక్టర్లు ధనుష్ రెడ్డి,జి.రాజిరెడ్డి,డాక్టర్ అబ్బాపూర్ రవి,వడ్డె శ్రీనివాస్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

# చదువులమ్మ ఒడిలో చిన్ననాటి మధుర జ్ఞాపకాలు

## ఘనంగా పూర్వ విద్యార్థుల ఆత్మీయ సమ్మేళనం



కొల్లాపూర్ జూన్ 16 : (విజన్ ఆంధ్ర) : నాగర్ కర్నూల్ జిల్లా కొల్లాపూర్ మండలం సింగోటం గ్రామంలో 1998– 99 గ్రూప్ పదవ తరగతి చదువుకున్న విద్యార్థులు ఆదివారం పూర్వ విద్యార్థుల ఆత్మీయ సమ్మేళనం ఘనంగా జరుపుకున్నారు. స్థానికంగా ఉన్నటువంటి రిసార్ట్ ప్రాంగణంలో ప్రార్థన చేసి చిన్నతనంలో వారికి పాఠాలను బోధించిన కొంతమంది ఉపాధ్యాయులు మరియు విద్యార్థులు మృతిచెందగా వారికి నివాళులు అర్పించారు, అనంతరం తమకు విద్యా బుద్ధులు నేర్పించిన తెలుగు ఉపాధ్యాయుడు బి.రామచంద్రారెడ్డి కి ఘనంగా సత్కరించి పాదాభివందనాలు చేశారు. ఈ సందర్భంగా పూర్వ విద్యార్థులు మాట్లాడుతూ, 25 సంవత్సరాల తర్వాత ఒకరిని ఒకరు కలుసుకోవడం చాలా ఆనందంగా ఉందన్నారు, తరగతి గదుల్లో నాటి చిలిపి చేష్టలను, గత మధుర స్మృతులను నెమర వేసుకుంటూ, ప్రస్తుత అనుభవాలను పంచుకున్నారు. అనంతరం సాంస్కృతిక కార్యక్రమాలు నిర్వహించి విద్యార్థిని విద్యార్థులు అందరూ ఆటపాటలతో సరదాగా గడిపారు . ప్రతి ఒక్కరూ గురువులను గుర్తు చేసుకోవాల్సిన అవసరం ఉందని ఇలాంటి గురువులతో సరదాగా సమయాన్ని గడపడం చాలా సంతోషంగా ఉందన్నారు. ఈ కార్యక్రమంలో ఉపాధ్యాయుడు పూర్వ విద్యార్థులు పాల్గొన్నారు.

# గురువులను తల్లిదండ్రులను గౌరవించాలి

## – జిల్లా కలెక్టర్ ప్రతీక్ జైన్



వికారాబాద్ జిల్లా ప్రతినిధి జూన్ 16 ( విజన్ ఆంధ్ర ) : తమ పిల్లలను వదిలేసి మీకు చదువు చెప్పడానికి వచ్చే ఉపాధ్యాయులను, మీ తల్లి తండ్రులను గౌరవించాలని జిల్లా కలెక్టర్ ప్రతీక్ జైన్ అన్నారు. సోమవారం జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల బాలికలు, వికారాబాద్ నందు నిర్వహించిన బడిబాట కార్యక్రమంలో భాగంగా ఈరోజు ఎఫ్ ఎల్ ఎన్ మరియు ఎల్ఐపి కార్యక్రమాల నిర్వహణ గురించి ఏర్పాటు చేసిన కార్యక్రమానికి జిల్లా కలెక్టర్ ప్రతీక్ జైన్ ముఖ్య అతిథిగా హాజరై జ్యోతి ప్రజ్వలన గావించి కార్యక్రమాన్ని ప్రారంభించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లా డుతూ మీకు చదువు చెప్పే ఉపాధ్యాయులను గౌరవించాలని, సమాజంలో ఉజ్వల భవిష్యత్తు ఏర్పడాలంటే విద్యార్థులు అందరు బాగా చదువుకొని ఉన్నత లక్ష్యాలను చేరుకోవాలని సూచించారు. ఎఫ్ ఎల్ ఎన్, ఎల్ఐపి కార్యక్రమాలు సక్రమంగా అమలు జరిగేలా చూడాలని అంతేకాక ఈ కార్యక్రమాల వల్ల విద్యార్థులలో తగిన సామర్థ్యాలు పెంపొందించడానికి కార్యక్రమం ఎంతో సహకరిస్తుందని వివరించారు. విద్యార్థులతో మాట్లాడుతూ విద్యార్థులు ఉన్నతమైన ఆశయాలను, ఉన్నతమైన శిఖరాలను అధిరోహించాలని ఆ దిశగా విద్యార్థులందరూ కృషి చేయాలని బాగా చదవాలని సూచించారు. విద్యార్థులు చేసిన నృత్య ప్రదర్శనను తిలకించిన కలెక్టర్ స్పందించి తమ చిన్న నాటి ఉపాధ్యాయురాలు తారా బాయిని గుర్తు చేసుకున్నారు.ఆమె చదువు చెప్పడం వల్లే నేను ఈ స్థాయిలో ఉన్నానని చిన్న నాటి జ్ఞాపకాలను గుర్తు చేశారు. ఈ సంవత్సరం 10 వ తరగతిలో విద్యార్థులు బాగా చదివి 100 శాతం మార్కులతో ఉత్తీర్ణత సాదించాలని సూచించారు. ఈ సందర్భంగా విద్యార్థులకు యూనిఫామ్స్, నోట్ బుక్స్ విద్యార్థులకు పంపిణీ చేశారు. అనంతరం విద్యార్థులు ఏర్పాటుచేసిన టిఎల్ఎం స్టాల్స్ ను సందర్శించి ఆ సామాగ్రి తయారుచేసిన ఉపాధ్యాయులను, విద్యార్థులను ప్రశంసించారు. ఈ కార్యక్రమంలో జిల్లా విద్యాధికారి రేణుక దేవి మండల విద్యాధికారి బాబు సింగ్, పాఠశాల ప్రధానోపాధ్యాయులు శ్రీశైలం, ఎస్ ఎం సి చైర్మన్ విజయలక్ష్మి,వీరేశం రామ్ మస్తా, cmo రజనికుమారి, ఉపాధ్యాయ బృందం ఉపాధ్యాయులు విద్యార్థులు పాల్గొన్నారు.

# నిరుపేద ఆర్యవైశ్య కుటుంబాలకు ఉప్పల ట్రస్ట్ ఆధ్వర్యంలో గృహనిర్మాణం ప్రారంభం

కల్వకుర్తి,( విజన్ ఆంధ్ర ): జూన్ 16 : కల్వకుర్తి పట్టణానికి చెందిన ఇద్దరు నిరుపేద ఆర్యవైశ్య కుటుంబాలకు ఉప్పల చారిటబుల్ ట్రస్ట్ ఆధ్వర్యంలో ఉచితంగా గృహ నిర్మాణ కార్యక్రమం ప్రారంభమైంది. సోమవారం ఈ కార్యక్రమంలో ట్రస్ట్ చైర్మన్, బీఆర్ఎస్ పార్టీ రాష్ట్ర నాయకులు, మిషన్ భగీరథ మాజీ వైస్ చైర్మన్ ఉప్పల వెంకటేష్ భూమిపూజ నిర్వహించారు. ఈ కార్యక్రమంలో బీఆర్ఎస్ పార్టీ నాయకులు, కార్మిక సంఘం అధ్యక్షుడు సూర్యప్రకాశ్ రావు, పట్టణ అధ్యక్షుడు బావండ్ల మధు, మాజీ మున్సిపల్ చైర్మన్ శ్రీశైలం, తెలంగాణ జాగృతి పట్టణ అధ్యక్షుడు దారమోని గణేష్, భగత్ సింగ్, కనుక సత్యం, అల్లుడు కృష్ణ తదితరులు పాల్గొన్నారు. ఆర్యవైశ్య సంఘాల తరఫున మండల అధ్యక్షుడు గంధం కిరణ్ ప్రసాద్, పట్టణ అధ్యక్షుడు వాస శేఖర్, ప్రధాన కార్యదర్శి సంబు ముత్యాలు, జిల్లా యూత్ ప్రధాన కార్యదర్శి పూరి రమేష్, ఆర్గనైజింగ్ కార్యదర్శి కొండూరు కృష్ణయ్య, యువజన సంఘం అధ్యక్షుడు సంబు తరుణ్, కోశాధికారి గుండ్ల రేవంత్, సంఘ నాయకులు గందె రవి, బచ్చు మురళి, రాము తదితరులు హాజరయ్యారు. కాలనీవాసులు ఈ సహాయానికి కృతజ్ఞతలు తెలిపారు.

# పాఠశాలలు పునః ప్రారంభం

## – గుడుపల్లి గ్రామం గొర్రెంక నవీన్ ముదిరాజ్

వికారాబాద్ జిల్లా ప్రతినిధి జూన్ 16 ( విజన్ ఆంధ్ర ) : ( వికారాబాద్ జిల్లా ప్రతినిధి మాచన్నగారి గైబులు ముదిరాజ్ ) పాఠశాలలు పునః ప్రారంభమయ్యేను చదువుల పుప్పొడి వెదనుజల్ల విద్యార్థులందరు వినయంబుతో విద్య నభ్యసించ వలయు హర్షముగను గురువుల మాటలన్ మరువక పాటించి నిచ్చిన పనులను యిడుముయనక

చక్కగాజేయుచు శ్రద్ధతో జదువుము . కన్నవారల
ఖ్యాతి గగముకేగ
ఒజ్జ కోపంబు జూపినన్ నోర్చుకొనుము
బుధుడి యాగ్రహం బెప్పుడున్ బుద్ధికొరకు
మంచి చెడులన్ మనకు నేర్పు మాన్యుడతడు
నట్టి గురువుకు చేమోడి నంజలించు



# పేదలకు అండగా ఇందిరమ్మ ప్రభుత్వం

## మంత్రి పొంగులేటి శ్రీనివాస రెడ్డి

ఖమ్మం బ్యూరో, జూన్ -16 ( విజన్ ఆంధ్ర): పేదలకు అండగా ఇందిరమ్మ ప్రభుత్వం పాలన సాగిస్తుందని రాష్ట్ర రెవెన్యూ, హౌజింగ్, సమాచార పౌరసంబంధాల శాఖల మంత్రివర్యులు పొంగులేటి శ్రీనివాస రెడ్డి అన్నారు. సోమవారం మంత్రివర్యులు, జిల్లా కలెక్టర్ అనుదీప్ దురిశెట్టి తో కలిసి నేలకొండపల్లి మండలంలో పర్యటించి పలు రోడ్డు నిర్మాణ పనులకు శంకుస్థాపన చేసారు. గువ్వలగూడెం గ్రామం ఎస్సీ ప్రాంతంలో 30 లక్షలతో నిర్మించనున్న అంతర్గత సీసీ రోడ్ల నిర్మాణానికి శంకుస్థాపన చేసి, గ్రామంలోని రావెళ్ల భూలక్ష్మి నరేష్ దంపతులకు మంజూరైన ఇందిరమ్మ ఇంటి నిర్మాణానికి మంత్రి జిల్లా కలెక్టర్ తో కలిసి భూమి పూజ నిర్వహించి దంపతులకు కొత్తబట్టలు అందించారు. గ్రామంలో ఇంటి ముందు అడ్డంగా ఉన్న విద్యుత్ పోల్ తరలించాలని మంత్రి విద్యుత్ శాఖ అధికారులకు సూచించారు. అనంతరం కోరట్లగూడెం గ్రామంలో షుగర్ ఫ్యాక్టరీ రోడ్ నుండి పాత కోరట్లగూడెం వరకు 2 కోట్ల 50 లక్షలతో నిర్మించనున్న బి.టి. రోడ్డు నిర్మాణానికి, మోటాపురం గ్రామంలో మోటాపురం నుండి జీళ్లచెరువు ఆర్ అండ్ బి రోడ్డు వరకు 4 కోట్ల 40 లక్షలతో నిర్మించనున్న బి.టి. రోడ్డు నిర్మాణానికి మంత్రి శంకుస్థాపన చేశారు. కోరట్లగూడెం గ్రామంలో నిర్వహించిన కార్యక్రమంలో అశ్వరావుపేట ఎమ్మెల్యే ఆదినారాయణ పాల్గోన్నారు. ఈ సందర్భంగా లిమంత్రివర్యులు పొంగులేటి శ్రీనివాసరెడ్డి మాట్లాడుతూలి గువ్వలగూడెం గ్రామంలో అంతర్గత రోడ్ల నిర్మాణ పనులకు 75 లక్షల రూపాయలు, లింక్ రోడ్డు నిర్మాణ పనులకు 13.5 కోట్ల రూపాయలు, మొత్తం దాదాపు 14 కోట్ల 25 లక్షలు రూపాయలను వివిధ రూపాల్లో ప్రభుత్వం మంజూరు



చేసిందని అన్నారు. సీఎం రేవంత్ రెడ్డి నాయకత్వంలో మన ప్రభుత్వం పేదవాడి కన్నీరు తుడిచే విధంగా, పేదవాడికి అండగా, పేదవాడికి సహాయం చేసే విధంగా అనేక సంక్షేమ కార్యక్రమాలను ప్రభుత్వం తీసుకొని రావడం జరిగిందని అన్నారు. 200 యూనిట్లు ఉచిత విద్యుత్, 500 రూపాయలకే గ్యాస్, పేదోడికి జబ్బు చేస్తే 10 లక్షల రూపాయల వరకు మెరుగైన వైద్యం అందించేందుకు రాజీవ్ ఆరోగ్యశ్రీ కార్యక్రమం, ఆడబిడ్డలు ఎంత దూరం ప్రయాణం చేసినా ఉచితంగా బస్సులో ఒక్క రూపాయి చార్జీ లేకుండా ఉచిత బస్సుసౌకర్యం, ఆనాటి ప్రభుత్వం పది సంవత్సరాలలో 17 వేల కోట్ల రూపాయల రుణమాఫీ చేస్తే మన ఇందిరమ్మ ప్రభుత్వం 10 నెలల్లోనే 21 వేల కోట్ల రూపాయలు రుణమాఫీ చేసిందని అన్నారు. మన ప్రభుత్వం రైతులకు సన్న వడ్లకు మద్దతు ధరతో పాటు క్వింటాల్ కు 500 రూపాయలు బోనస్ అదనంగా అందిస్తున్నదని, ఉగాది నుండి పేదలకు సన్న రకం బియ్యం సరఫరా చేస్తున్నదని, గత పది సంవత్సరాల్లో కొత్త రేషన్ కార్డు గాని కొత్త పేర్లు రేషన్ కార్డులో చేర్చడం కానీ జరగలేదని, మన ఇందిరమ్మ ప్రభుత్వంలో మంజూరు చేసుకున్నామని అన్నారు. ఇందిరమ్మ ప్రభుత్వం అంటేనే ఇందిరమ్మ ఇల్లు, ఇందిరమ్మ ఇల్లు అంటేనే ఇందిరమ్మ ప్రభుత్వం అని, అటువంటిది మొదట విడత రాష్ట్ర వ్యాప్తంగా నాలుగున్నర లక్షల ఇళ్ళు 22 వేల 500 కోట్ల రూపాయలతో అద్భుతంగా ప్రతి నియోజక వర్గానికి 3 వేల 500 ఇల్లు ఇచ్చామని, గువ్వలగూడెంలో ఇందిరమ్మ ఇంటికి శంకుస్థాపన చేసుకుంటున్నామని అన్నారు. గ్రామాలలో ఇల్లు ఇవ్వాల్సిన అర్హులైన వాళ్ళు మిగిలి ఉన్నారని, వారికి ఇల్లు రాలేదని బాధపడాల్సిన అవసరం లేదని, రాబోయే మూడున్నర సంవత్సరాలలో నాలుగున్నర లక్షలతో కలిపి 20 లక్షల ఇందిరమ్మ ఇల్లు కట్టాలన్నదే మన ప్రభుత్వం యొక్క ఆలోచనని, అర్హులైన ప్రతి ఒక్కరికి తప్పనిసరిగా ఇందిరమ్మ ఇల్లు మంజూరు చేస్తామని అన్నారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ అనుదీప్ దురిశెట్టి మాట్లాడుతూలి ఖమ్మం కలెక్టర్ గా బాధ్యతలు తీసుకున్న తర్వాత మొదటి కార్యక్రమానికి హాజరు కావడం చాలా సంతోషంగా ఉందని అన్నారు. ప్రభుత్వ ఆదేశాల మేరకు ఖమ్మం జిల్లాను అభివృద్ధి లో మరింత ముందుకు తీసుకుని వెళ్తామని చెప్పారు. ఈ కార్యక్రమాల్లో రాష్ట్ర గిడ్డంగుల సంస్థ చైర్మన్ రాయల నాగేశ్వరరావు, ప్రజా ప్రతినిధులు, ఖమ్మం ఆర్డీఓ నరసింహా రావు, డివిజనల్ పంచాయతీ అధికారి రాంబాబు, పంచాయతీ రాజ్, ఆర్ అండ్ బి., విద్యుత్, సంబంధిత శాఖల అధికారులు, తదితరులు పాల్గొన్నారు.

## డాక్టర్ ఆరిఫ్ కు అవార్డు ప్రధానం



ఖమ్మం ఆర్సి జూన్ 16 (విజన్ ఆంధ్ర ): ఖమ్మం జిల్లా ప్రముఖ ఆర్థోపెడిక్ మరియు కీళ్ల వ్యాధి నిపుణులు డాక్టర్ ఆరిఫ్ కి సుమన్ టీవీ 2025 డాక్టర్ అవార్డ్స్ ఆధ్వర్యంలో ఆదివారం నాడు హైదరాబాద్ నోవా టెల్ హొటల్ లో జరిగిన అవార్డు ఫంక్షన్లో 11 సంవత్సరాల సేవకు గాను అవార్డు ప్రదానం చేయటం జరిగింది ఖమ్మం జిల్లా సింగరేణి హాస్పిటల్ లో తన వైద్య వృత్తిని ప్రారంభించి అక్కడ ఎంతోమంది సింగరేణి ఉద్యోగుల కు వైద్య సేవలు అందించి ఖమ్మం కు చెందిన ప్రముఖ హాస్పిటల్ లో పనిచేసే సొంతగా షిఫా హాస్పిటల్ స్థాపించి అంతర్జాతీయ స్థాయి పరిమాణాలతో కీళ్ల మార్పిడి వెన్నుముక సర్జరీస్ ఆర్థోస్కోపీ సర్జరీ లు మరియు కీళ్ల వ్యాధి నిపుణులుగా మంచి పేరు ప్రఖ్యాతి సంపాదించారు వారి సతీమణి డాక్టర్ అస్మా స్త్రీ మరియు ప్రసూతి వైద్య నిపుణురాలు నార్మల్ డెలివరీ మరియు సంతాన సమస్యల నిపుణురాలు.

## అంబరాన్నంటిన బట్టి విక్రమార్క జన్మదిన వేడుకలు



కారేపల్లి, జూన్ 16 (విజన్ ఆంధ్ర) : తెలంగాణ ఉప ముఖ్యమంత్రి బట్టి విక్రమార్క మల్లు పుట్టిన రోజు వేడుకలను కారేపల్లి మండల పరిధిలోని ఉసిరికాయలపల్లిలో ఆదివారం ఘనంగా నిర్వహించారు. ఉసిరికాయల పల్లి గ్రామంలోని కోట మైసమ్మ ఆలయ ప్రాంగణంలో కాంగ్రెస్ నాయకులు ఆధ్వర్యంలో కేక్ కట్ చేసి శుభాకాంక్షలు తెలిపారు. ఈ వేడుకలకు కాంగ్రెస్ పార్టీ కార్యకర్తలు అభిమానులు మహిళలు అధిక సంఖ్యలో హాజరయ్యారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర మహిళా నాయకురాలు పగడాల మంజుల మాట్లాడుతూ..ఉప ముఖ్యమంత్రి బట్టి నిండు నూరేళ్లు ఆయురారోగ్యాలతో వర్ధిల్లాలని,ప్రజా సేవలో మరింత ఉన్నత శిఖరాలు అధిరోహించాలని మనసారా కోరుకుంటున్నామన్నారు. ఉపముఖ్యమంత్రి పుట్టినరోజు వేడుకలను వాడ వాడలా పండగలా జరుపుకోవడం ఆయన మంచితనానికి నిదర్శనమని కొనియాడారు. ఈ కార్యక్రమంలో కిసాన్ కాంగ్రెస్ నాయకులు దాసరి ఐలయ్య, మాజీ,గడ్డం వెంకటేశ్వర్లు,బోడ రవి,రాచ బండి నాగేశ్వరరావు,పచ్చిపాల తిరుపతయ్య,కాంగ్రెస్ పార్టీ నాయకురాలు హేమలత,బాలాజీ, రెడ్డబోయిన గోపి యాదవ్,వెంకన్న,గొల్ల మండల రాములు,రెడ్డబోయిన సైదులు యాదవ్,పోతురాజు నాగార్జున,ఐలయ్య, రాములు,భాగ్యమ్మ,ధనమ్మ తదితరులు పాల్గొన్నారు.

## సురేష్ ను పరామర్శించిన ముదిరాజులు



ఆర్మూర్ జూన్16:( విజన్ ఆంధ్ర ) : ఆర్మూర్, మోర్తాడ్ మండల కేంద్రంలో ముదిరాజ్ రొయ్యల సురేష్ పై గురువారం రాత్రి అకారణంగా ఒక వర్గానికి చెందిన అతి కిరాతకంగా దాడి చేయడంతో తీవ్రంగా గాయపడిన సురేష్ ను ఆదివారం ముదిరాజ్ మహాసభ నిజామాబాద్ అధ్యక్షుడు మందుల బాలు, కార్యదర్శి మందుల పోశెట్టి, సైదు రమేష్, మిత్రులు ఆకుల శ్రీనివాస్, లింగం లు ఆదివారం సురేష్ చికిత్స పొందుతున్న ఆసుపత్రికి వెళ్లి పరామర్శించి, అండగా మేమున్నామని భరోసా కల్పించి, ఆయన కుటుంబ సభ్యులకు మనో ధైర్యాన్ని ఇచ్చారు.

## నీట్ - 2025 ఎంట్రన్స్ ఫలితాలలో 'షైన్' విద్యార్థుల విజయకేతనం



హనుమకొండ జిల్లా ప్రతినిధి జూన్ 16 ( విజన్ ఆంధ్ర ): నీట్-2025 ఎంట్రన్స్ ఫలితాలలో షైన్ జూనియర్ కళాశాల విద్యార్థులు కార్పోరేట్ విద్యాసంస్థలకు సమానంగా ఫలితాలు సాధించినట్లు షైన్ విద్యాసంస్థల చైర్మన్ మూగుల కుమార్ యాదవ్ తెలిపారు. శనివారం విడుదలైన నీట్ ఎంట్రెన్స్ ఫలితాలను పురస్కరించుకొని హనుమకొండలోని షైన్ కళాశాలలో షైన్ విద్యాసంస్థల డైరెక్టర్లు మూగుల రమ, ముగుల రమేశ్ యాదవ్ లతో కలిసి అభినందన కార్యక్రమాన్ని ఏర్పాటు చేశారు. ఈ సందర్భంగా మూగుల కుమార్ యాదవ్ మాట్లాడుతూ, షైన్ విద్యాసంస్థలు మొదటి నుండి నీట్, జేఈఈ మెయిన్స్ మరియు అడ్వాన్సులో అత్యుత్తమ శిక్షణను అందిస్తున్నామన్నారు. జాతీయస్థాయిలో జి. కీర్తన - 498, కె. సహస్ర - 497 మార్కులు సాధించడం సంతోషంగా ఉందన్నారు. అలాగే డి. ఇందు- 437, టి. వెంకటశివాని-427, కె. శరణ్య -376, టి.హాసిని-328 మార్కులు సాధించినట్లు తెలిపారు. వీరితోపాటు 15 మంది విద్యార్థులు 300 మార్కులకు పైగా సాధించి విజయభేరి మోగించినట్లు తెలిపారు. ఉత్తమ మార్కులు సాధించిన విద్యార్థులను కుమార్ యాదవ్ యాజమాన్యం అభినందించారు. ఈ కార్యక్రమములో షైన్ జూనియర్ కళాశాలల ప్రిన్సిపాల్స్ మారబోయిన రాజు గౌడ్, శ్రీనివాస్ గౌడ్, ప్రశాంత్, అధ్యాపక బృందం, విద్యార్థినీ విద్యార్థులు, విద్యార్థుల తల్లిదండ్రులు పాల్గొన్నారు.

## నూతన మెడికల్ ప్రారంభించిన వినయ్ కుమార్ రెడ్డి



ఆర్మూర్ జూన్16 (విజన్ ఆంధ్ర ): ఆర్మూర్ పట్టణం మామిడిపల్లి చౌరస్థ దగ్గర బొమ్మెన అశోక్ నూతన మెడికేర్ ఫార్మసీ మరియు జెనరల్ స్టోర్, ని ప్రారంబించిన ఆర్మూర్ నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ ఇంచార్జ్ ప్రొద్దుటూరి వినయ్ కుమార్ రెడ్డి . ఈ ప్రారంభోత్సవ కార్యక్రమంలో ఆర్మూర్ మార్కెట్ కమిటీ చైర్మన్ సాయి బాబా గౌడ్ , డీసీసీబీ డైరెక్టర్ వాసు ,ఆర్మూర్ మాజి మున్సిపల్ చైర్మన్ పండిత్ పవన్ ,తల్వేద మాజి సర్పంచ్ సాయినాథ్ గౌడ్ ,మార్కెట్ కమిటీ డైరెక్టర్ శేఖర్ రెడ్డి ,సిద్ధుల గుట్ట మెంబెర్ జిమ్మీ రవి ,మాజి కౌన్సిలర్ శాల ప్రసాద్ ,ఆర్మూర్ పట్టణ కాంగ్రెస్ పార్టీ నాయకులు అజ్జు ,ఫాయిమ్ ,మల్లయ్య, , శ్రావణ్ , మట్టెల ప్రవీణ్ ,నట్ రాజ్ తదితరులు పాల్గొన్నారు.

## 40 మంది దాడి చేస్తే ఆరుగురిపై కేసు చేస్తావా

**గ్రామస్తులు ర్యాలీ తీస్తే కేసులు పెడతాను అంటావా.**
**శాంతియుతంగా ర్యాలీ తీస్తే తప్పేంటి.**
**పదివేల మందిని తీసుకొచ్చి ర్యాలీ తీస్తా ఏం చేస్తావ్.**
**గాయపడ్డ సురేష్ ను పరామర్శించిన ఎమ్మెల్యే రాకేష్ రెడ్డి.**

ఆర్మూర్ జూన్16:( విజన్ ఆంధ్ర ): ఆర్మూర్ డివిజన్ మోర్తాడ్ మండల కేంద్రంలో గురువారం రొయ్యల సురేష్ పై 40 మంది దాడి చేసిన ఘటనలో గాయపడ్డ రొయ్యల సురేష్ ను ఆదివారం ఆర్మూర్ ఎమ్మెల్యే పైడి రాకేష్ రెడ్డి పరామర్శించారు. దాడి జరిగిన వివరాలను బాధితుడు సురేష్, భార్య సౌమ్యను అడిగి తెలుసుకున్నారు. 40 మంది కొట్టారని బాధితుడు సురేష్ ఎమ్మెల్యేకు వివరించారు. అనంతరం మోర్తాడ్ ఎస్సై తో ఎమ్మెల్యే ఫోన్లో మాట్లాడుతూ 40 మంది దాడి చేస్తే ఆరుగురు పై మాత్రమే ఎలా చేశావు, మిగతా వారిపై కేసులు ఎందుకు పెట్టలేదు. సురేష్ కు మద్దతుగా గ్రామస్తులు భరోసా ర్యాలీ తీస్తామంటే కేసులు పెడతానని బెదిరించావట, శాంతియుతంగా ర్యాలీ తీస్తే తప్పేంటి, హిందువులు ఇలాగే తన్నులు తింటూ ఉండాల్నా, పదివేల మందిని తీసుకొచ్చి ర్యాలీ తీస్తా ఏం చేస్తావ్, ఈ దేశంలో హిందువులు బతికే



స్వేచ్ఛ లేదా, హిందువుల మనోభావాలను దెబ్బతీసే విధంగా ప్రవర్తిస్తున్నావు, నీపై డిజిపి కి ఫిర్యాదు చేస్తానని ఎమ్మెల్యే రాకేష్ రెడ్డి హెచ్చరించారు.

-ఎమ్మెల్యే మాటలను రికార్డింగ్ చేసిన ఎస్సై.

మోర్తాడ్ ఎస్సైతో ఫోనులో మాట్లాడిన మాటలను రికార్డు చేస్తున్నట్టు ఫోను చెప్పగానే, రికార్డు చెయ్యి నేనేమీ తప్పుగా మాట్లాడడం లేదు. నేను సీ పీ తో మాట్లాడతా, నీపై యాక్షన్ తీసుకునే విధంగా చేస్తానని ఎమ్మెల్యే రాకేష్ రెడ్డి ఎస్సైతో అన్నారు.

## వై.యస్.ఆర్.సి.పి జిల్లా యువజన విభాగ కమిటీ కార్యనిర్వహక సభ్యులు గా చల్లా సునీల్ కుమార్




వేముల, జూన్ 16 (విజన్ ఆంధ్ర)కడప జిల్లా వై.యస్.ఆర్.సి.పి జిల్లా యువజన విభాగ కమిటీ కార్యనిర్వహక సభ్యులు గా వేముల మండలం బచ్చయ్యగారిపల్లి కి చెందిన వేముల మండలం ఎంపీపీ చల్లా గంగాదేవి వెంకట నారాయణ కుమారుడు చల్లా సునీల్ కుమార్ ను మాజీ ముఖ్యమంత్రి,వై.యస్.ఆర్.సి.పి అధ్యక్షులు వైఎస్ జగన్ మోహన్ రెడ్డి ఆదేశాలమేరకు,కడప పార్లమెంట్ సభ్యులు వైఎస్ అవినాష్ రెడ్డి ఆశీస్సులతో నియమించినట్లు పార్టీ కేంద్ర కార్యాలయం నుంచి ఒక ప్రకటనలో తెలిపారు. ఈ సందర్బంగ,వై.యస్.ఆర్.సి.పి జిల్లా యువజన విభాగ కమిటీ కార్యనిర్వహక సభ్యులు గా నియమితులు అయిన చల్లా సునీల్ కుమార్ మాట్లాడుతూ నాపై నమ్మకం తో నన్ను వై.యస్.ఆర్.సి.పి జిల్లా యువజన విభాగ కమిటీ కార్యనిర్వహక సభ్యులు గా నియమించిన మాజీ ముఖ్యమంత్రి,వై.యస్.ఆర్.సి.పి అధ్యక్షులు వైఎస్ జగన్ మోహన్ రెడ్డికి కడప పార్లమెంట్ సభ్యులు వైఎస్ అవినాష్ రెడ్డి కి,కడప జిల్లా పార్టీ అధ్యక్షులు రవీంద్రనాథ్ రెడ్డి కి,వేముల మండల కన్వీనర్, నాగేళ్ళ సాంబశివారెడ్డి కి,వేముల జడ్పీటీసీ కోకటం వెంకట బయపు రెడ్డి,యువజన విభాగం జిల్లా అధ్యక్షుడు ఆదిత్య రెడ్డి కి హృదయపూర్వక ధన్యవాదాలు తెలుపుతూ,పార్టీ బలోపేతం కోసం కృషి చేస్తానని,రాబోయే 2029 ఎన్నికల్లో పార్టీ విజయమే లక్ష్యంగా పని చేసి వైఎస్ జగన్ మోహన్ రెడ్డి నీ మరోసారి ముఖ్యమంత్రి గా చేసుకునేలా కృషిచేస్తామని అన్నారు.

## ఈనెల 17న భూపాలపల్లికి రానున్న డిప్యూటీ సీఎం భట్టి విక్రమార్క

### పర్యటనను విజయవంతం చేయాలని ఎమ్మెల్యే గండ్ర సత్యనారాయణ రావు పిలుపు..


భూపాలపల్లి జిల్లా 16 జూన్ (విజన్ ఆంధ్ర): ఈనెల 17 మంగళవారం భూపాలపల్లి నియోజకవర్గంలో ఉప ముఖ్యమంత్రి మల్లు భట్టి విక్రమార్క పర్యటించనున్నారని, పర్యటనను విజయవంతం చేయాలని భూపాలపల్లి ఎమ్మెల్యే గండ్ర సత్యనారాయణ రావు పిలుపునిచ్చారు. ఎమ్మెల్యే క్యాంప్ కార్యాలయంలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఎమ్మెల్యే మాట్లాడారు. మంగళవారం రోజున ఉదయం పది గంటలకు నియోజకవర్గంలోని కొత్తపల్లిగోరి మండలం చెన్నాపూర్ గ్రామ శివారులో రూ.2 కోట్లతో వ్యయంతో నూతనంగా నిర్మించిన 33/11 కేవీ విద్యుత్ ఉపకేంద్రాన్ని ఉప ముఖ్యమంత్రి మల్లు భట్టి విక్రమార్క ముఖ్య అతిథిగా హాజరై ప్రారంభించనున్నట్లు ఎమ్మెల్యే తెలిపారు. అనంతరం మంజూరునగర్ 8 ఇంక్లైన్ రోడ్డులో చర్చి ఎదురుగా ఉన్నటువంటి మైదానంలో మంజూరునగర్(భూపాలపల్లి), ధర్మరావుపేట (గణపురం మండలం), నవాబుపేట(చిట్యాల మండలం) గ్రామాలల్లో నూతనంగా నిర్మించనున్న 33/11 కేవీ విద్యుత్ ఉపకేంద్రాల నిర్మాణ పనులకు శంకుస్థాపనలు చేయనున్నట్లు తెలిపారు. అనంతరం అక్కడ ఏర్పాటు చేసిన బహిరంగ సభలో పాల్గొంటారని తెలిపారు. అనంతరం గణపురం మండలం చెల్పూర్ గ్రామంలోని జెన్కో లో సింగరేణి మరియు జెన్కో అధికారులతో వేరువేరుగా నిర్వహించే సమీక్షా సమావేశంలో పాల్గొంటారని తెలిపారు. మొరంచపల్లి



గ్రామం నుండి మంజూరునగర్ లోని సభావేదిక వరకు పెద్ద ఎత్తున ద్విచక్ర వాహనాల ర్యాలీ ఉంటుందని, ఈ ర్యాలీలో నియోజకవర్గంలోని కాంగ్రెస్ శ్రేణులు పెద్ద సంఖ్యలో పాల్గొని విజయవంతం చేయాలని ఎమ్మెల్యే కోరారు. మంజూరునగర్ లోని సభాస్థలాన్ని పరిశీలించిన ఎమ్మెల్యే. క్యాంపు కార్యాలయంలో విలేకరుల సమావేశం అనంతరం మంజూరునగర్ లోని సభా ప్రాంగాణాన్ని ఎమ్మెల్యే గండ్ర సత్యనారాయణ రావు సింగరేణి, జెన్కో, పోలీసు, ఇతర శాఖల అధికారులతో కలిసి పరిశీలించారు. ఈ కార్యక్రమంలో తిప్పల రాజేందర్, అప్ప కిషన్ మాజీ కౌన్సిలర్ శ్రీనువాస్, పలువురు కాంగ్రెస్ నేతలు, కార్యకర్తలు ఉన్నారు.

## గణేష్ రెడ్డిపై చర్యలు తీసుకోవాలని కలెక్టరేట్ ఎదుట ధర్నా

కడప, జూన్ 16 (విజన్ ఆంధ్ర) ప్రొద్దుటూరు పట్టణానికి సమీపం చౌదూరు లో గల పూజ ఇంటర్నేషనల్ స్కూల్ కు డిన్ అని చెప్పుకుంటున్న గణేష్ రెడ్డిపై చర్యలు తీసుకోవాలని సోమవారం ఉదయం విద్యార్థి, యువజన ,ప్రజాసంఘాల ఆధ్వర్యంలో కలెక్టరేట్ ఎదుట ధర్నా కార్యక్రమం చేపట్టి అనంతరం జాయింట్ కలెక్టర్ అతిథి సింగ్ కు వినతి పత్రం ఇవ్వడం జరిగింది ఈ



సందర్భంగా ధర్నా కార్యక్రమాన్ని ఉద్దేశించి రాయలసీమ పరిరక్షణ సంఘం రాష్ట్ర అధ్యక్షుడు ములపాకు ప్రతాపరెడ్డి మాట్లాడుతూ పేద, అనాథ, ఎయిడ్స్ పేషంట్లు, విద్యార్థుల కోసం ఎంతో ఉన్నత ఆశయంతో రాజారెడ్డి డాడీ హోమ్, మరియు పూజా ఇంటర్నేషనల్ స్కూల్ స్థాపించారని అందులో పలువురు విద్యార్థులు అనాథలు ఉన్నత చదువులు భవిష్యత్తుకు తోడ్పడ్డారని అనంతరం రాజారెడ్డి హత్య అనంతరం స్కూల్ డీన్ అని చెప్పుకుంటు గణేష్ రెడ్డి పలు అసాంఘిక కార్యక్రలాపాలలో భాగస్వామి అయినందువలన అతనిపైన రాష్ట్ర వ్యాప్తంగా పలు కేసులు నమోదయి ఉన్నాయని ప్రొద్దుటూరు రూరల్ పోలీస్ స్టేషన్ పరిధిలో రెండు కేసులు నమోదయి ఉన్నాయని, అదేవిధంగా నిరుద్యోగులకు ఉద్యోగాలు ఇప్పిస్తానని మోసగించడంతో ఇతని పైన అనేక ఫిర్యాదులు ఉన్నాయని అన్నారు గణేష్ రెడ్డి పూజ స్కూల్ నందు తిష్ట వేసి ఇక్కడే ఉంటూ స్కూల్ యొక్క ప్రతిష్టను దెబ్బతీస్తూ స్కూలుకు సంబంధించిన ఆస్తులను సబ్జా చేయడానికి ప్రయత్నిస్తున్నాడని ఎవరైనా ప్రశ్నిస్తే స్కూలు ఆవరణంలోనే వారి పైన దాడి చేయడానికి ప్రయత్నం చేస్తున్నాడని వీటన్నిటి పైన సోమవారం ఉదయం జిల్లా జాయింట్ కలెక్టర్ అతిథి సింగ్ కు వివరించి గణేష్ రెడ్డి పైన తగు చర్యలు తీసుకోవాలని కోరమన్నారు అదేవిధంగా రాష్ట్ర ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు, ఉప ముఖ్యమంత్రి పవన్ కళ్యాణ్, ను కలిసి వారికి కూడా ఫిర్యాదు చేస్తామని తెలిపారు

## జిల్లా అభివృద్ధిలో అందరి భాగస్వామ్యం అవసరం జిల్లా కలెక్టర్ అభిలాష అభినవ్

నిర్మల్ జూన్ 16 (విజన్ ఆంధ్ర జిల్లా ప్రతినిధి): నిర్మల్ జిల్లా కలెక్టరుగా అభిలాష అభినవ్ ఏడాది పూర్తి చేసుకున్న సందర్భంగా సోమవారం కలెక్టర్ సమావేశ మందిరంలో జిల్లా అధికారుల సంక్షేమ సంఘం ఆధ్వర్యంలో కలెక్టర్ కు శుభాకాంక్షలు తెలిపారు.

అనంతరం అధికారుల సమక్షంలో కలెక్టర్ కేక్ కట్ చేశారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ, జిల్లా అభివృద్ధిలో ప్రతి ఒక్కరు భాగస్వాములవ్వాలన్నారు. ప్రజలకు ప్రభావవంతమైన సేవలందించడమే మన లక్ష్యంగా ఉండాలని కలెక్టర్ పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో అదనపు కలెక్టర్ లు ఫైజాన్ అహ్మద్, కిషోర్ కుమార్, వివిధ శాఖల జిల్లా అధికారులు, తదితరులు పాల్గొన్నారు.

# అర్జీలు త్వరితగతిన పరిష్కరించాలి... జిల్లా కలెక్టర్ అనుదీప్



ఖమ్మం బ్యూరో , జూన్ -16 ( విజన్ ఆంధ్ర ): ప్రజావాణిలో వచ్చిన అర్జీలను త్వరితగతిన పరిష్కరించాలని జిల్లా కలెక్టర్ అనుదీప్ దురిశెట్టి జిల్లా అధికారులను ఆదేశించారు. సోమవారం కలెక్టరేట్ సమావేశ మందిరంలో నిర్వహించిన ప్రజావాణి కార్యక్రమంలో జిల్లా కలెక్టర్, అదనపు కలెక్టర్ లు డాక్టర్ పి. శ్రీజ, పి. శ్రీనివాస్ రెడ్డి లతో కలిసి అర్జీలను స్వీకరించారు. జిల్లా కలెక్టర్ అనుదీప్ దురిశెట్టి మాట్లాడుతూ ప్రజావాణి కార్యక్రమంలో వచ్చే దరఖాస్తుల పరిష్కారానికి కృషి చేయాలని, నిబంధనల ప్రకారం మనం ఏదైనా దరఖాస్తు పరిష్కారం చేయలేని సమయంలో కారణాలు తెలియజేస్తూ స్పష్టమైన సమాధానం ఇవ్వాలని అన్నారు. ప్రజావాణి దరఖాస్తులను జిల్లా అధికారులు పక్కాగా ట్రాక్ చేయాలని, మండలాల పరిధి నుంచి వచ్చే సమాధానాలు ఎలా ఉంటున్నాయో క్రాస్ చెక్ చేసుకోవాలని అన్నారు. అర్హులైన ప్రతి ఒక్కరి సమస్య పరిష్కారం కావాలని అన్నారు. ట్విట్టర్, సామాజిక మాధ్యమాల ద్వారా వచ్చే ఫిర్యాదులను కూడా సత్వరమే పరిష్కరించాలని అన్నారు. ప్రజావాణి దరఖాస్తులను ఆన్ లైన్ చేస్తూ ట్రాక్ చేయాలని, ప్రజావాణి కార్యక్రమానికి జిల్లా అధికారులు తప్పని సరిగా హాజరు కావాలని, అత్యవసర పరిస్థితుల్లో రాలేని పక్షంలో ముందస్తు అనుమతి తీసుకోవాలని కలెక్టర్ సూచించారు. ప్రతి సోమవారం నాడు ప్రజావాణి తర్వాత వివిధ శాఖల అధికారులు సమన్వయంతో సమస్యలు త్వరగా పరిష్కరించేందుకు చర్యలు తీసుకోవాలని అన్నారు. ఖమ్మం జిల్లాలో చాలా మంచి స్టాఫ్ ఉందని, భవిష్యత్తులో మంచి పని తీరు కొనసాగించాలని అన్నారు. వేంసూర్ మండలం బీరపల్లి గ్రామ ప్రజలు తమ గ్రామంలో ప్రభుత్వ స్థలంలో ఎటువంటి అనుమతులు లేకుండా అక్రమ నిర్మాణం జరుగుతుందని, వాటిని వెంటనే నిలిపివేసి ప్రభుత్వ భూమిని కాపాడాలని కోరుతూ దరఖాస్తు చేసుకోగా, వేంసూరు మండలం తహసిల్దార్ కు రాస్తూ అవసరమైన చర్యలు తీసుకొని రిపోర్ట్ సమర్పించాలని కలెక్టర్ ఆదేశించారు. ఖమ్మం నగరం శ్రీరామ్ హిల్స్ ప్రాంతానికి చెందిన వనమా ఉషారాణి ధంసలాపురం గ్రామ పరిధిలోని సర్వే నెంబర్ 194 లో 2 ఎకరాల వ్యవసాయ భూమి 2008 లో రిజిస్ట్రేషన్ చేసుకున్నానని, ఆ భూమిని ఇతరులు ఆక్రమించారని, భూ భారతి చట్టం ప్రకారం ఆ పట్టా పాస్ పుస్తకం రద్దు చేసి తన పేరున పట్టా పాస్ పుస్తకం మంజూరు చేయాలని కోరుతూ దరఖాస్తు చేసుకోగా, ఖమ్మం అర్బన్ తహసిల్దార్ కు రాస్తూ అవసరమైన చర్యలు నిబంధనల ప్రకారం తీసుకోవాలని కలెక్టర్ సూచించారు. ఖమ్మం నగరం బొక్కల గడ్డ 47వ డివిజన్ కు చెందిన చాట్ల సునీత తాను 15 సంవత్సరాలుగా కిరాయి ఇండ్లలో ఉంటున్నానని తనకు డబుల్ బెడ్ రూమ్ ఇళ్లు ఇప్పించాలని కోరుతూ దరఖాస్తు చేసుకోగా, మున్సిపల్ కమీషనర్ కు రాస్తూ నిబంధనల ప్రకారం అవసరమైన చర్యలు తీసుకోవాలని కలెక్టర్ తెలిపారు. వేంసూర్ మండలం కందుకూరు గ్రామానికి చెందిన ప్రొద్దుటూరు నాగేశ్వర రావు తమ పంట పొలాలకు రామన్న చెరువు అలుగు నీటినీ మళ్ళింపు చేసి నష్టం చేస్తున్నారని, నష్టం కలిగిస్తున్న వారిపై చర్యలు తీసుకోవాలని కోరుతూ దరఖాస్తు చేసుకోగా, తహసిల్దార్ కు రాస్తూ అవసరమైన చర్యలు తీసుకోవాలని కలెక్టర్ సూచించారు. ఈ ప్రజావాణి కార్యక్రమంలో డిఆర్వో ఏ. పద్మశ్రీ, జెడ్పీ సిఈఓ దీక్షా రైనా, డిఆర్డీవో సన్యాసయ్య, జిల్లా అధికారులు, తదితరులు పాల్గొన్నారు.

## రెవెన్యూ సదస్సులను రైతులు సద్వినియోగం చేసుకోవాలని జిల్లా కలెక్టర్ విజయేందిర బోయి



మహబూబ్ నగర్ (విజన్ ఆంధ్ర) :భూ సమస్యలను పరిష్కరించేందుకు రాష్ట్ర ప్రభుత్వం నిర్వహిస్తున్న రెవెన్యూ సదస్సులను రైతులు సద్వినియోగం చేసుకోవాలని జిల్లా కలెక్టర్ విజయేందిర బోయి కోరారు. రెవెన్యూ సదస్సుల లో భాగంగా సోమవారం ఆమె జడ్చర్ల మండలం, పోలేపల్లి గ్రామంలో నిర్వహించిన రెవెన్యూ సదస్సుకు హాజరయ్యారు. జిల్లా కలెక్టర్ రైతులతో ముఖాముఖి మాట్లాడుతూ వారికున్న భూ సమస్యలను అడిగి తెలుసుకున్నారు. ఏవైనా భూ సమస్యలు ఉన్నట్లయితే రైతులు రెవెన్యూ సదస్సులో దరఖాస్తు చేసుకోవాలని కోరారు .భూ సమస్యల పరిష్కారంలో భాగంగా చట్టప్రకారం వెసులుబాటు ఉంటే రైతులకు మేలు చేసేందుకు కృషి చేస్తామని ఈ సందర్భంగా కలెక్టర్ తెలిపారు. రెవెన్యూ సదస్సులో భూములకు సంబంధించి అన్ని రకాల సమస్యలను పరిష్కరించడం జరుగుతుందని, అందువల్ల వీటిని సద్వినియోగం చేసుకోవాలని ఆమె పునరుద్ఘాటించారు. ఈ కార్యక్రమం లో తహశీల్దార్, రెవెన్యూ సిబ్బంది పాల్గొన్నారు.

## మంత్రి గడ్డం వివేక్ నీ కలిసిన మాలమహానాడు నాయకులు

సత్తుపల్లి జూన్ 16 (విజన్ ఆంధ్ర) : చెన్నూరు శాసనసభ్యులు గడ్డం వివేక్ వెంకటస్వామి తెలంగాణ రాష్ట్ర కార్మిక మరియు మైనింగ్ శాఖామాత్యులు గా భాధ్యతలు చేపట్టిన సందర్భంగా సత్తుపల్లి పట్టణ మాల మహానాడు బృందం హైదరాబాద్ లోని మంత్రి నివాసంలో కలిసి పుష్ప గుచ్చం అందించి శుభాకాంక్షలు తెలిపారు. ఈ కార్యక్రమంలో పిల్లి సురేష్, బి వి రామారావు,కోపల్లి రత్తయ్య,డాక్టర్ సురేష్ రామాల , పిల్లి వెంకటేశ్వర్లు,కటుకూరి కృష్ణ, పప్పుల లక్ష్మీ నారాయణ, కందుల గురవయ్య,రామకృష్ణ,బల్లెం చిరంజీవి తదితరులు పాల్గొన్నారు.

## కలెక్టరేట్ కార్యలయ ఆవరణలో మొక్కను నాటిన కలెక్టర్



కామారెడ్డి జిల్లా ప్రతినిధి జూన్ 15(విజన్ఆంధ్ర): కామారెడ్డి జిల్లా కలెక్టర్ ఆశిష్ సంగ్వాన్ నేటితో కామారెడ్డి జిల్లాలో బాధ్యతలు చెప్పటి ఒక సంవత్సరం పూర్తి అయిన శుభ సందర్భంగా కలెక్టరేట్ కార్యలయ ఆవరణలో మొక్కను నాటడం జరిగింది.ఈ కార్యక్రమంలో అదనపు కలెక్టర్లు విక్టర్, చందర్, జిల్లా అధికారులు, తదితరులు పాల్గొన్నారు.

## అయ్యప్ప కాలనీ డ్రైనేజ్ సమస్య పరిష్కరిస్తా ఎమ్మెల్యే దేవి రెడ్డి సుధీర్ రెడ్డి..



ఎల్బీనగర్ (విజన్ ఆంధ్ర )జూన్ 16 :నాగోల్ డివిజన్ పరిధి అయ్యప్ప కాలనీలో ఎమ్మెల్యే సుధీర్ రెడ్డి పర్యటించారు. కాలనీవాసులు డ్రైనేజీ మరియు రోడ్ల సమస్యలను ఎమ్మెల్యేకు వివరించారు.అనంతరం సుధీర్ రెడ్డి మాట్లాడుతూ గతంలో పై నుండి వచ్చే వరదనీటి కోసం కాలనీ గుండా బాక్స్ డ్రైన్స్ వేయడంతో కాలనీ మునిగిపోయే ప్రమాదం తప్పిందని అన్నారు. రెండు,మూడు రోజుల్లో అధికారులతో కలిసి,నూతన డ్రైన్స్ నిర్మాణం జరిగేలా చూస్తానని హామీ ఇచ్చారు.డ్రైన్స్ పనులు పూర్తి అయ్యాక నూతన రోడ్ల నిర్మాణం చేపడుతామని తెలిపారు. ఈ కార్యక్రమంలో డివిజన్ భారస పార్టీ అధ్యక్షులు తూర్పాటి.చిరంజీవి, కాలనీవాసులు నర్సింహాచారి,సతీష్ తదితరులు పాల్గొన్నారు.

## కామారెడ్డి పట్టణ కేంద్రంలో నారాయణ పాఠశాల ఏర్పాటు



నిజామాబాద్ జూన్ 16 ( విజన్ ఆంధ్ర) నిజామాబాద్ పట్టణ కేంద్రంలో నారాయణ విద్యాసంస్థల నూతన పాఠశాల సోమవారం రోజు ఘనంగా ప్రారంభించారు. అనంతరం విద్యార్థుల తల్లిదండ్రులు మాట్లాడుతూ , కామారెడ్డి పట్టణ కేంద్రంలో నారాయణ పాఠశాల నెలకొల్పడం సంతోషంగా ఉందని హర్షం వ్యక్తం చేశారు. ప్రిన్సిపాల్ మాట్లాడుతూ, దూర ప్రాంతాలకు వెళ్లకుండా ఇక్కడికి రావడం అదృష్టం అని కామారెడ్డి పట్టణ ప్రజలు ఇట్టి అవకాశాన్ని సద్వినియోగపరుచుకోవాలని కోరారు. ఈ కార్యక్రమంలో నారాయణ పాఠశాల జిఎం గోపాల్ రెడ్డి, డీజీఎం వెంకటరమణారెడ్డి, ఏజీఎం శివాజీ ,ప్రిన్సిపాల్ జి కిషోర్,అకాడమిక్ డీన్ ఎండి ఇంతియాజ్, కే నరేష్, అజీమా, కల్పన, రవితేజ, ఆర్ట్స్ అండ్ క్రాఫ్ట్ పరశురాం గౌడ్,ఏఓ సురేష్ ఉపాధ్యాయ బృందం పాల్గొన్నారు.

## ప్రజావాణికి 123 ఫిర్యాదులు

### అర్జీలను సత్వరమే పరిష్కరించాలి : కలెక్టర్



నిజామాబాద్, జూన్ 16 ( విజన్ ఆంధ్ర): ప్రజావాణి కార్యక్రమానికి ప్రాధాన్యతనిస్తూ ఫిర్యాదులను సత్వరమే పరిష్కరించాలని కలెక్టర్ టి.వినయ్ కృష్ణారెడ్డి అధికారులకు సూచించారు. సమీకృత జిల్లా కార్యాలయాల సముదాయ సమావేశ మందిరంలో సోమవారం నిర్వహించిన ప్రజావాణి కార్యక్రమానికి 123 ఫిర్యాదులు అందాయి. జిల్లాలోని వివిధ ప్రాంతాల నుండి వచ్చిన ఫిర్యాదుదారులు తమ సమస్యలను కలెక్టర్ తో పాటు అదనపు కలెక్టర్లు అంకిత్, కిరణ్ కుమార్, జెడ్పీ సీఈఓ సాయాగౌడ్, డీపీఓ శ్రీనివాస్, ఏసీపీ శ్రీనివాస్ లకు అర్జీలు సమర్పించారు. కాగా, ఫిర్యాదులను పెండింగ్ లో పెట్టకుండా ఎప్పటికప్పుడు పరిశీలన జరుపుతూ, సమస్యలను సత్వరమే పరిష్కరించాలని కలెక్టర్ అధికారులను ఆదేశించారు. ఈ కార్యక్రమంలో వివిధ శాఖల అధికారులు పాల్గొన్నారు.

అంతర్జాతీయ యోగా దినోత్సవం పోస్టర్లు ఆవిష్కరణ


11వ అంతర్జాతీయ యోగా దినోత్సవాన్ని పురస్కరించుకుని రూపొందించిన గోడ ప్రతులు, కరపత్రాలను కలెక్టర్ టి. వినయ్ కృష్ణారెడ్డి సోమవారం ఆవిష్కరించారు. ఈ నెల 21న ఉదయం 6.55 గంటల నుండి 8.30 గంటల వరకు జిల్లా కేంద్రంలోని ఆర్మూర్ రోడ్డులో గల శ్రీరామ గార్డెన్స్ లో సామూహిక యోగ సాధన ప్రదర్శన ఉంటుందని ఈ సందర్భంగా కలెక్టర్ తెలిపారు. జిల్లాలోని యువజన సంఘాలు, మహిళా మండళ్లు, విద్యార్థులు, వ్యాయామ ఉపాధ్యాయులు, ఉద్యోగులు, వ్యాపారస్థులు, క్రీడాకారులు, అన్ని వర్గాల వారు సామూహిక యోగ సాధనలో పాల్గొని, ఈ కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని కలెక్టర్ పిలుపునిచ్చారు. జిల్లా ఆయుష్ విభాగం నోడల్ అధికారి డాక్టర్ జె. గంగాదాసు, వైద్యులు తిరుపతి, వెంకటేష్, డీపీఎం వందన, ఫార్మసిస్ట్ ఎన్.పురుషోత్తం, భిక్షపతి, సిబ్బంది ఈ కార్యక్రమంలో పాల్గొన్నారు.

## పానగల్లో ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలో పిల్లలలో డయేరియా నిలుపుదల పై అవగాహన కార్యక్రమం



నల్లగొండ, జూన్ 16 (విజన్ ఆంధ్ర) : జిల్లాలో డయేరియా నిలుపుదల ప్రచార కార్యక్రమంలో భాగంగా సోమవారం పానుగల్ ప్రాథమిక ఆరోగ్య కేంద్రం లో జిల్లా ఇమేజెస్ అధికారి డాక్టర్ పద్మజ ఆధ్వర్యంలో డయేరియా నిలుపుదల కార్యక్రమం పై అవగాహన కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా జిల్లా ఇమేజెస్ అధికారి డాక్టర్ పద్మ మాట్లాడుతూ మనదేశంలో ఇప్పుడున్న పరిస్థితిలో చిన్న పిల్లలలో డయేరియా సమస్య వచ్చే అవకాశాలు ఉన్నాయి కనుక ఐదు సంవత్సరాలలోపు పిల్లలున్న ప్రతి ఇంటికి ఓ ఆర్ ఎస్ ప్యాకెట్ మరియు జింక్ మాత్రలు పంపిణీ చేయడం జరుగుతున్నదినీ అన్నారు.ఈనెల 16వ తారీకు నుంచి 30వ తారీకు వరకు వీటిని వినియోగించడం గురించి ప్రచార కార్యక్రమాలు చేస్తామన్నారు. జిల్లా అంతట ఈ కార్యక్రమం జరుగుతుందని వైద్యాధికారులు సిబ్బంది ఈ విషయంలో సరియైన సూచనలు జాగ్రత్తలు తీసుకోవాలని కోరారు.ఈ సందర్భంగా ఓఆర్ఎస్ వాడకం గురించి తెలిపారు.ఒక ప్యాకెట్ను లీటర్ మంచి నీటిలో కలుపుకొని నీళ్ళ విరేచనాలు ఉన్న పిల్లలకి త్రాపాలని సూచించారు. ఇది ఒక్కరోజు మాత్రమే వాడాలని సూచించారు. ఈ కార్యక్రమంలో డాక్టర్ జి తిరుపతిరావు జిల్లా మాస్ మీడియా అధికారి తిరుపతిరావు మెడికల్ ఆఫీసర్ డాక్టర్ శిల్ప , కృష్ణ ఎస్. ఒ.గారు,డిపిఓ విష్ణు ఇతర వైద్య సిబ్బంది పాల్గొన్నారు.

## ప్రభుత్వ ప్రాధామ్యా పథకాల అమలులో జాప్యం వద్దు : జిల్లా కలెక్టర్ ఇలా త్రిపాఠి



నల్లగొండ, జూన్ 16 (విజన్ ఆంధ్ర) : ప్రజావాణి కార్యక్రమంలో భాగంగా సోమవారం జిల్లా కలెక్టర్ ఇలా త్రిపాఠి జిల్లా కలెక్టర్ కార్యాలయంలోని సమావేశ మందిరంలో ప్రజల వద్ద నుండి ఫిర్యాదులు స్వీకరించారు. అనంతరం జిల్లా అధికారులతో వివిధ అంశాలపై జిల్లా కలెక్టర్ సమీక్షించారు. ఐసిడిఎస్ ద్వారా అంగన్వాడీ కేంద్రాల నిర్వహణ మాత్రమే కాకుండా ,గ్రామాలలో అంగన్వాడి, ఆయా, ఆశ వర్కర్ల ద్వారా గర్భిణీ స్త్రీలు, బాలింతలు, చిన్నపిల్లలకు పౌష్టికాహార పంపిణీ, గర్భిణీ స్త్రీలకు నిరంతర పరీక్షలు, చికిత్స , తదితర అంశాలను చూడాల్సిన బాధ్యత ఉందని అన్నారు.అనారోగ్యంతో ప్రభుత్వ ప్రధాన ఆసుపత్రి కి వచ్చేవారు అనారోగ్యం ముదిరి చివరి నిమిషంలో రాకుండా ముందే వచ్చే విధంగా అవగాహన కల్పించాలని డి ఎం హెచ్ ఓ డాక్టర్ పుట్ల శ్రీనివాస్, డి సి హెచ్ ఎస్ డాక్టర్ మాత్రు, ప్రభుత్వ ప్రధాన ఆసుపత్రి డాక్టర్ చంద్రశేఖర్ లకు సూచించారు. త్వరలోనే రాష్ట్ర రవాణా,బి సి శాఖ మంత్రి ఉమ్మడి నల్గొండ జిల్లా సమీక్ష నిర్వహించనున్నందున సంబంధిత అధికారులు సమాచారంతో సమీక్షకు సిద్ధంగా ఉండాలని ఆదేశించారు .అంతకుముందు ఉదయం నిర్వహించిన టెలికాన్ఫరెన్స్ లో జిల్లా కలెక్టర్ భవిత కేంద్రాల పనులపై సమీక్షించారు.భవిత కేంద్రాల ఆధునీకరణలో భాగంగా చేపట్టిన మరమ్మతు పనులు, రైలింగ్ ,ర్యాంపు , ఆక్టివిటీ రూమ్ ఇతర సివిల్ పనులను వెంటనే పూర్తి చేయాలని ఆదేశించారు. భవిత కేంద్రాలకు సరఫరా చేసిన మెటీరియల్ ను భవిత కేంద్రాల ఇన్చార్జి అధికారులు జాగ్రత్తగా అన్ని ఉన్నాయో లేదో తనిఖీ చేసుకొని తీసుకోవాలని, అన్ని సక్రమంగా ఉన్నట్లు సంతకం చేయాలని చెప్పారు. భవిత కేంద్రం సామాగ్రిని ఎట్టి పరిస్థితులలో కేంద్రం బయట ఉంచకూడదని, భవిత కేంద్రంలోనే ఉంచాలని , మెటీరియల్ ను సద్వినియోగం చేసుకోవాలని చెప్పారు. ఇదివరకే జారి చేసిన ఆదేశాల ప్రకారం అన్ని కేంద్రాలు సవ్యంగా నడిచేలా చూడాలని అన్నారు.రెవెన్యూ అదనపు కలెక్టర్ జె. శ్రీనివాస్ ,ఇన్చార్జి డి ఆర్ ఓ వై. అశోక్ రెడ్డి, డిఆర్డిఓ శేఖర్ రెడ్డి, గృహనిర్మాణ పిడి రాజ్ కుమార్ ,జిల్లా అధికారులు ప్రజల వద్ద నుండి 76 ఫిర్యాదులను స్వీకరించారు.

## యోగ దినోత్సవ పోస్టర్ల ఆవిష్కరణ

### ప్రజలంతా యోగ కార్యక్రమంలో భాగస్వాములవ్వాలని జిల్లా కలెక్టర్ అభిలాష అభినవ్ పిలుపు

నిర్మల్ జూన్ 16 (విజన్ ఆంధ్ర జిల్లా ప్రతినిధి): కలెక్టరేట్ సమావేశ మందిరంలో సోమవారం ఆయుష్ శాఖ ఆధ్వర్యంలో అంతర్జాతీయ యోగ దినోత్సవం పోస్టర్లను జిల్లా కలెక్టర్ అభిలాష అభినవ్ ఆవిష్కరించారు.ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ, ఈ నెల 21న నిర్మల్ పట్టణంలోని దివ్య గార్డెన్లో నిర్వహించే యోగ దినోత్సవ కార్యక్రమంలో ప్రజలందరూ పెద్దఎత్తున పాల్గొనాలని కోరారు. యోగ సాధన శారీరక, మానసిక ఆరోగ్యానికి ఎంతో ఉపయోగకరమని, ప్రతి ఒక్కరూ రోజువారీ జీవనశైలిలో యోగాన్ని భాగంగా చేసుకోవాలని సూచించారు. ఈ కార్యక్రమంలో అదనపు కలెక్టర్ లు ఫైజాన్ అహ్మద్, కిషోర్ కుమార్, ఆర్డీఓ రత్న కళ్యాణి, జిల్లా అధికారులు, ఆయుష్, వైద్య ఆరోగ్య విభాగాల అధికారులు, తదితరులు పాల్గొన్నారు.

## జిల్లా కలెక్టర్ ఆశిష్ సాంగ్వాన్ కు సన్మానం..




కామారెడ్డి జిల్లా ప్రతినిధి జూన్ 15 (విజన్ఆంధ్ర): ఇండియన్ రెడ్ క్రాస్ సొసైటీ అవార్డును రాష్ట్ర గవర్నర్ చేతుల మీదుగా అందుకున్నందుకు సోమవారం కామారెడ్డి జిల్లా కలెక్టర్ కార్యాలయంలో అధికారులు జిల్లా కలెక్టర్ ఆశిష్ సాంగ్వాన్ కు సన్మానం చేశారు..

## అంతర్జాతీయ యోగా దినోత్సవ పోస్టర్ ఆవిష్కరణ




కామారెడ్డి జిల్లా ప్రతినిధి జూన్ 15 (విజన్ఆంధ్ర): కామారెడ్డి జిల్లా కలెక్టర్ కార్యాలయంలో 11వ అంతర్జాతీయ యోగా దినోత్సవ దశాబ్ది ఉత్సవాల్లో భాగంగా, జిల్లా కలెక్టర్ ఆశిష్ షాంగ్వాన్ యోగా సోమవారం పోస్టర్ను ఆవిష్కరించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ, జూన్ 21వ తేదీన ఉదయం 7 గంటల నుండి 8 గంటల వరకు కామారెడ్డి పట్టణంలోని సరస్వతి విద్యా మందిరంలో అంతర్జాతీయ యోగా దినోత్సవం వేడుకలు జరుగనున్నట్లు తెలిపారు. అధికారులు, ప్రజాప్రతినిధులు, స్వచ్ఛంద సంస్థలు, పత్రికా విలేకరులు, విద్యార్థులు అధిక సంఖ్యలో పాల్గొని కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని కోరారు.ఈ కార్యక్రమంలో అడిషనల్ కలెక్టర్ (రెవెన్యూ) విక్టర్, అడిషనల్ కలెక్టర్ (లోకల్ బాడీస్) చందర్, ఆర్డిఒ వీణ, డిఎంహెచ్ఒ చంద్రశేఖర్, ఆయుష్ నోడల్ ఆఫీసర్ డా. వెంకటేశ్వర్లు, ప్రకృతి వైద్యాధికారి డా. దేవయ్య, ఆయుష్ జిల్లా ప్రోగ్రామ్ మేనేజర్ శ్రీ ఆకుల శ్రీకాంత్, ఎన్ఎచ్ఎమ్ జిల్లా ప్రోగ్రామ్ ఆఫీసర్ పద్మజ, యోగా శిక్షకులు లింగమూర్తి, జిల్లా అధికారులు, ఉద్యోగులు తదితరులు పాల్గొన్నారు.

## ఇందిరమ్మ ఇళ్లతో పేదల కలలకు ఆకారం ఎమ్మెల్యే నాయినిరాజేందర్ రెడ్డి

హనుమకొండ జిల్లా ప్రతినిధి జూన్ 16 ( విజన్ ఆంధ్ర ): వరంగల్ పశ్చిమ నియోజకవర్గం 53వ డివిజన్ లోని లష్కర్ సింగారంలో ఇందిరమ్మ ఇళ్ల నిర్మాణానికి శంకుస్థాపన కార్యక్రమం సోమవారం ఘనంగా జరిగింది. ఈ కార్యక్రమంలో ముఖ్య అతిథిగా హాజరైన వరంగల్ పశ్చిమ ఎమ్మెల్యే నాయిని రాజేందర్ రెడ్డి .అర్హులైన లబ్దిదారుల ఇళ్లకు పూజ కార్యక్రమం చేసి,పనులను ప్రారంభించారు.నేరుగా లబ్ధిదారుల ఇంటికి వెళ్లి స్థితిగతులను అడిగి తెలుసుకున్న ఎమ్మెల్యే నాయిని.ఎన్నో ఏళ్లుగా అద్దె గృహాల్లో ఉంటున్న మాకు సొంత ఇల్లు సహకారం అందించిన రాష్ట్ర ప్రభుత్వానికి,ఎమ్మెల్యే కి కృతజ్ఞతలు తెలిపి తమ కృతజ్ఞత చాటుకొన్నారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ గత ప్రభుత్వాలు పట్టించుకోని పేదలకు న్యాయం చేయడం మా లక్ష్యమని,ఇల్లు లేని నిరుపేద కుటుంబానికి సొంత ఇంటి కల సాకారం కావాలన్నదే మా ప్రభుత్వ సంకల్పం అని అన్నారు.గతంలో ఎన్నో వాగ్దానాలు చేశారుగానీ, అమలు చేయలేదు. కానీ ఇప్పుడు సీఎం రేవంత్ రెడ్డి నాయకత్వంలో నిజమైన సంక్షేమ పాలన అమలవుతోంది అని అన్నారు.రాష్ట్ర ప్రభుత్వం ప్రజల అభివృద్ధిని దృష్టిలో ఉంచుకుని అనేక పథకాల అమలుకు ముందుకు సాగుతోందన్నారు.ఇందిరమ్మ ఇళ్ల పథకం ద్వారా ఆర్థికంగా వెనుకబడిన వర్గాల వారికి నాణ్యమైన, పక్కా ఇళ్లు అందించేందుకు రాష్ట్ర ప్రభుత్వం కట్టుబడి ఉందని తెలిపారు. నియోజకవర్గ వ్యాప్తంగా 3500 ఇళ్లను మంజూరు చేసి ప్రతి అర్హుడికి ఇళ్లు అందే విధంగా చర్యలు తీసుకుంటున్నామని అన్నారు.53 వ డివిజన్ పేదలు అధికంగా ఉన్నారని కేటించిన వాటికంటే అధిక ప్రాధాన్యత ఉంటుందని వెల్లడించారు. ఇందిరమ్మ ఇళ్లలో లబ్ధిదారుల దగ్గర డబ్బులు వసూలు చేశారని తెలిస్తే కఠిన చర్యలు ఉంటాయని హెచ్చరించారు.ఈ కార్యక్రమంలో డివిజన్ అధ్యక్షులు బాబాయ్, జిల్లా మైనారిటీ అధ్యక్షులు అజీజ్ ,రహీమున్నీసా నాయకులు ఎర్ర మహేందర్,మట్టెడ అనిల్ కుమార్,శ్యామ్,రేణికుంట ప్రవీణ్,సత్తార్,కాసిం,ఎర్ర చందు ,రజిత్,ప్రవీణ్ తదితరులు పాల్గొన్నారు.

## కాకాణి బెయిల్ పిటిషన్ వాయిదా

నెల్లూరు,జూన్16 : క్వార్ట్జ్ అక్రమ తరలింపు వ్యవహారం కేసులో మాజీ మంత్రి, వైకాపా నేత కాకాణి బెయిల్ పిటిషన్పై విచారణ వాయిదా పడింది. నెల్లూరు ఎస్సీ, ఎస్టీ మెజిస్ట్రేట్ కోర్టు విచారణను ఈ నెల 18కి వాయిదా వేసింది. వైకాపా ప్రభుత్వ హయాంలో పొట్టి శ్రీరాములు నెల్లూరు జిల్లా పొదలకూరు మండలంలో ప్రభుత్వ భూమిని ఆక్రమించి, అక్రమంగా క్వార్ట్జ్ ఖనిజాన్ని తవ్వి తరలించారంటూ మైనింగ్ అధికారి బాలాజీ నాయక్ ఇచ్చిన ఫిర్యాదు ఆధారంగా ఫిబ్రవరి 16న పొదలకూరు పోలీసులు గోవర్ధన్రెడ్డిపై కేసు నమోదు చేసిన సంగతి తెలిసిందే. ఎస్సీ, ఎస్టీ చట్టం సెక్షన్లను కూడా కేసులో జోడించారు. ఈ కేసులో కాకాణి నాలుగో నిందితుడి (ఏ4)గా ఉన్నారు.

# డబుల్ బెడ్ రూమ్ ఇండ్లను పారదర్శకంగా కేటాయించాలి

## జిల్లా కలెక్టర్ అనుదీప్



ఖమ్మం బ్యూరో , జూన్ -16 ( విజన్ ఆంధ్రా ): పేదల సొంతింటి ఆకాంక్ష నెరవేర్చేందుకు ప్రణాళికాబద్ధంగా చర్యలు తీసుకోవాలని జిల్లా కలెక్టర్ అనుదీప్ దురిశెట్టి అన్నారు. సోమవారం కలెక్టరేట్ సమావేశ మందిరంలో జిల్లా కలెక్టర్, అదనపు కలెక్టర్ డాక్టర్ పి. శ్రీజతో కలిసి ఇందిరమ్మ ఇండ్లు, డబుల్ బెడ్ రూమ్ ఇండ్లపై అసెంబ్లీ నియోజకవర్గ ప్రత్యేక అధికారులతో సమీక్షించారు. ఈ సందర్భంగా లిజిల్లా కలెక్టర్ అనుదీప్ దురిశెట్టి మాట్లాడుతూలి ప్రతి అసెంబ్లీ నియోజకవర్గ పరిధిలో 3,500 ఇందిరమ్మ ఇండ్లు పూర్తి స్థాయిలో మంజూరు ప్రక్రియ వేగవంతం చేయాలని సూచించారు. ప్రతి మండలం, గ్రామానికి మొదటి విడతలో కేటాయించిన ఇందిరమ్మ ఇండ్ల సంఖ్య ప్రకారం, లబ్దిదారుల ఎంపిక పారదర్శకంగా జరిగేందుకు అధికారులు చర్యలు తీసుకోవాలని అన్నారు. ఇందిరమ్మ కమీటిలను ఫాలో అప్ అవుతూ, బఫర్ సంఖ్యతో కలిపి లబ్దిదారుల జాబితా తెప్పించుకోవాలని అన్నారు. ఇందిరమ్మ కమిటీల నుంచి వచ్చిన జాబితాను మరోసారి ధృవీకరణ చేసి ఇండ్లు మంజూరు చేయాలని కలెక్టర్ సూచించారు. ఇందిరమ్మ ఇండ్ల మంజూరు ప్రక్రియ వేగవంతం చేయాలని అన్నారు. పెండింగ్ ఇందిరమ్మ ఇండ్ల లబ్దిదారుల ఎంపిక, ప్రోసిడింగ్స్ పంపిణీ ప్రక్రియ వారం రోజులలో పూర్తి చేయాలని కలెక్టర్ ఆదేశించారు. ప్రతి అసెంబ్లీ నియోజకవర్గం పరిధిలో మంత్రుల ఆదేశాల మేరకు 3 వేల 500 ఇందిరమ్మ ఇండ్లకు లబ్ధిదారుల ఎంపికతో పాటు లబ్ధిదారుల వివరాలు సేకరించి బఫర్ జాబితా రూపొందించాలని అన్నారు. ఖమ్మం జిల్లాలో లబ్ధిదారులకు పంపిణీ చేయకుండా పూర్తి చేసిన డబుల్ బెడ్ రూమ్ ఇండ్ల రిపోర్ట్ అందించాలని అన్నారు. ఎంపిక చేసిన లబ్ధిదారులకు డబుల్ బెడ్ రూమ్ ఇండ్లను కంప్యూటర్ సిస్టం ర్యాండమైజేషన్ ద్వారా కేటాయింపు పూర్తి చేయాలని అన్నారు. అర్హులైన నిరుపేదలకు మాత్రమే డబుల్ బెడ్ రూమ్ ఇళ్లు చేరాలని, గతంలో లబ్దిదారులను కేటాయించని వాటికి ప్రభుత్వ ఆదేశాల మేరకు ఇందిరమ్మ కమిటీ నుంచి లిస్ట్ తీసుకుని అధికారులు వెరిఫై చేసి లబ్దిదారుల ఎంపిక చేయాలని అన్నారు. జిల్లాలో పెండింగ్ ఉన్న డబుల్ బెడ్ రూమ్ ఇండ్ల పంపిణీ త్వరగా పూర్తి చేయాలని అన్నారు. ఖమ్మం జిల్లాలో నిర్మాణం పురోగతిలో ఉన్న డబుల్ బెడ్ రూమ్ ఇండ్లను పూర్తి చేసేందుకు అవసరమైన నిధుల ప్రతిపాదనలు సిద్ధం చేయాలని, వీటిని సొంత భూమి లేని నిరుపేదలకు కేటాయించి ఇందిరమ్మ ఇండ్ల క్రింద నిధులు మంజూరు చేసి పూర్తి చేసేందుకు గల అవకాశాలను పరిశీలించాలని కలెక్టర్ తెలిపారు. సమీక్ష లో లిస్థానిక సంస్థల అదనపు కలెక్టర్ డాక్టర్ పి. శ్రీజ మాట్లాడుతూలి పైలెట్ గ్రామాలలో ఎంపిక చేసిన లబ్ధిదారులకు పంపిణీ చేసిన ఇందిరమ్మ ఇండ్లలో ఇప్పటివరకు 500 పైగా గ్రౌండ్ చేయడం జరిగిందని అన్నారు. ప్రతి నియోజకవర్గానికి 3 వేల 500 చొప్పున ఇందిరమ్మ ఇండ్ల మంజూరుకు చర్యలు తీసుకుంటున్నామని అన్నారు. ఈ కార్యక్రమంలో జడ్పి సీఈవో దీక్షా రైనా, హౌజింగ్ పిడి భూక్యా శ్రీనివాస్, జిల్లా పంచాయతీ అధికారిణి ఆశాలత, డివిజనల్ పంచాయతీ అధికారి రాంబాబు, ఆర్డీఓ లు జి. నరసింహరావు, ఎల్. రాజేందర్, అధికారులు, పాల్గొన్నారు.

## నిరుపేదల కోసమే ఉచిత మెగా వైద్య శిబిరాలు

### భూక్య జంపన్న బీఆర్ఎస్ నాయకులు



ములుగు జూన్ 16 (విజన్ ఆంధ్ర ప్రతినిధి) జిల్లా కేంద్రంలో భూక్య జంపన్న ఆధ్వర్యంలో జంపన్న ఆఫీస్ యందు 18వ విడతలో భాగంగా ఉచిత కంటి వైద్య శిబిరం నిర్వహించి వివిధ మండలాల నుండి గ్రామాల ప్రజలకు కంటి లోపాలను పరీక్షించారు. 231 మంది ప్రజలు చూపించుకోగా అందులో 55 మంది ప్రజలు కంటి ఆపరేషన్ కు ఎంపిక అయ్యారు.. వారికి ఆపరేషన్ నిమిత్తం హైదరాబాదులోని శంకర కంటి హాస్పటల్ తరలించారు. భూక్య జంపన్న మాట్లాడుతూ నిరుపేదలకు ఇలాంటి క్యాంపు ల ద్వారా ఉచిత వైద్యం అందించడం నాకు ఎంతో మనశ్శాంతిని ఇచ్చింది అన్నారు.

## శారీరక మానసిక శ్రేయస్సు యోగాతోనే సాధ్యం

### ఆయుర్వేద వైద్యురాలు తన్మయి



కారేపల్లి,జూన్ 16(విజన్ ఆంధ్ర): పదకొండవ అంతర్జాతీయ యోగా దినోత్సవం సందర్భంగా రేలకాయలపల్లి పాఠశాలలో డాక్టర్ ఆయుర్వేద వైద్యురాలు డాక్టర్ తన్మయి ఆధ్వర్యంలో వైద్య శిబిరాన్ని నిర్వహించారు. ప్రభుత్వ ఆయుర్వేద వైద్యశాల ఆధ్వర్యంలో వివిధ కార్యక్రమాలలో భాగంగా సోమవారం సింగరేణి మండల పరిధిలోని ఏకలవ్య రెసిడెన్షియల్ పాఠశాలలో యోగ పై విద్యార్థులకు అవగాహనతో పాటు తత్ఫలితంగా ఏర్పడే ఆరోగ్య ప్రయోజనాల ప్రసంగించారు. ఈ సందర్భంగా ఆయుర్వేద వైద్యురాలు తన్మయి మాట్లాడుతూ..యోగ శరీరాన్ని బలపరుస్తుందని! మనస్సును ప్రశాంత పరుస్తుందని అన్నారు. యోగ కేవలం వ్యాయామం గురించి మాత్రమే కాదని,ఇది మీతో,ప్రపంచంతో మరియు ప్రకృతితో ఏకత్వ భావాన్ని కనుగొనడానికి ఒక మార్గమని అన్నారు. ఈ కార్యక్రమంలో సిబ్బంది స్వాతి,యోగ ఇన్స్ట్రక్టర్ పావని,నాగేంద్ర బాబు పాల్గొన్నారు.

## ఎస్ఐని సన్మానించిన టిజిడబ్ల్యుడబ్ల్యుసి నాయకులు



జన్నారం, జూన్ 16 (విజన్ ఆంధ్ర) : ఎస్ఐ అనూ షను టిజిడబ్ల్యుడబ్ల్యుసి నాయకులు సన్మా నించారు. జన్నారం మండల నూతన ఎస్ఐగా ఇటీ వలే బాధ్యతలు చేపట్టిన గొల్లపల్లి అనూషను ఆది వారం రోజున తెలంగాణ గల్ఫ్ కార్మికుల సంక్షేమ సమితి రాష్ట్ర, మండల నాయకులు మర్యాద పూ ర్వకంగా కలసి ఆమెను సన్మానించారు. ఈ సంద ర్భంగా వ్యవస్థాపక అధ్యక్షులు కల్లెడ భూమయ్య మాట్లాడుతూ ప్రజలకు అత్యవసర పరిస్థితుల్లో పోలీస్ శాఖ అండగా నిలిచి న్యాయం అందించ డంలో కీలక పాత్ర పోషిస్తుందని అన్నారు మండలంలో శాంతి భద్రతలు, మహిళా భద్రత, సామాజి క న్యాయం పరిరక్షణకు మరిన్ని సేవలు అందించా లని ఎస్ఐని కోరారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర నా యకులు సేపూర్ గోపాల్, అమరగొండ తిరుపతి, మహమ్మద్ హసన్, మండల అధ్యక్షులు మగ్గిడి తిరుపతి, జనరల్ సెక్రటరీ దుమ్మల ఎల్లయ్య (రెడ్డి ) దుర్గం లచ్చన్న ఎండి ఖాదర్, కల్లెడ నరేష్, మేడి శెట్టి రవి, మర్పల్లి అంజయ్య, తదితరులు వున్నారు.

## జిల్లా జడ్జిని కలిసిన కలెక్టర్



నిజామాబాద్, జూన్ 16 :( విజన్ ఆంధ్ర) నిజామాబాద్ జిల్లా పాలనాధికారిగా ఇటీవలే బాధ్యతలు చేపట్టిన కలెక్టర్ టి.వినయ్ కృష్ణారెడ్డి సోమవారం జిల్లా న్యాయమూర్తి జీ.వీ.ఎన్.భరతలక్ష్మిని మర్యాదపూర్వకంగా కలిశారు. జిల్లా న్యాయస్థానాల సముదాయ భవనంలోని జిల్లా జడ్జి ఛాంబర్లో ఆమెకు పూల మొక్కను అందించారు. జిల్లా స్థితిగతులపై, జిల్లా న్యాయ సేవాధికార సంస్థ ఆధ్వర్యంలో చేపట్టే కార్యక్రమాలపై ఇరువురు కొద్దిసేపు చర్చించారు.

# జిల్లా కలెక్టర్ అనుదీప్‌కు ఎస్ఎఫ్ఐ వినతి



ఖమ్మం ఆర్సి జూన్ 16 (విజన్ ఆంధ్ర ): భారత విద్యార్థి ఫెడరేషన్ ఎస్ఎఫ్ఐ ఖమ్మం జిల్లా కమిటీ ఆధ్వర్యంలో జిల్లా కలెక్టర్ అనుదీప్ కు వినతి పత్రాన్ని అందజేశారు. ఈ సందర్భంగా ఎస్ఎఫ్ఐ జిల్లా కార్యదర్శి ప్రవీణ్ మాట్లాడుతూ తన విధులు పట్ల నిర్లక్ష్యం వహిస్తూ తన బాధ్యతలను విస్మరిస్తున్న ఆర్ సి ఓ ను విధులు నుంచి తొలగించాలని డిమాండ్ చేశారు. బాధ్యతలు చేపట్టిన రోజు నుండి ఇప్పటివరకు ఏ ఒక్క రోజు కూడా ప్రజావాణి కార్యక్రమానికి రాకపోవడమే దీనికి నిదర్శనం అని అన్నారు. విద్యార్థుల తల్లి తండ్రులు తమ సమస్యల ను చెప్పుకోవడం కోసం ఆర్ సి ఓ ఆఫీసుకు వెళ్లిన సందర్భంలో ఆర్ సి ఓ ఆఫీస్ ఖాళీగా ఉండడం చూసి విద్యార్థుల తల్లిదండ్రులు అయోమయ స్థితిలో పడుతున్నటువంటి పరిస్థితి ఉందని ఎద్దేవా చేశారు. ఖమ్మంలో ఉన్న బీసీ వెల్ఫేర్ గురుకులాలకు నేనే రాజు అని ప్రకటించుకునే విధంగా. సమయపాలన పాటించకుండా తన ఇష్టానుసారంగా వ్యవహరిస్తూ తనకు నచ్చినపుడు ఆఫీసుకు వస్తున్నటువంటి బీసీ వెల్ఫేర్ గురుకులాల ఖమ్మం ఆర్సిఓ రాంబాబు గారిపై తక్షణమే కఠిన చర్యలు తీసుకుని విధుల నుంచి తొలగించాలని లేనిపక్షంలో ఎస్ఎఫ్ఐ ఆధ్వర్యంలో పెద్ద ఎత్తున ఆందోళన కార్యక్రమాలు చేపడతామని వినతిపత్రంలో తెలిపారు. ఈ కార్యక్రమంలో ఎస్ఎఫ్ఐ జిల్లా ఉపాధ్యక్షులు రాజు జిల్లా నాయకులు త్రినాథ్, లోకేష్, ఉదయ్, మణికంఠ, భాను తదితరులు పాల్గొన్నారు.

# అర్జీలను సత్వరమే పరిష్కరించాలి : కలెక్టర్




మహబూబ్ నగర్, (విజన్ ఆంధ్ర) ప్రజావాణి కార్యక్రమానికి ప్రాధాన్యతనిస్తూ ఫిర్యాదులను సత్వరమే పరిష్కరించాలని కలెక్టర్ విజయేందిర బోయి అధికారులను ఆదేశించారు. సమీకృత జిల్లా కార్యాలయాల సముదాయ సమావేశ మందిరంలో సోమవారం నిర్వహించిన ప్రజావాణి కార్యక్రమానికి 112 ఫిర్యాదులు అందాయి. జిల్లాలోని వివిధ ప్రాంతాల నుండి వచ్చిన ఫిర్యాదుదారులు తమ సమస్యలను కలెక్టర్ తో పాటు స్థానిక సంస్థల అదనపు కలెక్టర్ శివేంద్ర ప్రతాప్,రెవెన్యూ అదనపు కలెక్టర్ మోహన్ రావులకు అర్జీలు సమర్పించారు. కాగా, ఫిర్యాదులను పెండింగ్ లో పెట్టకుండా ఎప్పటికప్పుడు పరిశీలన జరుపుతూ, సమస్యలను సత్వరమే పరిష్కరించాలని కలెక్టర్ అధికారులను ఆదేశించారు. ఈ కార్యక్రమంలో జడ్.పి సి. ఈ. ఓ వెంకట రెడ్డి,డి.అర్.డి. ఓ నర్సింహులు, వివిధ శాఖల అధికారులు పాల్గొన్నారు. జూన్ 16 నుండి జులై 31 వరకు అతిసార వ్యాధి నిరోధక అవగాహన కార్యక్రమం. అతిసార వ్యాధి,నివారణ చికిత్స కరపత్రం ఆవిష్కరించిన కలెక్టర్ జూన్ 16 నుండి జులై 31 వరకు 45 రోజుల పాటు.అతిసార వ్యాధి నిరోధక అవగాహన కార్యక్రమం నిర్వహిస్తున్నట్లు జిల్లా కలెక్టర్ విజయేందిర బోయి తెలిపారు. కలెక్టర్ మాట్లాడుతూ 0 నుండి 5 సంవత్సరాల పిల్లల లో అతిసార వ్యాధి ప్రబలకుండా నివారణలో బాగంగా పి.హెచ్.సి.లు,సబ్ సెంటర్ ల ద్వారా ప్రతి ఇంటికి ఓ.అర్.ఎస్.పాకెట్ లు, జింక్ టాబ్లెట్ లు పంపిణీ చేయనున్నట్లు తెలిపారు. జిల్లా వైద్య డాక్టర్ కె.కృష్ణ మాట్లాడుతూ అతిసార వ్యాధి కారణంగా దేశంలో 4.8 శాతం పిల్లలు చనిపోతున్నారని తెలిపారు. మనదేశంలో ఇప్పుడున్న పరిస్థితిలో చిన్న పిల్లలలో డయేరియా సమస్య వచ్చే అవకాశాలు ఉన్నాయి కనుక ఐదు సంవత్సరాలలోపు పిల్లలున్న ప్రతి ఇంటికి ఓ ఆర్ ఎస్ ప్యాకెట్ మరియు జింక్ మాత్రలు పంపిణీ చేయనున్నట్లు తెలిపారు. ఈనెల 16వ తారీకు నుంచి జులై 31 వ తారీకు వరకు ఇంటింటికీ పంపిణీ, వీటిని వినియోగించడం గురించి ప్రచార కార్యక్రమాలు జరుగుతున్నాయి. జిల్లా అంతట ఈ కార్యక్రమం జరుగుతుందని వైద్యాధికారులు సిబ్బంది ఈ విషయంలో సరియైన సూచనలు జాగ్రత్తలు తీసుకోవాలని కోరారు. ఈ సందర్భంగా ఓఆర్ఎస్ వాడకం గురించి తెలిపారు. ఒక ప్యాకెట్ను లీటర్ మంచి నీటిలో కలుపుకొని నీళ్ళ విరేచనాలు ఉన్న పిల్లలకి త్రాపాలని సూచించారు. ఈ కార్యక్రమంలో స్థానిక సంస్థల అదనపు కలెక్టర్ శివేంద్ర ప్రతాప్,రెవెన్యూ అదనపు కలెక్టర్ మోహన్ రావు ,వైద్య ఆరోగ్య శాఖ ప్రోగ్రాం ఆఫీసర్ డా.భాస్కర్ నాయక్ జిల్లా ఇమ్యూనైజేషన్ అధికారి డాక్టర్ పద్మజ, జిల్లా మాస్ మీడియా అధికారి మంజుల తదితరులు పాల్గొన్నారు

# బూరుగుపల్లిలో రెవెన్యూ సదస్సు

**- భూ సమస్యల పరిష్కారానికి వచ్చిన దరఖాస్తులు 44**

**- మాజీ జెడ్ పిటిసి ముత్తహర్ షరీఫ్, డిప్యూటీ తహశీల్దార్ శ్రీనివాస్ గౌడ్**



వికారాబాద్ జిల్లా ప్రతినిధి జూన్ 16 ( విజన్ ఆంధ్ర ) : సుదీర్ఘకాలంగా ఎదురుచూస్తున్న భూ సమస్యలను పరిష్కరించేందుకు రెవెన్యూ సదస్సు నిర్వహిస్తున్నామని వికారాబాద్ మండల మాజీ జడ్పిటిసి ముత్తహర్ షరీఫ్ డిప్యూటీ తహశీల్దార్ శ్రీనివాస్ గౌడ్ అన్నారు. సోమవారం వికారాబాద్ మున్సిపల్ పరిధిలో గల బూరుగుపల్లి గ్రామంలో రెవెన్యూ సదస్సు నిర్వహించారు. ఆర్ ఐ సంజయ్ సీనియర్ అసిస్టెంట్ సురేష్ జూనియర్ అసిస్టెంట్లు హర్షవర్ధన్ రెడ్డి సంగమేష్ రికార్డ్ అసిస్టెంట్ భీములు కావలి శ్రీనివాస్ రెవెన్యూ సదస్సులో ఉన్నారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ భూమి సమస్యలను పరిష్కరించుకునేందుకు 44 దరఖాస్తులు వచ్చినవని తెలిపారు సబ్డేషన్ కొరకు 15 దరఖాస్తులు పేర్లు మార్పులు చేర్పుల కొరకు 12 మిస్సింగ్ సర్వే నంబర్లు 17 దరఖాస్తులు వచ్చినవని వివరించారు. దరఖాస్తుదారుల పూర్తి వివరాలను అడిగి రికార్డులు నమోదు చేశామని వారు తెలిపారు వచ్చిన దరఖాస్తులను ఉన్నతాధికారుల దృష్టికి తీసుకువెళ్లి పరిష్కరించేందుకు కృషి చేస్తామని స్పష్టం చేశారు.



తేదీ 16.6.25 రోజున ప్రధానమంత్రి జాతీయ అప్రెంటిస్‌షిప్ మేళ పీజీ లా కళాశాలలో నిర్వహించడం జరిగినది దీనికి ముఖ్య అతిథిగా గౌరవనీయులు శ్రీ జయంతి చౌదరి గారు కేంద్ర మంత్రివర్యులు , శ్రీ దుద్దిల్ల శ్రీధర్ బాబు గారు ఐటి శాఖ మాత్యులు , శ్రీ ఆర్ కృష్ణయ్య గారు గౌరవనీయులు పార్లమెంట్ సభ్యులు మరియు శ్రీ ఈటెల రాజేందర్ గారు హాజరయ్యారు. దీనిలో కేంద్ర రాష్ట్ర ప్రభుత్వా సంస్థలు మరియు ప్రభుత్వవేతర సంస్థలు 85, పాల్గొన్నారు విటిలో 3540 కాలిలకు గాను 3750 విద్యార్థిలు హాజరు ఆయరు విరిలో 2890 లో పరిశీలన ఉన్నారు . ఈ మేళ దిగ్విజయం చేయడానికి మా ఉద్యోగులందరూ వారి వారి యొక్క నైపుణ్యాన్ని ప్రదర్శించి ఎలాంటి ఇబ్బందులు ఎదుర్కోకుండా చూశారు. ఇలాంటి ప్రధానమంత్రి అప్రెంటిషిప్ మేళ ప్రతి సంవత్సరము నిర్వహిస్తామని తెలుపుతూ విద్యార్థిని విద్యార్థుల నైపుణ్యాన్ని మెరుగుపరుస్తామని పత్రికా ప్రకటనలో శ్రీమతి దోవ శైలజ గారు ప్రిన్సిపాల్ ప్రభుత్వ ఐటిఐ మల్లెపల్లి వారు తెలియజేయడం జరిగినది. రీజినల్ డిప్యూటీ డైరెక్టర్ ఎస్ రాజా మరియు ట్రైనింగ్ ఆఫీసర్లు ఎం బి కృష్ణ యాదవ్. మల్లేష్. శ్రీనివాస్. సోమ శ్రీనివాస్. బలమని. సుధాకర్ రెడ్డి. సత్యనారాయణ. సూపర్డెంట్ శ్రీధర్. తదితరులు పాల్గొన్నారు..



# స్కూల్ విద్యార్థులకు వాహన సౌకర్యం కల్పించాలి

### ప్రైవేట్ స్కూల్ లో ఫీజుల పట్ల ఎమ్మెల్యే కలెక్టర్ కఠిన నిర్ణయాలు తీసుకోవాలి

### కొత్తూరి రవీందర్



భూపాలపల్లి జిల్లా 16 జూన్ (విజన్ ఆంధ్ర): భూపాలపల్లి జిల్లాలో ఉన్నటువంటి ప్రభుత్వ స్కూల్ కు మరియు భూపాలపల్లి టౌన్ పరిధిలోని బాల బాలికలకు వాహన సౌకర్యాలు కల్పిస్తే నీరు పేదలు అనగారిన కులాలైనటువంటి బీసీ ఎస్సీ ఎస్టీ కులాలగిరి చెందిన పిల్లలు చదువుకునేటు వంటి అవకాశం ఉంటుందని జాయింట్ కలెక్టర్ కు వినతి పత్రం ఇవ్వడం జరిగింది. దీనిని ఉద్యేసించి జిల్లా అధ్యక్షుడు కొత్తూరి రవీందర్ మాట్లాడుతూ ప్రైవేట్ స్కూల్లో విచ్చలవిడిగా తల్లిదండ్రుల దగ్గర అధిక ఫీజులు వసూలు చేస్తున్నారు కూలినాలి చేసుకునే నిరుపేద కుటుంబాలకు వాళ్లకు పిల్లలు చదువుకునే కళ నెరవేరక పోగా పైసలు కట్టలేక అనేక రకాల ఇబ్బందులకు గురై ఆ పిల్లలు చదువుకు దూరమై అనేక రకాల వ్యసనాలకు బానిసవుతున్నారు వీటి నుంచి దూరం కావాలంటే ఇప్పుడే స్టార్టింగ్ స్కూలు ప్రారంభ దశలో ఉంది గనుక పిల్లలందరికీ వాహన సౌకర్యం కల్పిస్తే ఖచ్చితంగా స్కూలుకు వస్తారు ప్రభుత్వ స్కూళ్లలో మంచి చదువుకొని గొప్పవాళ్ళు అవుతారు భూపాలపల్లి టౌన్ లో వివిధ కాలనీలకు ప్రభుత్వ స్కూలు తరపున వాహన సౌకర్యం గనుక కల్పిస్తే ఖచ్చితంగా బడికి రావడానికి సిద్ధంగా ఉన్నారు. కొంతమంది మా దృష్టి కూడా తీసుకురావడం జరిగింది. దీనికి కలెక్టర్ ఎమ్మెల్యే సురవ తీసుకొని కచ్చితంగా వాహన సౌకర్యం కల్పించాలని డిమాండ్ చేస్తునాం ఈ కార్యక్రమం జిల్లా కమిటీ నాయకులు చిట్యాల శ్రీనివాస్ మందా రమేష్ పుల్ల అశోక్ జన్నే లక్ష్మణ్ పంగ మహేష్ చిర్ర శ్రీకాంత్ మరియు రవీందర్ పాల్గొన్నారు.

## ఎస్ ఎన్ డి పి నాలా నిర్మాణ పనులు త్వరగా పూర్తి చేయండి

### కార్పొరేటర్ బానోత్ సుజాత నాయక్




ఎల్బీనగర్ (విజన్ ఆంధ్ర ) జూన్ 16 : వరద నీటి సమస్యను తీర్చేందుకు త్వరలో ఎస్ ఎన్ డి పి నాలా నిర్మాణ పనులు ప్రారంభించనున్నట్లు జిహెచ్ఎంసి స్టాండింగ్ కమిటీ మెంబర్ హస్తినాపురం కార్పొరేటర్ బానోతు సుజాత నాయక్,స్ట్రాటజిక్ నాలా డెవలప్మెంట్ ఎగ్జిక్యూటివ్ ఇంజనీర్ రోహిణి తెలిపారు. చీఫ్ ఇంజనీర్ కోటేశ్వర్ రావు ఆదేశాల మేరకు వందనపురి కాలనీ, కేకే గార్డెన్ మీదుగా బైరామల్ గూడ చెరువు వరకు నిర్మించనున్న ఎస్ ఎన్ డి పి వరద కాలువ నిర్మాణ పనులు కొన్ని మార్పులు చేర్పులు చేసి ప్రజలకు ఎలాంటి ఇబ్బందులు కలగకుండా నిర్మించేందుకు చర్యలు తీసుకుంటున్నట్లు వారు తెలిపారు. త్వరలో పనులను చేపట్టాలని కాంట్రాక్టర్, అధికారులనుకోరారు. నాలా నిర్మాణ పనులు పూర్తయితే వరద నీటి సమస్య పూర్తిగా పరిష్కారమ వుతుందని కార్పొరేటర్ తెలిపారు. కాలువ నిర్మాణ పనులు నాణ్యతా ప్రమాణాలతో చేపట్టాలని, ప్రజలకు ఇబ్బందులు కలగకుండా నిర్మాణ పనులను చేపట్టాలని కోరారు. డి ఈ అనురాధ,జిహెచ్ఎంసి ఎగ్జిక్యూటివ్ ఇంజనీర్ కార్తీక్,మల్లికార్జున్ తో ఆయా ప్రాంతాల లో పర్యటించారు..

### ఆపరేషన్ కగార్ వెంటనే ఆపాలి: గోడపత్రిక ఆవిష్కరణ లో సి పి ఐ ప్రజా సంఘాలు




ఎల్బీనగర్,(విజన్ ఆంధ్ర) జూన్ 16: ఆపరేషన్ కగార్ పేరుతో కొనసాగుతున్న హత్యాకాండను వెంటనే ఆపాలని,మోడీ ప్రభుత్వం కాల్పుల విరమణ ప్రకటించి, మావోయిస్టు పార్టీతో బేషరతుగా,శాంతి చర్చలు జరపాలని దేశ ప్రజలైన మావోయిస్టులను, నక్సలైట్లను హతమార్చడానికి అత్యంత క్రూరంగా పాశవికంగా,అమానవీయంగా ఫాసిజం తల తన్నే విధంగా పాలన సాగిస్తున్న నేటి ప్రభుత్వాలకు ,వ్యతిరేకంగా తెలంగాణలోని శాంతి చర్చల కమిటీ ఆధ్వర్యంలో 5 వామపక్ష పార్టీలు ,ధర్నా చౌక్ ఇందిరాపార్క్ వద్ద మహాధర్నా కార్యక్రమాన్ని చేపట్టాలనే నిర్ణయం మేరకు మంగళవారం జరిగే మహాధర్నాను విజయవంతం చేయాలని, సోమవారం నాగోల్ లోని ప్రజాసంఘాల కార్యాలయం ఎస్ ఏ డాంగే భవన్ లో గోడ పత్రికను ఆవిష్కరించారు.. ఈ కార్యక్రమానికి దండు నిరంజన్ , సిపిఐ రాష్ట్ర ప్రజాసంఘాల సబ్ కమిటీ సభ్యులు బొడ్డుపల్లి కృష్ణ, సైదారావు ,ఎండి .అక్బర్ , జయ,సాయిలు, వి. రాములు తదితరులు పాల్గొన్నారు.

## రేగోడు పోలీస్ స్టేషన్ ను తనిఖీ చేసిన మెదక్ ఎస్పీ శ్రీనివాసరావు



అందోల్ /మెదక్ జూన్ 16(విజన్ ఆంధ్ర ) : రేగోడు పోలీస్ స్టేషన్ ను సోమవారం ఆకస్మికంగా మెదక్ ఎస్పి శ్రీనివాసరావు తనిఖీ చేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ రేగోడు పోలీస్ స్టేషన్లో ఎలాంటి కేసులు వస్తున్నాయి? అవి ఏ విధంగా పరిష్కరిస్తున్నారని వాకబు చేశారు. ఫిర్యాదు దారుల పట్ల మర్యాదగా మాట్లాడి వారి సమస్యలు పరిష్కరించేలా చూడాలని అల్లాదుర్గం సిఐ రేణుక,ఎస్సై పోచయ్యకు పలు సూచనలు ఇచ్చారు. కార్యక్రమంలో పోలీసు సిబ్బంది ఉన్నారు.

# ఇంపైన వీణా నాదంతో రసరమ్యంగా సాగిన "సరస్వతి ఆరాధనోత్సవం"





హైదరాబాద్ జూన్ 2025 ( ఆకెళ్ళ విశ్వనాథ్ ) : భారతదేశం యొక్క గొప్ప ప్రాచీన సాంస్కృతిక కళ, సాక్షాత్తూ సరస్వతి మాత కళా వాయిద్యం అయిన వీణా నాదం వారసత్వాన్ని కొనసాగిస్తూ, భవిష్యత్ తరాలకు అందించాలనే మంచి సత్సంకల్పంతో తన వంతు బాధ్యతగా కృషిచేస్తున్న ప్రముఖ మహతి మ్యూజిక్ అకాడమీ వ్యవస్థాపకురాలు, ప్రఖ్యాత వీణా నాద కళా గురువు మైథిలి కిదాంబి ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన "సరస్వతి ఆరాధన" వార్షిక కార్యక్రమంలో మహతి మ్యూజిక్ అకాడమీ కళాకారులు, శిష్యులు నిర్వహించిన అద్భుతమైన వీణా సంగీత నాద వైభవం కార్యక్రమం ఆహుతులను ఎంతగానో అలరించింది, ఆకట్టుకుంది భక్తి పారవస్యంలో మై మరపింపజేసింది. ఆదివారంనాడు రవీంద్రభారతి ప్రధాన మందిరంలో ఏర్పాటు చేసిన ఈ వీణా నాధ సంగీత కళారాధన కార్యక్రమం శ్రవణానందకరంగా, రసరమ్యంగా సాగింది. సుమధురమైన సుస్వర నాదాలతో సాగిన ఈ వీణా నాద వాయిద్య కచేరి, గురు వందన కార్యక్రమం సంగీత కళాకారులను, సంగీత ప్రియులను ఎంతగానో ఆకర్శించింది, ప్రశంశల వర్షం కురిపించింది. ఈ కార్యక్రమానికి గౌరవ అతిథుల ఆశీస్సులు అందించడానికి వైణిక చక్రవర్తి ధూళిపాళ శ్రీనివాస్, వ్యవస్థాపక కార్యదర్శి శ్రీ త్యాగరాయ గానసభ, స్థాపకుడు సంగీత క్షీరసాగరం వొరుగంటి. ఆనంద్ మోహన్, విద్వాన్మణి ఈమని కళ్యాణి లక్ష్మీ నారాయణ పాల్గొని ఎంతో శృతిపత్వంగా, లయబద్ధంగా వీణా నాదాని అందించిన శిష్యులకు ప్రశంశా పత్రాలను అందజేశారు. గురువు మైథిలి కిదాంబిని అభినందించి సత్కరించారు. ఈ సందర్భంగా గురువు మైథిలి కిదాం మాట్లాడుతూ, భారతీయ శాస్త్రీయ సంగీతంలో అంతర్భాగమైన అత్యంత మహోన్నతమైన పురాతన సాంప్రదాయ వీణా నాద సంగీత కళను ప్రాచుర్యంలోకి తీసుకురావడానికి మహతి మ్యూజిక్ అకాడమీ తన వంతు బాధ్యతగా కృషి చేస్తూ వందలాది మంది వీణా కళాకారులను తీర్చిదిద్దుతూ, కచేరీలు నిర్వహిస్తూ ముందుకు సాగుతోందని తెలిపారు. ఈ సరస్వతి ఆరాధన, గురు వందన కార్యక్రమం లో భాగంగా వర్ధమాన వీణా కళాకారులు ఎం. శ్రీహిత, మాస్టర్ ఎల్. కార్తీక్ మిహిర్, జె. భావన, ఎ. శారద, ఎ. కవిత, ఆర్. శేషమణి, కె. హర్షిత, ఎం. మనోజ్ఞ, ఎల్. అలేఖ్య పావని, డి. దివ్య గాయత్రి, కె. మేఘన, ఎం. మనస్విని, పి. తేజస్విని లు వీణా నాదాన్ని ఇంపైన రీతిలో ప్రదర్శించారు.

# భూభారతి సదస్సులను సద్వినియోగం చేసుకోవాలి

## ఇబ్రహీంపట్నం డిప్యూటీ తహశీల్దార్ శ్రీనివాస్



ఇబ్రహీంపట్నం, జూన్ 16 (విజన్ ఆంధ్ర ): భూ సమస్యల శాశ్వత పరిష్కారం కోసం ప్రభుత్వం ప్రవేశపెట్టిన భూభారతి సదస్సులను ప్రజలు సద్వినియోగం చేసుకోవాలని ఇబ్రహీంపట్నం డిప్యూటీ తహశీల్దార్ శ్రీనివాస్ అన్నారు. సోమవారం ఇబ్రహీంపట్నం మండల పరిధిలోని బొంగులూర్ గ్రామంలో నిర్వహించిన రెవెన్యూ సదస్సుల్లో ఆయన ముఖ్య అతిథిగా పాల్గొన్నారు. రైతుల నుంచి దరఖాస్తులను స్వీకరించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.....భూభారతి చట్టంలోని అంశాలను వివరిస్తూ, రైతుల సందేహాలను నివృత్తి చేశారు. భూభారతి సదస్సులో వచ్చిన దరఖాస్తులను క్షేత్రస్థాయిలో భూభారతి చట్టం ద్వారా విచారణ జరిపి భూ సమస్యలు పరిష్కరిస్తామన్నారు. నిర్ణీత షెడ్యూల్ ప్రకారం అధికారులు గ్రామాలలో ఉదయం నుండి సాయంత్రం వరకు అందుబాటులో ఉండి దరఖాస్తులు స్వీకరిస్తారన్నారు. దరఖాస్తులు సమర్పించేందుకు వచ్చే వారికి ఎలాంటి ఇబ్బందులు తలెత్తకుండా ఉండేందుకు పకడ్బందీగా చర్యలు తీసుకుంటున్నట్లు తెలిపారు. రెవెన్యూ సదస్సులను ప్రజలంతా సద్వినియోగం చేసుకోవాలని సూచించారు. ఈ కార్యక్రమంలో బొంగులూర్ తాజా మాజీ కౌన్సిలర్ మర్రి అర్చన రాంరెడ్డి, సీనియర్ అసిస్టెంట్ ముస్తఫ హుస్సేన్, కంప్యూటర్ ఆపరేటర్ రమేష్, వార్డు ఆఫీసర్ విష్ణు, శ్రీనివాస్, వీఆర్ఏ శంకరయ్య, తదితరులు పాల్గొన్నారు.

# సిఎం హెలికాప్టర్‌లో సాంకేతిక సమస్యలు

## సమగ్ర నివేదిక ఇవ్వాలని డిజిపి ఆదేశాలు

అమరావతి,జూన్16 : ముఖ్యమంత్రి చంద్రబాబు జిల్లాల పర్యటనలకు తరచూ వాడే హెలికాప్టర్‌లో సాంకేతిక సమస్యలు వస్తుండటంతో అధికారులు అప్రమత్తమయ్యారు. దీనిపై సమగ్ర నివేదిక ఇవ్వాలని ఇంటెలిజెన్స్ చీఫ్‌కు డీజీపీ హరీశ్‌కుమార్ గుప్తా ఆదేశించారు. తాజాగా రాష్ట్ర పర్యటనకు వచ్చిన కేంద్ర మంత్రి పీయూష్ గోయల్.. అమరావతి నుంచి ఆ హెలికాప్టర్‌లోనే తిరుపతి వెళ్లారు. అక్కడి నుంచి కృష్ణపట్నం పోర్టుకు ఇదే హెలికాప్టర్‌లో వెళ్లేలా షెడ్యూల్ ఖరారు చేశారు. అయితే, ఆయన తిరుపతిలో హెలికాప్టర్ ఎక్కిన తర్వాత సాంకేతిక లోపం బయటపడింది. సీఎం చంద్రబాబు జిల్లా పర్యటనలకు వెళ్తున్నప్పుడు జీఎంఆర్ సంస్థకు చెందిన హెలికాప్టర్‌ను వాడుతుంటారు. అయితే, ఈ హెలికాప్టర్‌తో తరచూ సాంకేతిక సమస్యలు తలెత్తడంతో అధికార వర్గాలు ఆందోళన వ్యక్తం చేశాయి. ఈ నేపథ్యంలో కృష్ణపట్నం పర్యటనను కేంద్ర మంత్రి రద్దు చేసుకున్నారు. తరచూ ఈ హెలికాప్టర్‌లో సాంకేతిక సమస్యలు తలెత్తుతున్న నేపథ్యంలో హెలికాప్టర్ వినియోగించవచ్చా? లేదా?స్పష్టంగా పేర్కొంటూ ఒక నివేదిక ఇవ్వాలని ఇంటెలిజెన్స్ చీఫ్‌కు డీజీపీ హరీశ్‌కుమార్ గుప్తా ఆదేశాలు జారీ చేశారు.




శేరిలింగంపల్లి జూన్ 16 (విజన్ ఆంధ్ర):వర్షాకాలంలో సరైన నీటి పారుదల నెట్‌వర్క్ క్లియర్ వాటర్ లాగింగ్ పాయింట్ల కోసం మెరుగైన సమన్వయాన్ని నిర్ధారించడానికి GHMC శేరిలింగంపల్లి జోన్ డిప్యూటీ కమిషనర్లు, ఇంజనీరింగ్ సిబ్బంది, HYDRAA సిబంది తో జోనల్ కమిషనర్ హేమంత్ బోరడే ఐఏఎస్ అధ్యక్షతన సమావేశం నిర్వహణ

# జిహెచ్ఎంసి అధికారులతో సమీక్ష సమావేశం నిర్వహించిన పిఏసీ చైర్మన్ ఆరెకపూడి గాంధీ

శేరిలింగంపల్లి జూన్ 16 (విజన్ ఆంధ్ర): మియాపూర్ లోని ఎమ్మెల్యే క్యాంప్ కార్యాలయంలో చందానగర్ సర్కిల్ పరిధిలోని మాదాపూర్, మియాపూర్, హఫీజ్పేట్, చందానగర్ డివిజన్ల లో నెలకొన్న పలు సమస్యలు మరియు చేపట్టవల్సిన పలు అభివృద్ధి పనుల పై GHMC ఇంజనీరింగ్ విభాగం అధికారులతో సమీక్షా సమావేశం జరిపిన PAC చైర్మన్ ఆరెకపూడి గాంధీ . ఈ సందర్భంగా మాట్లాడుతూ వర్షాకాలం ను దృష్టిలో పెట్టుకొని పూర్తి స్థాయిలో సన్నద్ధం కావాలని, ప్రజలకు ఎరువంటి ఇబ్బంది లేకుండా అన్ని రకాల చర్యలు తీసుకోవాలని GHMC ఇంజనీరింగ్ విభాగం మరియు అన్ని విభాగాల అధికారులు కలిసి సమన్వయంతో పనిచేయాలని, ప్రజా సమస్యలే పరిష్కార ధ్యేయంగా పనిచేయాలని, ప్రజలకు ఎల్లవేళలలో అందుబాటులో ఉండలని, ప్రజా సమస్యల పై అధికారులు నిర్లిప్తతను విడాలని, మీ దృష్టికి ప్రజల నుండి వచ్చిన ప్రజా సమస్యల పై స్పందించే అవసరం ఎంతైనా ఉంది అని, అదేవిధంగా GHMC అధికారులు మరియు అన్ని విభాగాల అధికారులు సమన్వయం తో పనిచేస్తూ ప్రజా సమస్యలే పరిష్కార ధ్యేయంగా ముందుకు వెళ్లాలని PAC చైర్మన్ గాంధీ తెలియచేసారు. ప్రజావసరాల దృష్ట్యా కాలనీ లలో నెలకొన్న రోడ్ల సమస్యలను ప్రథమ ప్రాధాన్యత గా పరిగణలోకి తీసుకోని త్వరిత గతిన పరిష్కారం అయ్యేలా కృషి చేయాలని, మంజీర రోడ్డు నిర్మాణం పనులలో వేగం పెంచాలని అలసత్వం ప్రదర్శించకూడదని, పెండింగ్ రోడ్ల పనులు



త్వరితగతిన పూర్తి చేయాలని, అవసరం ఉన్న చోట కొత్త ప్రతిపాదనలు తీసుకోవాలని, మంజూరైన అభివృద్ధి పనులకు త్వరలోనే ప్రారంభించేల చర్యలు తీసుకోవాలని అధికారులకు తెలియచేసారు.

వర్షాకాలం ను దృష్టిలో పెట్టుకొని లోతట్టు ప్రాంతాల పై ప్రత్యేక శ్రద్ధ పెట్టాలని , GHMC అధికారులు మరియు మాన్ సున్ ఎమర్జెన్సీ టీమ్స్ ,డిజాస్టర్ మేనేజ్మెంట్ సిబ్బంది ఎప్పటికప్పుడు అప్రమత్తంగా ఉండలని , గత అనుభవాలను దృష్టిలో పెట్టుకొని లోతట్టు ప్రాంతాలు ,నీరు నిల్వ ప్రాంతాలను గుర్తించి ప్రజలకు ఇబ్బంది కల్గకుండా, ప్రజలకు ఎటువంటి ఇబ్బంది లేకుండా చూడలని,అన్ని రకాల చర్యలు తీసుకోవాలని, ప్రజలకు నిత్యం ఎల్లవేళలా అందుబాటులో ఉండాలని ,ఎక్కడ ఏ సమస్య తలెత్తిన వెంటనే పరిష్కరించేలా చూడాలని అధికారులకు తెలియచేసారు, వర్షాకాలంను దృష్టిలో పెట్టుకొని నాలలలో పేరుకుపోయిన చెత్త చెదారం ను తొలగించి నీటి ప్రవాహం సాఫీగా సాగేలా చూడలని, వర్షాకాలంను దృష్టిలో పెట్టుకొని ప్రజలకు ఎటువంటి ఇబ్బందులు తలెత్తకుండా చూడలని, ఎటువంటి ఇబ్బంది లేకుండా అన్ని రకాల చర్యలు తీసుకోవాలని, పనులు పూర్తి చేసుకోవాలని, ప్రజలకు ఎటువంటి ఇబ్బంది లేకుండా అన్ని రకాల చర్యలు తీసుకోవాలని ,అవసరమున్న చోట యుద్ధప్రాతిపదికన రోడ్ల మరమ్మత్తులు చేపట్టాలని PAC చైర్మన్ గాంధీ అధికారులకు తెలియచేసారు.

కాలనీలలో అసంపూర్తిగా మిగిలిపోయిన రోడ్ల ను త్వరితగతిన పూర్తి చేయాలని అధికారులకు తెలియచేశారు. ప్రజలకు ఎల్లవేళలలో అందుబాటులో ఉండి,క్షేత్ర స్థాయిలో ప్రజా సమస్యలను పరిష్కరించే విధంగా పని చేయాలని, అన్ని కాలనీ లను సమగ్ర అభివృద్దే ధ్యేయంగా పని చేయాలని, కాలనీ లలో చేపడుతున్న పనులలో వేగం పెంచాలని,ప్రజలకు ఎటువంటి ఇబ్బంది లేకుండా త్వరితగతిన పూర్తి చేయాలని అధికారులకు తెలియచేసారు. ఈ కార్యక్రమంలో GHMC ఇంజనీరింగ్ విభాగం అధికారులు EE ఇంద్రబాయి DE శ్రీదేవి , DE దుర్గాప్రసాద్ AE ప్రశాంత్, AE ప్రతాప్, AE సంతోష్ రెడ్డి, AE సంతోష్ మరియు తదితరులు పాల్గొన్నారు.

# మందులపు సాయిబాబా చౌదరి పుట్టినరోజు వీడుకోలో పాల్గొన్న కూకట్ పల్లి విలేకరులు



కూకట్ పల్లి (విజన్ ఆంధ్ర) జూన్ 16: కూకట్ పల్లి సర్దార్ పటేల్ నగర్, కె పి హెచ్ బి కాలనీ లో మందులపు సాయిబాబా చౌదరి పుట్టినరోజు వీడుకొలను వారి నివాసం నందు బంధుమిత్రులు, శ్రేయోభిలాషులు, రాజకీయ నాయకులు, అభిమానుల మధ్య ఘనంగా నిర్వహించారు, ఈ కార్యక్రమానికి కూకట్ పల్లి విలేకరులు తెల్ల హరికృష్ణ, దాసరి రాహుల్ ప్రదీప్, రంజిత్, బుల్లెట్ రవి, ఈప్ప రాకేష్, మహేష్, మారుతి సాగర్, శ్రీనివాస్, అనిల్ కుమార్, నూతలపాటి శ్రీనివాస్, సతీష్ నాయుడు, హరి కుమార్, కళ్యాణ్, శంకర్, కోటేశ్వర్, ఆనందరావు, లక్ష్మి, నాగమణి, సైదులు తదితరులు పాల్గొని శాలువతో సత్కరించి, పూల మాలలు వేసి, పూల మొక్కలను అందించి, కేక్ కట్ చేయించి జన్మదిన శుభాకాంక్షలను తెలియజేశారు.

# ఆల్విన్ కాలనీ డివిజన్‌లో పాదయాత్ర నిర్వహించిన ఎమ్మెల్యే, కార్పొరేటర్



కూకట్ పల్లి (విజన్ ఆంధ్ర) జూన్ 16: ఆల్విన్ కాలనీ డివిజన్ పరిధిలోని ఇంద్రా నగర్, సాయి చరణ్ కాలనీల లో నెలకొన్న పలు సమస్యలు మరియు చేపట్టవలసిన పలు అభివృద్ధిపనుల పై గౌరవ కార్పొరేటర్ దొడ్ల వెంకటేష్ గౌడ్,ఇంజనీరింగ్ విభాగం మరియు జలమండలి అధికారులతో కలిసి పాదయాత్ర చేసిన పిఏసి చైర్మన్ ఆరెకపూడి గాంధీ. ఈ సందర్భంగా ఇంద్రా నగర్ మరియు సాయి చరణ్ కాలనీల వాసులు మాట్లాడుతూ కాలనీ లో మౌలిక వసతులు కలిపించినదుకు ప్రత్యేక కృతజ్ఞతలు తెలియచేస్తున్నాం అని అదేవిధంగా కాలనీ లో అసంపూర్తిగా మిగిలిపోయిన సీసీ రోడ్లు వేయాలని,డ్రైనేజి వ్యవస్థ ను మరియు మంచి నీటి వ్యవస్థ ను మెరుగుపర్చలని, పిఏసి చైర్మన్ గాంధీ దృష్టికి తీసుకు రావడం జరిగినది. ఈ సందర్భంగా గాంధీ మాట్లాడుతూ ఇంద్రా నగర్ మరియు సాయి చరణ్ కాలనీల వాసుల విజ్ఞప్తి మేరకు కాలనీ లో పాదయాత్ర చేయడం జరిగినది అని , ఇంద్రా నగర్ మరియు సాయి చరణ్ కాలనీల లో నెలకొన్న అసంపూర్తిగా మిగిలిపోయిన రోడ్ల సమస్యను త్వరితగతిన పరిష్కరిస్తామని. త్వరలనే సీసీ రోడ్డు ఏర్పాటు చేస్తామని, త్వరలోనే సీసీ రోడ్ల పనులకు శంకుస్థాపన చేసుకుందాం అని, కాలనీ లో అన్ని రకాల మౌలిక వసతులు కలిపించామని, అసంపూర్తిగా మిగిలిపోయిన రోడ్లను అతి త్వరలో చేపట్టి ప్రజలకు అందుబాటులో కి తీసుకువస్తామని, కాలనీ లో మంచి వాతావరణం కల్పిస్తామని, ప్రజలకు ఎటువంటి ఇబ్బంది లేకుండా సుఖవంతమైన ప్రయాణానికి బాటలు వేస్తామని అన్ని రోడ్ల ను దశల వారిగా చెప్పటి పూర్తి స్థాయిలో రోడ్ల నిర్మాణం పనులు చేపట్టి ప్రజలకు అందుబాటులో కి తీసుకువస్తామని, డ్రైనేజి వ్యవస్థను మెరుగుపరుస్తామని, పొంగుతున్న మ్యాన్ హోల్ ల వద్ద పునరుద్ధరణ చేస్తామని, సమస్యను త్వరలోనే పరిష్కరిస్తామని పిఏసి చైర్మన్ గాంధీ తెలియచేసారు , మంచి నీటి వ్యవస్థను మెరుగుపరుస్తామని , కాలనీల వాసులకు చక్కటి ఆహ్లాదకరమైన వాతావరణం కల్పిస్తామని పిఏసి చైర్మన్ గాంధీ తెలియచేసారు. అసంపూర్తిగా మిగిలిపోయిన రోడ్లు, డ్రైనేజీ పనులు వెంటనే చేపట్టి ప్రజలకు ఉపశమనం కలిగేలా చూడలని, సమస్యను త్వరలోనే పరిష్కరించాలని అధికారులకు గాంధీ తెలియచేసారు. అదేవిధంగా ఏ చిన్న సమస్య వచ్చిన తన దృష్టికి గాని, కార్పొరేటర్ దృష్టికి గాని తీసుకువస్తే తప్పకుండా పరిష్కరిస్తానని , ఎల్లవేళలా మీకు అందుబాటులో ఉంటానని, మీకు అన్ని విధాలుగా అండగా ఉంటానని ఏసిసి చైర్మన్ గాంధీ తెలియచేసారు. ఈ కార్యక్రమంలో జిహెచ్ఎంసి ఇంజనీరింగ్ విభాగం అధికారులు ఏఈ శ్రావణి, వర్క్ ఇన్స్పెక్టర్ రవి కుమార్, జలమండలి వర్క్ ఇన్స్పెక్టర్ నాగరాజు, ఎస్ పి ఆర్ సత్యనారాయణ, ఎస్.పి.ఆర్ నాయక్ మరియు నాయకులు, కార్యకర్తలు, మహిళలు మరియు కాలనీల అసోసియేషన్ సభ్యులు, కాలనీల వాసులు తదితరులు పాల్గొన్నారు.

# రైతుల భూ సమస్యల పరిష్కారానికి గుండూరు గ్రామంలో రెవెన్యూ సదస్సు



కల్వకుర్తి ( విజన్ ఆంధ్ర) : జూన్ 16 :కల్వకుర్తి మండలం గుండూరు గ్రామంలో ఈరోజు రెవెన్యూ సదస్సు నిర్వహించారు. ఈ సందర్భంగా తహశీల్దార్ ఇబ్రాహీం మాట్లాడుతూ, రైతులు తమ భూ సంబంధిత సమస్యలను వెంటనే రెవెన్యూ సదస్సులలో దరఖాస్తు చేయాలని సూచించారు. వచ్చిన ప్రతీ దరఖాస్తును నిష్పక్షపాతంగా విచారించి తగిన పరిష్కారం కల్పించనున్నట్లు తెలిపారు. ఈ సదస్సులో మొత్తం 49 దరఖాస్తులు అందాయి. భూ హక్కులు, రికార్డు సవరణలు, పట్టాదారుల పేర్ల మార్పులు, ఇతర సమస్యలపై గ్రామస్థులు తమ వినతిపత్రాలను సమర్పించారు. ఈ కార్యక్రమంలో తహశీల్దార్ ఇబ్రాహీం, ఆర్.ఐ. రవూఫ్, రోహిత్ రెడ్డి, శేఖర్, విష్ణు, సర్వేయర్ హరీష్ రెడ్డి, జహంగీర్ తదితర అధికారులు పాల్గొన్నారు. రైతులు, గ్రామ ప్రజలు ఈ రకమైన కార్యక్రమాలు నిర్వహించడం హర్షనీయమని అభిప్రాయపడ్డారు.

# పురపాలక ప్రణాళికలో భాగంగా ట్యాంకుల పరిశీలన



కల్వకుర్తి, (విజన్ ఆంధ్ర) జూన్ 16 : వంద రోజుల ప్రణాళికలో భాగంగా కల్వకుర్తి పురపాలక సంఘ పరిధిలోని 11వ మరియు 1వ వార్డుల్లో సోమవారం ట్యాంకుల పరిశీలన కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా మున్సిపల్ కమిషనర్ మహమ్మద్ షేక్ మరియు ఎన్విరాన్మెంట్ ఇంజనీర్ కలిసి ట్యాంకులను పరిశీలించారు. ట్యాంకుల వద్ద క్లోరినేషన్ టెస్టింగ్ నిర్వహించి నీటి నాణ్యతను పరీక్షించారు. అనంతరం ట్యాంకుల శుభ్రత, నిర్వహణ తదితర అంశాలను ఇన్స్పెక్షన్ చేశారు. ప్రజలకు శుద్ధమైన తాగునీరు అందించే దిశగా అధికారులు ముందస్తు చర్యలు తీసుకుంటున్నట్లు పేర్కొన్నారు. ఈ కార్యక్రమం ద్వారా ప్రజల్లో నీటి నాణ్యతపై అవగాహన పెరిగేలా చర్యలు తీసుకోవాలని కమిషనర్ షేక్ తెలిపారు. వార్డు సభ్యులు, పురపాలక సిబ్బంది, స్థానికులు ఈ పరిశీలన కార్యక్రమంలో పాల్గొన్నారు.

# గుంతలోకి దిగి ఇద్దరు బాలల మృతి

పార్వతీపురం,జూన్16 : చేపలు పట్టేందుకు గుంతలోకి దిగి ఇద్దరు బాలికలు మృతి చెందిన దుర్ఘటన పార్వతీపురం మన్యం జిల్లా కురుపాం మండలంలో సోమవారం చోటు చేసుకుంది. స్థానికులు అందించిన వివరాల ప్రకారం.. కురుపాం మండలం ఉరిడి పంచాయతీ బొడ్డమానుగూడ గ్రామ సమీపంలో ఇటుకలు తయారీ కోసం తవ్విన ఓ భారీ గుంత ఉంది. చేపలు పట్టడం కోసం మండంగి జెస్సిక(8), బిడ్డిక సునంద (10) అందులోకి దిగారు. గుంతలోని బురదలో చిక్కుకొని ఊపిరాడక ఇద్దరూ మృతి చెందారు. సమాచారం తెలుసుకున్న ఇరువురు కుటుంబ సభ్యులు ఘటన స్థలానికి చేరుకొని బోరున విలిపించారు.

# పర్యావరణ పరిరక్షణ ప్రతి ఒక్కరి బాధ్యత

## - మాజీ ఎమ్మెల్యే కేఎస్ రత్నం, బీజేపీ జిల్లా అధ్యక్షుడు రాజ్ భూపాల్ గౌడ్,

చేవెళ్ల,జూన్ 16 (విజన్ ఆంధ్ర): పర్యావరణ పరిరక్షణ ప్రతి ఒక్కరి బాధ్యత అని చేవెళ్ల మాజీ ఎమ్మెల్యే కేఎస్ రత్నం, బీజేపీ రంగారెడ్డి జిల్లా అధ్యక్షుడు రాజ్ భూపాల్ గౌడ్ అన్నారు. దేశ ప్రధాని నరేంద్ర మోడీ పిలుపు మేరకు 'ఏక్ పేడ్ మా కే నామ్' (తల్లి పేరున ఒక మొక్క నాటే కార్యక్రమంలో భాగంగా సోమవారం చేవెళ్ల మున్సిపల్ పరిధి మల్కాపూర్ వార్డులో బీజేపీ మున్సిపల్ కమిటీ ఆధ్వర్యంలో నిర్వహించిన మొక్కలు నాటే కార్యక్రమానికి మాజీ ఎమ్మెల్యే కేఎస్ రత్నం ముఖ్య అతిథిగా హాజరై మొక్కలు నాటి నీరు పోశారు. ఈ సందర్భంగా మాజీ ఎమ్మెల్యే మాట్లాడుతూ... భవిష్యత్‌లో మొక్కలతోనే మానవ జీవితం ఆధారపడుతుందని, ప్రతి ఒక్కరూ మొక్కలు నాటి వాటి సంరక్షణ బాధ్యతలు తీసుకోవాలని సూచించారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర కార్యవర్గ సభ్యులు కంజర్ల ప్రకాశ్, స్థానిక నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.



# మైలారం గ్రామంలో రెవెన్యూ సదస్సులు: తాసిల్దార్ సువర్ణ



బాన్సువాడ జూన్ 16 విజన్ ఆంధ్ర. బాన్సువాడ నియోజకవర్గం లోని నసురుల్లాబాద్ మండలంలో మైలారం గ్రామంలో రెవెన్యూ సదస్సులు సోమవారం తాసిల్దార్ సువర్ణ నిర్వహించారు. ఈ సందర్భంగా తాసిల్దార్ మాట్లాడుతూ. రైతుల సమస్యలు పరిష్కరించడమే రెవెన్యూ సదస్సు ముఖ్య ఉద్దేశమని తాసిల్దార్ అన్నారు. మండల పరిధిలోని రైతులు రెవెన్యూ సదస్సులను సద్వినియోగం చేసుకొని వారి సమస్యల పరిష్కార దిశగా ప్రతి రైతు రెవెన్యూ అధికారుల దృష్టికి తెచ్చి సమస్యల పరిష్కరించుకోవాలని తాసిల్దార్ సూచించారు. నసురుల్లాబాద్ మండల పరిధిలోని మైలారం గ్రామంలో నిర్వహించిన రెవెన్యూ సదస్సులో రైతులకు సంబంధించిన పట్టా పేరు మార్పిడి ఒకరి నుండి ఇంకొకరు కొనుక్కునే విధంగా సాదా బై నామ, లావని పట్టా, అసైన్మెంట్, ప్రకారం మారవచ్చు కానీ దేవాదాయ, అడవి, ఇనాం భూముల్లో మార్పు జరగదని తాసిల్దార్ తెలిపారు. ఈ సదస్సులో 108 దరఖాస్తులు వచ్చినట్లు అన్నారు. ఈ సదస్సులో ఆర్ .ఐ వెంకటస్వామి రెవెన్యూ అధికారులు, కాంగ్రెస్ నాయకులు పెరక శ్రీనివాస్, సిబ్బంది, రైతులు తదితరులు పాల్గొన్నారు.

## నిజామాబాద్ రూరల్ ఎమ్మెల్యే డాక్టర్ రేకులపల్లి భూపతిరెడ్డిని టీఎన్జీవో బృందం

### టీఎన్జో జిల్లా అధ్యక్షుడు నా శెట్టి సుమన్ కుమార్ ఆధ్వర్యంలో కలిసిన ప్రతినిధులు





నిజామాబాద్ జూన్ 16 (విజన్ ఆంధ్ర)ఎంప్లాయిస్ జేఏసీ జిల్లా చైర్మన్, టిఎన్జీవో జిల్లా అధ్యక్షులు నాశెట్టి సుమన్ కుమార్ అధ్యక్షతన. నిజామాబాద్ రూరల్ శాసనసభ్యులు రేకులపల్లి భూపతి రెడ్డి కి క్యాంపు కార్యాలయం నందు, టీఎన్జీ వోస్ పక్షాన మర్యాద పూర్వకంగా కలిసి ఉద్యోగుల సమస్యలపై చర్చించగా, సానుకూలంగా స్పందించిన ఎమ్మెల్యే సమస్యలను ప్రభుత్వ అధికారులతో సమన్వయపరచుకొని త్వరలో పరిష్కరించుటకు కృషి చేస్తానని హామీ ఇచ్చినందుకు, ఎమ్మెల్యే కి కృతజ్ఞతలు తెలియజేసిన టీఎన్జీఎస్ అధ్యక్ష కార్యదర్శుల బృందం... ఇట్టి కార్యక్రమంలో టీఎన్జీవో జిల్లా కార్యదర్శి నేతికుంట శేఖర్ , టీఎన్జీఎస్ కేంద్ర కార్యదర్శి పోల శ్రీనివాస్ , జిల్లా జాయింట్ సెక్రెటరీ జాఫర్ హుస్సేన్ టిఎన్జీవో నిజామాబాద్ అర్బన్ యూనిట్ అధ్యక్షులు జాకీర్ హుస్సేన్ గారు పాల్గొన్నారు

# బాల కార్మిక వ్యవస్థ నిర్మూలన కోసం జాతీయ మిషన్ ప్రారంభించాలి

**"- డా. బండి సాయన్న, అధ్యక్షులు, స్కోప్ సంస్థ "స్పందన కల్చరల్ ఆర్గనైజేషన్ ఫర్ ప్రోగ్రెసివ్ ఎడ్యుకేషన్ (స్కోప్)" గత సంవత్సరంలో 461 మంది బాల కార్మికులను రక్షించింది.**

భారతదేశంలో అతిపెద్ద బాల హక్కుల పౌర సమాఖ్య అయిన జస్ట్ రైట్స్ ఫర్ చిల్డ్రన్ (జె. ఆర్. సి)తో భాగస్వామ్యంగా, స్కోప్ జిల్లాల్లో బాల కార్మిక నిర్మూలన ఉద్యమానికి నాయకత్వం వహిస్తోంది.

తగిన నిధులతో కూడిన జాతీయ స్థాయి బాల కార్మిక వ్యవస్థ నిర్మూలన మిషన్ ప్రారంభించాలని విజ్ఞప్తి చేశారు. 18 ఏళ్ల వరకు ఉచిత, తప్పనిసరి విద్య, రక్షిత బాలల పునరావాస నిధి ఏర్పాటు అవసరమని పునరుద్ఘాటన చేశారు. ప్రపంచ బాల కార్మిక వ్యతిరేక దినోత్సవం సందర్భంగా, సంగారెడ్డి, యాదాద్రి భువనగిరి, జనగామ జిల్లాల్లో బాలల హక్కుల పరిరక్షణ కోసం పని చేస్తున్న స్పందన కల్చరల్ ఆర్గనైజేషన్ ఫర్ ప్రోగ్రెసివ్ ఎడ్యుకేషన్ (స్కోప్) సంస్థ, జిల్లా పరిపాలన వ్యవస్థలు, పౌర సమాజాల మధ్య పెరిగిన అవగాహన, సమన్వయం వల్ల ఈ జిల్లాలు త్వరలోనే బాల కార్మికుల నుండి విముక్తమవుతాయని ఆశాభావం వ్యక్తం చేశారు. జిల్లా యంత్రాంగం సహకారంతో గత సంవత్సరం ప్రత్యేక కార్యక్రమాలు చేపట్టబడి, 461 మంది బాల కార్మికులను వేదనాత్మక పరిస్థితుల నుండి రక్షించగలిగినట్లు సంస్థ తెలిపింది. జిల్లాల్లో అనేక అవగాహన కార్యక్రమాలు నిర్వహించబడగా, ప్రజలు బాల కార్మికతను పూర్తిగా నిర్మూలించాలన్న తాపత్రయంతో ప్రతిజ్ఞ చేశారు. ప్రపంచ బాల కార్మిక వ్యతిరేక దినోత్సవం నాడు మొత్తం 22 మంది పిల్లలు రక్షించబడ్డారు. ఈ సందర్భంగా సంస్థ పునరుద్ఘాటించిన అంశాలు: జాతీయ స్థాయిలో బాల కార్మిక వ్యవస్థ నిర్మూలన మిషన్ ప్రారంభించాలి. ప్రతి జిల్లాలో చైల్డ్ లేబర్



టాస్క్ ఫోర్సులు ఏర్పాటు చేయాలి. 18 ఏళ్ల వరకు ఉచిత, తప్పనిసరి విద్య అందించాలి. పునరావాస నిధి ఏర్పాటు చేయాలి. స్కోప్ సంస్థ, భారతదేశపు అతిపెద్ద బాలల రక్షణ పౌర సమాఖ్య అయిన జస్ట్ రైట్స్ ఫర్ చిల్డ్రన్ (జె. ఆర్. సి) కు భాగస్వామిగా పనిచేస్తోంది. 418 జిల్లాల్లో 250 పైగా భాగస్వామ్య సంస్థలతో కలిసి, జె . ఆర్. సి బాల కార్మికత, బాల్యవివాహాలు, బాల లైంగిక దుర్వినియోగం, బాలుల అక్రమ రవాణా వంటి సమస్యలపై క్షేత్రస్థాయిలో పోరాటం చేస్తోంది. 'యాక్సెస్ టు జస్టిస్ ఫర్ చిల్డ్రన్' అనే చట్టపరమైన కార్యక్రమం ద్వారా, గత రెండు సంవత్సరాల్లో 85,000 మందికి పైగా బాల కార్మికులను రక్షించి, 54,000 కేసులకు పైగా న్యాయచర్యలు ప్రారంభించాయి. డా. బండి సాయన్న , స్కోప్ సంస్థ అధ్యక్షులు మాట్లాడుతూ, "భారతదేశం బాల కార్మిక నిర్మూలనలో ఇతర దేశాల కంటే మెరుగైన ప్రదర్శన చేస్తోంది. ఇది రాష్ట్ర ప్రభుత్వాలు, జిల్లా యంత్రాంగాల చురుకైన పాత్ర వల్ల సాధ్యమైంది" అని చెప్పారు. పునరావాసం, నేరస్తులపై కఠిన చర్యలు తీసుకోవడం ద్వారానే బాల కార్మికతను పూర్తిగా నిర్మూలించగలమన్నారు. అలాగే, ఆయన సూచించిన ప్రధాన విధాన మార్పులు ఇవే: ప్రభుత్వ నిర్ణయాత్మక విధానాల్లో బాల కార్మికతపై కచ్చితంగా వ్యవహరించాలని విజ్ఞప్తి చేశారు. ఉచిత, తప్పనిసరి విద్యను 18 ఏళ్ల వరకు విస్తరించాలి. బాల కార్మికుల పునరావాస నిధి ఏర్పాటు చేయాలి. ప్రమాదకర వృత్తుల జాబితాను విస్తరించాలి. ప్రత్యేక రాష్ట్ర విధానాలకు అవకాశం ఇవ్వాలి. ఎస్ . డి. జి లక్ష్యం 8.7 గడువును 2030 వరకు పొడిగించాలి. నేరస్తులపై వేగవంతమైన మరియు కఠినమైన చర్యలు తీసుకోవాలి. రవికాంత్ , జస్ట్ రైట్స్ ఫర్ చిల్డ్రన్ జాతీయ సమన్వయకర్త మాట్లాడుతూ "భారతదేశం ఐ . ఎల్. ఓ. కన్వెన్షన్ 182కి సంతకం చేసింది. ఇది బాల కార్మికత అత్యంత తీవ్రమైన రూపాలను నిర్మూలించాలన్న ప్రపంచ సంకల్పానికి చిహ్నం. భారత్ దీనిలో సానుకూలమైన పురోగతిని కనబరుస్తోంది" అన్నారు. అతను మరింతగా వివరిస్తూ, "వికసిత భారతదేశాన్ని నిర్మించాలంటే, బాల కార్మికులేని సరఫరా వ్యవస్థ, నైపుణ్యాభివృద్ధి, విద్యావంతులైన బాధ్యతాయుత పౌరుల పెంపకం అవసరం. అందుకోసం: బాల కార్మికతపై సున్నా సహన విధానం. చట్టవ్యవస్థను బలోపేతం చేయడం. ప్రత్యేక పునరావాస నిధి ఏర్పాటు. స్వయంపరంగా నిలబడేలా రక్షించబడిన పిల్లల పునరావాస విధానం రూపొందించడం అవసరం" అని అన్నారు.



రవికాంత్, జాతీయ కన్వీనర్, జె. ఆర్. సి



డాక్టర్ బండి సాయన్న, అధ్యక్షులు, స్కోప్ సంస్థ

# ప్రజావాణి అర్జీలను పెండింగులో పెట్టొద్దు

### ఎప్పటికప్పుడు పరిశీలన చేసి పరిష్కరించాలి

### అధికారులకు జిల్లా కలెక్టర్ సి.నారాయణ రెడ్డి ఆదేశాలు




ఇబ్రహీంపట్నం, జూన్ 16 (విజన్ ఆంధ్ర ) : ప్రజావాణి అర్జీలను పెండింగులో పెట్టకుండా ఎప్పటికప్పుడు పరిశీలన చేసి పరిష్కరించాలని జిల్లా కలెక్టర్ సి.నారాయణ రెడ్డి అధికారులను ఆదేశించారు. సోమవారం సమీకృత జిల్లా కార్యాలయాల సముదాయ సమావేశ మందిరంలో నిర్వహించిన ప్రజావాణి కార్యక్రమానికి (68) ఫిర్యాదులు అందినట్లు తెలిపారు. జిల్లాలోని వివిధ ప్రాంతాల నుండి వచ్చిన ఫిర్యాదుదారులు తమ సమస్యలను జిల్లా కలెక్టర్ సి.నారాయణ రెడ్డికి విన్నవిస్తూ అర్జీలు సమర్పించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ ప్రజా సమస్యల సత్వర పరిష్కారం కోసం నిర్వహిస్తున్న ప్రజావాణి కార్యక్రమంలో ప్రజలు అందించే వినతులను సంబంధిత శాఖల జిల్లా అధికారులు తక్షణమే పరిష్కరించాలని ఆదేశించారు. అర్జీలను పెండింగులో పెట్టకుండా ఎప్పటికప్పుడు పరిశీలన జరుపుతూ పరిష్కరించాలని అధికారులను ఆదేశించారు. మొత్తం రెవెన్యూ శాఖ- 30 , ఇతర శాఖలకు - 38, మొత్తం 68 దరఖస్తులు అందినట్లు పేర్కొన్నారు. అనంతరం జిల్లా కలెక్టర్ సి.నారాయణ రెడ్డి జిల్లా అధికారులతో మాట్లాడుతూ వర్షాకాలంలో వచ్చే సీజనల్ వ్యాధులు ప్రబలకుండా తగిన జాగ్రత్తలు తీసుకోవాలని జిల్లా వైద్యాధికారులకు కలెక్టర్ సూచించారు. కార్యక్రమంలో జిల్లా అదనపు కలెక్టర్ ప్రతిమ సింగ్, జిల్లా రెవెన్యూ అధికారి సంగీత, వివిధ శాఖల జిల్లా అధికారులు, మున్సిపల్ అధికారులు, మండల తహశీల్దారులు, కలెక్టరేట్ సూపరింటెండెంట్లు, సంబంధిత అధికారులు, తదితరులు పాల్గొన్నారు.

# మౌలిక వసతులకు పెద్దపీట పిఎసి చైర్మన్ ఆరెకపూడి గాంధీ



శేరిలింగంపల్లి జూన్ 16 (విజన్ ఆంధ్ర): ఆల్విన్ కాలనీ డివిజన్ పరిధిలోని ఇంద్రా నగర్, సాయి చరణ్ కాలనీల లో నెలకొన్న పలు సమస్యలు మరియు చేపట్టవలసిన పలు అభివృద్ధిపనుల పై కార్పొరేటర్ దొడ్ల వెంకటేష్ గౌడ్ ఇంజనీరింగ్ విభాగం మరియు జలమండలి అధికారులతో కలిసి పాదయాత్ర చేసిన PAC చైర్మన్ ఆరెకపూడి గాంధీ. ఈ సందర్భంగా ఇంద్రా నగర్ మరియు సాయి చరణ్ కాలనీల వాసులు మాట్లాడుతూ కాలనీ లో మౌలిక వసతులు కలిపించినదుకు ప్రత్యేక కృతజ్ఞతలు తెలియచేస్తున్నాం అని అదేవిధంగా కాలనీ లో అసంపూర్తిగా మిగిలిపోయిన సీసీ రోడ్లు వేయాలని,డ్రైనేజి వ్యవస్థ ను మరియు మంచి నీటి వ్యవస్థ ను మెరుగుపర్చలని, PAC చైర్మన్ దృష్టికి తీసుకు రావడం జరిగినది. ఈ సందర్భంగా మాట్లాడుతూ ఇంద్రా నగర్ మరియు సాయి చరణ్ కాలనీల వాసుల విజ్ఞప్తి మేరకు ఈ రోజు కాలనీ లో పాదయాత్ర చేయడం జరిగినది అని , ఇంద్రా నగర్ మరియు సాయి చరణ్ కాలనీల లో నెలకొన్న అసంపూర్తిగా మిగిలిపోయిన రోడ్ల సమస్యను త్వరితగతిన పరిష్కరిస్తామని. త్వరలనే సీసీ రోడ్డు ఏర్పాటు చేస్తామని, త్వరలోనే సీసీ రోడ్ల పనులకు శంకుస్థాపన చేసుకుందాం అని, కాలనీ లో అన్ని రకాల మౌలిక వసతులు కలిపించామని, అసంపూర్తిగా మిగిలిపోయిన రోడ్లను అతి త్వరలో చేపట్టి ప్రజలకు అందుబాటులో కి తీసుకువస్తామని, కాలనీ లో మంచి వాతావరణం కల్పిస్తామని, ప్రజలకు ఎటువంటి ఇబ్బంది లేకుండా సుఖవంతమైన ప్రయాణానికి బాటలు వేస్తామని అన్ని రోడ్ల ను దశల వారిగా చెప్పటి పూర్తి స్థాయిలో రోడ్ల నిర్మాణం పనులు చేపట్టి ప్రజలకు అందుబాటులో కి తీసుకువస్తామని, డ్రైనేజి వ్యవస్థను మెరుగుపరుస్తామని, పొంగుతున్న మ్యాన్ హెూల్ ల వద్ద పునరుద్ధరణ చేస్తామని, సమస్యను త్వరలోనే పరిష్కరిస్తామని PAC చైర్మన్ తెలియచేసారు , మంచి నీటి వ్యవస్థను మెరుగుపరుస్తామని , కాలనీల వాసులకు చక్కటి ఆహ్లాదకరమైన వాతావరణం కల్పిస్తామని అసంపూర్తిగా మిగిలిపోయిన రోడ్లు, డ్రైనేజీ పనులు వెంటనే చేపట్టి ప్రజలకు ఉపశమనం కలిగేలా చూడలని, సమస్యను త్వరలోనే పరిష్కరించాలని అధికారులకు తెలియచేసారు. అదేవిధంగా ఏ చిన్న సమస్య వచ్చిన తన దృష్టికి గాని, కార్పొరేటర్ దృష్టికి గాని తీసుకువస్తే తప్పకుండా పరిష్కరిస్తానని ,ఎల్లవేళలో మీకు అందుబాటులో ఉంటానని, మీకు అన్ని విధాలుగా అండగా ఉంటానని PAC చైర్మన్ గాంధీ తెలియచేసారు. ఈ కార్యక్రమంలో GHMC ఇంజనీరింగ్ విభాగం అధికారులు AE శ్రావణి, వర్క్ ఇన్స్పెక్టర్ రవి కుమార్, జలమండలి వర్క్ ఇన్స్పెక్టర్ నాగరాజు, SRP సత్యనారాయణ, SRP నాయక్ మరియు నాయకులు, కార్యకర్తలు, మహిళలు మరియు కాలనీల అసోసియేషన్ సభ్యులు, కాలనీల వాసులు పాల్గొన్నారు.



# జిహెచ్ఎంసి అక్రమ నిర్మాణాలపై పలు ఫిర్యాదులు

టౌన్ ప్లానింగ్ సెక్షన్ అధికారులు అక్రమ నిర్మాణదారులకు నోటీసులు అందజేసి, వారిని భయభ్రాంతులకు గురి చేస్తూ, అక్రమ నిర్మాణదారుల నుండి అందిన కాడికి దండుకుంటున్నారని స్థానికుల నుండి విమర్శలు మెండుగానే వినిపిస్తున్నాయి. ఎవరైనా టౌన్ ప్లానింగ్ సెక్షన్ అధికారులను అక్రమ నిర్మాణాలపై ప్రశ్నిస్తే, ఎన్ఫోర్స్మెంట్ అధికారులకు పంపించాము తదుపరి చర్యలు వారే చూసుకుంటారు అంటూ దాటవేసే సమాధానాలు చెప్పడం ఇక్కడి అధికారులకు పరిపాటిగా మారింది.

జిహెచ్ఎంసి ఆదాయానికి భారీ గండి

గాజులరామారం సర్కిల్ పరిధిలో జరుగుతున్న అక్రమ నిర్మాణాలతో జిహెచ్ఎంసి ఆదాయానికి భారీగా గండి పడుతుందని స్థానికులు ఆరోపిస్తున్నారు. జిహెచ్ఎంసి ఇచ్చే జీతాలు తీసుకుంటున్న అధికారులు అక్రమ నిర్మాణాలను అడ్డుకోవాల్సింది పోయి, అక్రమ నిర్మాణదారులతో చేతులు కలిపి అందిన కాడికి దండుకుంటున్నారని ఆరోపిస్తున్నారు. అక్రమ సంపాదనతో కోట్లకు పడగెత్తుతున్నారని స్థానికుల నుండి విమర్శలు వెలబడుతున్నాయి. గాజులరామారం సర్కిల్లో సెక్షన్ అధికారులు మారుతున్నారు కానీ అక్రమ నిర్మాణాలు మాత్రం ఆగడం లేదని స్థానికులు ఆవేదన చెందుతున్నారు. సోమవారం జరిగిన ప్రజావాణి కార్యక్రమంలో కూడా గాజులరామారం సర్కిల్లో జరుగుతున్న అక్రమ నిర్మాణాలపై పలు ఫిర్యాదులు సైతం అందాయి. కావున ఇప్పటికైనా జోనల్ కమిషనర్




స్పందించి గాజులరామారం సర్కిల్లో చేపడుతున్న అక్రమ నిర్మాణాలపై చర్యలు తీసుకోవాలని పలువురు కోరుతున్నారు.

# పేదల సంక్షేమంకోసం పని చేస్తున్న ప్రభుత్వంపై విమర్శలా

### బీఆర్ ఎస్ బీజేపీలపై డీసీసీబీ చైర్మన్ అడ్డిబోజారెడ్డి ఆగ్రహం



ఆదిలాబాద్ జిల్లా ప్రతినిధి, జూన్ 16, (విజన్ ఆంధ్ర) పేదలకు ఇచ్చిన హామీలను నెరవేర్చేందుకు రాష్ట్ర ప్రభుత్వం కృషి చేస్తోందని... డీసీసీబీ చైర్మన్ అడ్డి భోజారెడ్డి అన్నారు. సోమవారం ఆదిలాబాద్ జిల్లా కేంద్రంలో స్థానిక కంది శ్రీనివాస రెడ్డి క్యాంపు ఆఫీసు ప్రజా సేవ భవన్ లో ఏర్పాటు చేసిన మీడియా సమావేశంలో ఆయన పాల్గొని మాజీ మంత్రి జోగురామన్న చేసిన వ్యాఖ్యలను ఖండించారు. అధికారంలోకి వచ్చిన పద్దెనిమిది నెలల కాలంలోనే ప్రజలకు అన్ని విధాలా న్యాయం చేసేలా పాలన కొనసాగిస్తున్నట్లు పేర్కొన్నారు. గత పదేళ్లు పాలించిన బీఆర్ ఎస్ ఏం చేసిందని కాంగ్రెస్ ప్రభుత్వంపై విమర్శలు గుప్పిస్తోందన్నారు. లక్షల కోట్లు అప్పు మిగిల్చడం తప్ప అభివృద్ధి లేదన్నారు. కాంగ్రెస్ ప్రభుత్వం నిరుపేదలకు ఇచ్చిన హామీలను అమలు చేసేందుకు విశేష కృషి చేస్తోందన్నారు. గ్రామాల్లో ఇందిరమ్మ ఇండ్ల నిర్మాణంతో పాటు మహిళలకు ఉచిత బస్సు, రెండు వందల యూనిట్ల కరెంటు ఫ్రీ ఇస్తున్నామని తెలిపారు. మరోవైపు కేంద్రం గ్యాస్ ధరల్ని పెంచి పేదవాళ్లను మోసం చేస్తే తమ ప్రభుత్వం అయిదు వందల రూపాయలకే గ్యాస్ ఇస్తుందన్నారు. ఎవరూ చేయని విధంగా 21వేల కోట్ల రుణమాఫీ చేసినా ఇంకా విమర్శలు మాత్రం చేస్తున్నారన్నారు.త్వరలోనే రైతు భరోసాతో పాటు జొన్నకొనుగోళ్లకు సంబంధించి కూడా నిధులు విడుదల కానున్నాయన్నారు.ఈ మీడియా సమావేశంలో కాంగ్రెస్ సీనియర్ నాయకులు గిమ్మ సంతోష్ రావు,ఐ.ఎన్.టి. యూ. సి జిల్లా అధ్యక్షులు మునిగెల నర్సింగ్, మైనారిటీ నాయకులు ఎం.ఏ షకీల్, బూర్ల శంకరయ్య, దాసరి ఆశన్న, దొగ్గలి రాజేశ్వర్,యాల్ల పోతా రెడ్డి, ఎల్మ రామ్ రెడ్డి,సంతోష్, ఎల్చల్వార్ సురేందర్, అంజద్ ఖాన్, అశోక్,భూమన్న, దిలీప్, సిరాజ్, మోహిన్,ఇర్ఫాన్, కాంబ్లే విట్టల్,నలిమెల పోతా రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

# అన్నదాతకు అభయం.. రైతు నేస్తం! - ఆడే గజేందర్

### నేరడిగొండ లోని రైతు వేదికలో 'రైతు నేస్తం' కార్యక్రమానికి రైతులు, నాయకులు, పాల్గొన్న - బోథ్ నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ ఇంఛార్జి ఆడే గజేందర్




నేరడిగొండ, జూన్ 16, (విజన్ ఆంధ్ర ) ఆదిలాబాద్ జిల్లా నేరడిగొండ మండల కేంద్రంలో స్థానిక రైతు వేదిక లో నిర్వహించిన రైతు నేస్తం కార్యక్రమంలో ఆడే గజేందర్ పాల్గొని ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ... ఆధునిక సాంకేతిక పరిజ్ఞానం ద్వారా రైతులకు సాగులో సలహాలు, సూచనలు చేసేందుకు ప్రభుత్వం నూతన ఒరవడికి శ్రీకారం చుట్టింది. రైతునేస్తం కార్యక్రమం పేరిట వీడియో కాన్ఫరెన్స్ ద్వారా అన్నదాతలకు సమస్త సమాచారం అందిస్తోంది. దీంతో సాగుకు సంబంధించి అన్ని శాఖ అధికారులతో రైతులు నేరుగా మాట్లాడే వెసులుబాటు కలిగింది. రైతులు తమ సందేహాలను నివృత్తి చేసేందుకు అవకాశం ఏర్పడిందనీ అయన తెలిపారు. ఇప్పటికే రాష్ట్ర ప్రభుత్వం వ్యవసాయరంగానికి అత్యధిక ప్రాధాన్యత ఇచ్చి, అధికారంలోకి వచ్చిన ఒకటిన్నర సంవత్సరం లోనే దాదాపు 78వేల కోట్లు రైతు సంక్షేమానికి ఖర్చు చేసిన విషయాన్ని గుర్తుచేశారు. రేవంత్ రెడ్డి పాలనలో రైతాంగం సుభిక్షంగా ఉండేందుకు ఏ రాష్ట్ర ప్రభుత్వం అమలుచేయని పథకాలను ఇప్పటికే అమలు చేశామన్నారు. రుణమాఫీ, సన్న ధాన్యానికి బోనస్, అన్ని రకాల పంటలను మద్ధతు ధరకు కొనుగోలు, అన్ని పంటలకు సబ్సిడీపై సూక్ష్మ సేద్య పరికరాల సరఫరా వంటివి చేస్తున్నాము.. అని తెలిపారు ఈ కార్యక్రమంలో బోథ్ వ్యవసాయ మార్కెట్ కమిటీ ఉపాధ్యక్షులు ఆడే వసంత్ రావు , రైతులు ఏనుగు లక్ష్మారెడ్డి, ఏలేటి జీవన్ రెడ్డి ,షేర్ సింగ్ ,ప్రకాష్ ,సంతోష్, రాథోడ్ సుభాష్, ఓంకార్,గండ్ల బోజన్న, ఏవో కృష్ణవేణి, ఎంపీఓ లక్ష్మణ్, ఏఈవో శ్యాం, సౌజన్య, కుమారి .. పాక్స్ చైర్మన్ మందుల రమేష్ , నాయకులు నియోజకవర్గ యూత్ అధ్యక్షులు బద్దం పోతారెడ్డి కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు ఏలేటి రాజశేఖర్ రెడ్డి ,నాయుడి రవి,మాజీ సర్పంచ్ ఆడే జనార్ధన్,యండి సద్దాం, మౌలానా, నడికుంట ప్రవీణ్, యాటకర్ల నారాయణ, షబ్బీర్, కుర్మే మహేందర్ , జాదవ్ కపిల్ దేవ్, రైతులు, అధికారులు, నాయకులు పాల్గొన్నారు.

# సెల్ ఫోన్ దొంగతనానికి యత్నించిన వ్యక్తి అరెస్ట్ - అదిలాబాద్ వన్ టౌన్ సిఐ బి సునీల్ కుమార్

**ఒకటో పట్టణ పోలీస్ స్టేషన్లో కేసు నమోదు, రిమాండ్.**
**బాధితుడి వద్ద నుండి సెల్ఫోన్ దొంగతనం ప్రయత్నం,**
**వెంబడించి పట్టుకున్న స్థానికులు,**
**పోలీస్ స్టేషన్లో అప్పగింత.**

ఆదిలాబాద్ జిల్లా ప్రతినిధి, జూన్ 16,( విజన్ ఆంధ్ర) ఆదిలాబాద్ ఒకటో పట్టణ సీఐ బి సునీల్ కుమార్ తెలిపిన వివరాల ప్రకారం... ఆదివారం సాయంత్రం 6:30 గంటల సమయంలో ఎన్టీఆర్ కూడలి ప్రదేశంలో ఫిర్యాదు దారు ఖందేల్వార్ రాజకుమార్ శర్మ, సంజయ్ నగర్ తెలిపిన వివరాల ప్రకారం ఒక వ్యక్తి ఫిర్యాదు జేబులో నుండి సెల్ ఫోను లాక్కోవడానికి ప్రయత్నించిన సమయంలో ఫిర్యాదుదారు వెంటనే అప్రమత్తమై నిందితుడిని పట్టుకోవడానికి ప్రయత్నిస్తే పారిపోవడానికి ప్రయత్నించడం జరిగింది, వెంటనే ఫిర్యాదుదారు స్థానికులు వెంబడించి పట్టుకొని ఒకటో పట్టణ పోలీస్ స్టేషన్లో అప్పగించడం జరిగింది. ఈ సందర్భంలో నిందితుడిపై కేసు నమోదు చేసి ఈరోజు అరెస్టు చేసి రిమాండ్కు పంపడం జరిగిందని తెలిపారు. నిందితుడి వివరాలు షారుక్ ఖాన్ తండ్రి హమీద్ ఖాన్, నివాసం చిలుకూరి లక్ష్మీ నగర్ ఆదిలాబాద్ గా తెలిపారు. నేరాలు కు పాల్పడే వారిపై కఠిన చర్యలు తీసుకోబడతాయని హెచ్చరించారు.



# పాలస్తీనా - ఇరాన్ లపై యుద్ధ దాడులు అమెరికా సామ్రాజ్యవాద కుట్రలో భాగమే



శేరిలింగంపల్లి జూన్ 14 (విజన్ ఆంధ్ర): శేరిలింగంపల్లి నియోజకవర్గ పరిధిలోని మాతృశ్రీ నగర్ కాలనీకి చెందిన విద్యార్థి కె. జీవన్ సాయికుమార్ S/O గంగాధర నాగకుమార్ NEET-2025లో అఖిల భారత స్థాయిలో 18వ ర్యాంకు సాధించడం మరియు రెండు తెలుగు రాష్ట్రాలలో టాపర్‌గా నిలవడం పట్ల ఆయన కఠినమైన శ్రమకు మరియు అంకితభావాన్ని ప్రశంశిస్తు ఆయనను శాలువా తో సత్కరించి అభినందనలు తెలియజేసారు టీపిసిసి రాష్ట్ర ప్రధాన కార్యదర్శి, శేరిలింగంపల్లి నియోజకవర్గ కంగ్రెస్ పార్టీ ఇంచార్జి మరియు స్టాండింగ్ కమిటీ మెంబెర్ జగదీశ్వర్ గౌడ్ . భవిష్యత్తులో కూడా ఆయన ఉత్తమ విజయాలు సాధించాలని కోరుకుంటూ శుభాకాంక్షలు తెలియజేసారు. ఆయనకు ఈ విజయయాత్రలో అండగా నిలిచిన తల్లిదండ్రులకు హృదయపూర్వక అభినందనలు తెలియజేసారు.

## నేడు ఇబ్రహీంపట్నం ఖాల్సాలో రెవెన్యూ సదస్సు

ఇబ్రహీంపట్నం, జూన్ 16 (విజన్ ఆంధ్ర ) : నేడు మంగళవారం ఇబ్రహీంపట్నం ఖాల్సాలో భూ రెవెన్యూ సదస్సు నిర్వహించడం జరుగుతుందని ఇబ్రహీంపట్నం డిప్యూటీ తహశీల్దార్ శ్రీనివాస్ సోమవారం ఒక ప్రకటనలో వెల్లడించారు. నేడు ఇబ్రహీంపట్నం ఖాల్సా రెవిన్యూకు సంబంధించి భూ భారతి సదస్సు నిర్వహించడంజరుగుతుందన్నారు. కావున చర్లపటేల్ గూడ, ఉప్పరిగూడ, కర్ణాగుడ గ్రామ పంచాయతీల, ఇబ్రహీంపట్నం మున్సిపాలిటీలో గల ఖాల్సా రెవిన్యూలో భూ సమస్యలున్న రైతులు ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోగలరని కోరారు. భూ రెవెన్యూ సదస్సులను రైతులు సద్వినియోగం చేసుకుని, తమ సమస్యలను పరిష్కరించుకోవాలని సూచించారు.

**ఇజ్రాయిల్ ను - ఉక్రేనియన్ ప్రోత్సాహిస్తున్న**
**- అమెరికా బారీ మూల్యం చెల్లించాల్సి వస్తుంది**
**ప్రజా సమస్యలపై పోరాటాలను ఉధృతం చేయాలి**
**యంసిపిఐ (యు) గ్రేటర్ హైదరాబాద్**
**జిల్లా కమిటీ సమావేశంలో**
**రాష్ట్ర కార్యదర్శి గాదగోని రవి పిలుపు**



శేరిలింగంపల్లి జూన్ 16 (విజన్ ఆంధ్ర): ది:-16-6-2025 రోజున యంసిపిఐ(యు) గ్రేటర్ హైదరాబాద్ జిల్లా కమిటీ సమావేశం మియాపూర్ యం ఎ నగర్ ఆఫీసు లో కామ్రేడ్ కర్ర దానయ్య అధ్యక్షతన జరిగింది . ఈ సమావేశానికి ముఖ్య అతిథిగా హాజరైన యంసిపిఐ(యు) రాష్ట్ర కార్యదర్శి గాదగోని రవి మాట్లాడుతూ నేడు ప్రపంచ వ్యాప్తంగా సామ్రాజ్యవాదం - పెట్టుబడి దారీ విధానం సంక్షోభం లో చిక్కు కొని ఆ విధానం అనుసరిస్తున్న అమెరికా అనేక ఆర్థిక సమస్యలతో అంతరంగిక సమస్యలతో కొట్టుమిట్టాడుతున్న కారణంగా అమెరికా అధ్యక్షుడు ట్రంప్ అనేక దేశాల పై ఆర్థిక సుంకాలు, ట్యాక్సీలు విధిస్తూ అభివృద్ధి చెందుతున్న దేశాలలో అంతరంగిక సమస్యలను ఎగదోసి, సరిహద్దు దేశాలతో సమస్యలను ఎగదోసి సామ్రాజ్య వాద, పెట్టుబడి దారీ దేశాలు యుద్ధ వాతావరణం కల్పించి యుద్దాలు చేస్తున్న తీరు భారత దేశం - పాకిస్తాన్ సమస్య, ఉక్రెయిన్ - రష్యా యుద్ధం ఇజ్రాయిల్ - పాలస్తీనా గాజా యుద్ధ సమస్య, నేడు ఇజ్రాయెల్ ఇరాన్ పై సాగిస్తున్న యుద్ధ దాడులు యావత్ సామ్రాజ్య వాద, పెట్టుబడి దారీ దేశాలు పేద, వర్తమాన అభివృద్ధి చెందుతున్న దేశాలలో దోపిడీ ని పెంచి పోషిస్తున్న తీరు అంతర్గత సమస్యలను పోషించి నేడు పతనం చెందుతున్న తీరు తో యుద్ధాలను ఎగదోయటం జరుగుతుంది అని ఆ క్రమంలోనే నేడు ప్రపంచంలో వివిధ దేశాల్లో జరుగుతున్న యుద్ధ పరిస్థితులు దెబ్బ తింటున్న సామ్రాజ్యవాదం - పెట్టుబడి దారీ వ్యవస్థ ను తేటతెల్లం చేస్తుంది అని దీనికి ప్రత్యామ్నాయం సోషలిస్టు వ్యవస్తె తప్ప ఈ పెట్టుబడి దారీ, సామ్రాజ్య వాద వ్యవస్థ కాదని అందుకు అనుగుణంగా ప్రపంచ పరిణామాలు స్పష్టం చేస్తున్నాయి అని, ప్రజలు ప్రజా ఉద్యమాల ద్వారా ఈ దోపిడీ పెట్టుబడి దారీ వ్యవస్థ ను కూల్చాలని పిలుపు నిచ్చారు. దేశంలో బిజెపి గత పదకొండు సంవత్సరాల పాలనలో దేశాభివృద్ధికి రాజకీయాలకు అతీతంగా, మతాలకు అతీతంగా పని చేయకుండా విద్వేష రాజకీయాలను, మతోన్మాద రాజకీయాలను చేస్తున్న తీరు తో ప్రపంచం ముందు తలవంపుల పాలు కావడం జరుగుతుంది అని దీనికి వ్యతిరేకంగా పీడిత ప్రజా ఉద్యమాలను ఉధృతం చేయాలని పిలుపునిచ్చారు. యంసిపిఐ ( యు) వ్యవస్థాపక నేత అమరజీవి కామ్రేడ్ మద్ది కాయల ఓంకార్ శతజయంతి వార్షికోత్సవాలలో బాగంగా జూన్ 20 నుంచి జిల్లా వ్యాప్తంగా పౌరహక్కుల పరిరక్షణ - ఓంకార్ పాత్ర అనే అంశంపై రౌండ్ టేబుల్ సమావేశం లు నిర్వహించాలని సమావేశం నిర్ణయించింది. రాష్ట్ర ప్రభుత్వం ఎన్నికలకు ముందు చేసిన వాగ్దానాలను అమలు చేయాలని జూన్ 28 వ తేదీన తహసీల్దార్ ఆఫీసు ల ముందు పెద్ద ఎత్తున ధర్నాలు చేయాలని నిర్ణయించింది. కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు ప్రజా సమస్యలపై అనుసరిస్తున్న సాచవేత విధానానికి వ్యతిరేకంగా గ్రామ, వార్డు స్తాయి లో ప్రజా ఉద్యమాలను పెద్ద ఎత్తున నిర్మాణం చేయాలని పిలుపునిచ్చారు. ఈ సమావేశం లో యంసిపిఐ(యు) రాష్ట్ర కార్యదర్శి వర్గ సభ్యులు వనం సుధాకర్, జిల్లా సహాయ కార్యదర్శి తుడుం అనిల్ కుమార్, కమిటీ సభ్యులు కుంభం సుకన్య, వి.తుకారాం నాయక్,తాండ్ర కళావతి, పి . భాగ్యమ్మ, అంగడి పుష్ప, టి. నారాయణ, విమల , యల్. రాజు, వై, రాంబాబు, పి. శ్యాంసుందర్, ఇస్లావత్ దశరత్ నాయక్ తదితరులు పాల్గొన్నారు.

# 'జయహో తెలంగాణ' పేరిట తెలంగాణ ఆవిర్భావ వేడుకలు

### -పాల్గొన్న కేంద్ర మాజీ మంత్రి డాక్టర్ సముద్రాల వేణుగోపాల చారి




హైదరాబాద్, జూన్ 16 (విజన్ ఆంధ్ర) : తెలంగాణ అభివృద్ధిలో వాతావరణ పరిశుధ్యం పర్యావరణ పరిరక్షణ కూడా భాగమేనని కేంద్ర మాజీ మంత్రి డాక్టర్ సముద్రాల వేణుగోపాల చారి అన్నారు. ప్రభుత్వం మాత్రమే కాక ప్రజలు అందరూ తమ బాధ్యతగా భావించాలన్నారు. రవీంద్రభారతి ప్రధాన వేదికపై గ్లోబల్ ఈవెంట్స్ నిర్వహణలో అంతర్జాతీయ పర్యావరణ దినోత్సవం, 'జయహో తెలంగాణ' పేరిట తెలంగాణ ఆవిర్భావ దినోత్సవం జరిగాయి. నాట్య గురువులు శ్రీపాద ధనలక్ష్మి, కళ్యాణి శేఖర్, అనుష నేహా పట్నాయక్, తేజశ్రీ తదితరులు సంగీత గురువులు కళ్యాణి భువనేశ్వరి, శిరీష రమణి తదితరులు శిష్య బృందం తెలంగాణ ఉద్యమ పర్యావరణ పరిరక్షణ ప్రబోధిత జానపద శాస్త్రీయ నాట్యాలు గీతలతో వేదికను రస రంజితం చేశారు. అనంతరం జరిగిన సభా కార్యక్రమంలో ముఖ్య అతిథిగా డాక్టర్ సముద్రాల వేణుగోపాలాచారి పాల్గొని కళా కారులను సత్కరించి మాట్లాడారు. ప్రపంచ వ్యాప్తంగా నేడు వాతావరణ కాలుష్యం పెరుగుతోందని దీనివల్ల పలు ఉపద్రవాలు సంభవించి కోట్ల జీవులకు ప్రాణ హాని కలుగుతోంది అన్నారు. పర్యావరణ పరిరక్షణకు ప్రతి వారూ ప్రతిన పూనాలి అని ఆయన చెప్పారు. జయ జయ తెలంగాణా గీతం నేడు తెలంగాణ నేలపై నిత్యం ప్రతిధ్వనిస్తుందని చెప్పారు. భారత్ వరల్డ్ రికార్డ్స్ స్థాపకుడు రమణారావు అధ్యక్షత వహించి మాట్లాడుతూ సామాజిక ప్రయోజన కార్యక్రమాలు కళలు ద్వారా ప్రచారం చేయాలని కోరారు. ఈ సందర్భంగా హాజరైన జబర్దస్త్ నటుడు గడ్డం నవీన్ ను వేదికపై సముద్రాల వేణుగోపాలాచారి, లయన్ కదిరి వెంకట రమణారావు, చకిలం సుధాకర్, పటాస్ ప్రవీణ్ తదితరులు ఘనంగా సన్మానించారు. ఈ కార్యక్రమంలో నాట్య గురువులు శ్రీపాద ధనలక్ష్మి, కళ్యాణి శేఖర్ సర్వసుద్ధి, అనూష తమ్మినేని, నేహా పట్నాయక్, తేజశ్రీ, సంస్కృతి ముదుల్కర్, వందన మృదుల రాణి, సంగీత గురువులు నిమ్మగడ్డ కళ్యాణి, కెఎస్ఎల్.భువనేశ్వరి, శిరీష ఆత్మకూరు, రమణి జంధ్యాల, డాక్టర్ మజ్జి సాయి లక్ష్మి తదితరులు పాల్గొన్నారు.

# రైతు నేస్తం కార్యక్రమాన్ని సద్వినియోగం చేసుకోవాలి


**రూరల్ ఎమ్మెల్యే డాక్టర్ భూపతిరెడ్డి**
**ప్రారంభోత్సవ కార్యక్రమంలో పాల్గొన్న కలెక్టర్**



నిజామాబాద్, జూన్ 16 ( విజన్ ఆంధ్ర): నిజామాబాద్ అన్నదాతకు ఆలంబనగా నిలిచేందుకు రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా అమలు చేస్తున్న రైతు నేస్తం కార్యక్రమాన్ని ప్రతి రైతు సద్వినియోగం చేసుకోవాలని నిజామాబాద్ రూరల్ శాసన సభ్యులు డాక్టర్ ఆర్.భూపతిరెడ్డి సూచించారు. రైతు వేదికలకు వీడియో కాన్ఫరెన్స్ వ్యవస్థను అనుసంధానం చేస్తూ నూతనంగా ఆడియో, విజువల్ వ్యవస్థను అందుబాటులోకి తెచ్చిన వాటిని రాష్ట్ర ముఖ్యమంత్రి ఏ.రేవంత్ రెడ్డి సోమవారం రంగారెడ్డి జిల్లా రాజేంద్రనగర్ లోని ఆచార్య జయశంకర్ వ్యవసాయ విశ్వ విద్యాలయం నుండి వర్చువల్ విధానం ద్వారా ప్రారంభోత్సవం చేశారు. అదేవిధంగా రైతు భరోసా కింద రైతుల ఖాతాలలో మలి విడత నగదు బదిలీకి సీ.ఎం లాంఛనంగా శ్రీకారం చుట్టారు. తొమ్మిది రోజులలో రైతుల బ్యాంకు ఖాతాల్లో రూ. 9 వేల కోట్లు జమ చేస్తామని ముఖ్యమంత్రి వెల్లడించారు. నిజామాబాద్ జిల్లా జక్రాన్ పల్లి మండలం అర్గుల్ రైతు వేదిక నుండి రూరల్ ఎమ్మెల్యే డాక్టర్ ఆర్.భూపతి రెడ్డి, కలెక్టర్ టి.వినయ్ కృష్ణారెడ్డి, ఇతర వ్యవసాయ, అనుబంధ శాఖల అధికారులు పాల్గొన్నారు. ఈ కార్యక్రమం ద్వారా ముఖ్యమంత్రితో పాటు ఉప ముఖ్యమంత్రి భట్టి విక్రమార్క, వ్యవసాయ శాఖ మంత్రి తుమ్మల నాగేశ్వరరావు, పొన్నం ప్రభాకర్, ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి రామకృష్ణా రావు తదితరుల సందేశాలను, ఆదర్శ రైతుల అనుభవాలను వీడియో కాన్ఫరెన్స్ ద్వారా స్థానిక రైతులతో కలిసి వీక్షించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే భూపతిరెడ్డి స్థానిక రైతులను ఉద్దేశించి మాట్లాడుతూ, ఆధునిక సాంకేతికతను సాగు రంగానికి అనుసంధానం చేస్తూ, రైతుల సమస్యలను సత్వరమే పరిష్కరించాలనే ఉద్దేశ్యంతో ప్రభుత్వం రైతు నేస్తం కార్యక్రమాన్ని చేపట్టిందని, సాగు రంగంలో ఇది సరికొత్త విప్లవానికి ఇది నాందిగా నిలుస్తుందని అన్నారు. తొలివిడతగా 110 రైతు వేదికలకు వీడియో కాన్ఫరెన్స్ వ్యవస్థను సమకూర్చడం జరిగిందని, ప్రస్తుతం రాష్ట్ర వ్యాప్తంగా గల 2600 రైతు వేదికలకు దీనిని విస్తరించారని తెలిపారు. జిల్లాలో తొలి విడతలో 31 రైతు వేదికలో వీడియో కాన్ఫరెన్స్ వసతి ఉండగా, ప్రస్తుతం కొత్తగా మరో 49 రైతు వేదికలలో ఈ విధానం అందుబాటులోకి వచ్చిందని వివరించారు. వీటి ద్వారా రైతులు ప్రతి మంగళవారం నిష్ణాతులైన వ్యవసాయ శాస్త్రవేత్తలు, అధికారులను సంప్రదించి తమ సమస్యలను వారి దృష్టికి తెచ్చి పరిష్కరించుకునే వెసులుబాటు ఏర్పడిందని అన్నారు. ప్రధానంగా పంటల సాగుకు అయ్యే పెట్టుబడిని తగ్గించుకోవడం, నూతన వంగడాల తయారీ, అధిక దిగుబడులను సాధించేందుకు పాటించాల్సిన పద్ధతులపై సలహాలు, సూచనలు, మెళకువలు తెలుసుకునేందుకు రైతు నేస్తం ఎంతగానో దోహదపడుతుందని సూచించారు. నేటి పరిస్థితుల్లో రైతులు సేంద్రీయ వ్యవసాయం, పంట మార్పిడిపై ప్రత్యేక దృష్టిని కేంద్రీకరించాల్సిన ఆవశ్యకత ఉందన్నారు.

రైతాంగాన్ని ఆదుకోవాలనే సంకల్పంతో ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి నేతృత్వంలోని ప్రజా ప్రభుత్వం రూ. 21వేల కోట్ల రుణ మాఫీ చేసిందని గుర్తు చేశారు. ఇందులో భాగంగా నిజామాబాద్ జిల్లా రైతాంగానికి రూ. 755.29 కోట్ల మేర లబ్ది చేకూరగా, అందులో అత్యధికంగా తాను ప్రాతినిధ్యం వహిస్తున్న నిజామాబాద్ రూరల్ నియోజకవర్గం రైతులకు రూ. 205 కోట్ల లబ్ది చేకూరిందని హర్షం వెలిబుచ్చారు. రుణమాఫీ ద్వారా జిల్లాలో 25 లక్షల మంది రైతులు ప్రయోజనం పొందారని అన్నారు. సన్నాలకు బోనస్ చెల్లింపుల్లోనూ నిజామాబాద్ జిల్లా రైతాంగానికి రాష్ట్రంలోనే అత్యధికంగా రూ. 1158.63 కోట్ల చెల్లింపులు జరిగాయని అన్నారు. ఇటీవలే సేకరించిన రబీ ధాన్యానికి సంబంధించి కూడా త్వరలోనే ప్రభుత్వం రైతుల ఖాతాలలో బోనస్ జమ చేస్తుందని భరోసా కల్పించారు.
ప్రభుత్వం అందిస్తున్న తోడ్పాటును సద్వినియోగం చేసుకుని ప్రతి రైతు ఆర్థికాభివృద్ధి సాధించాలని ఎమ్మెల్యే ఆకాంక్షించారు. తక్కువ విస్తీర్ణంలో, తక్కువ పెట్టుబడితో ఆధునిక సాగు విధానాలను అవలంబిస్తూ అధిక దిగుబడులు సాధించాలని సూచించారు. ఈ కార్యక్రమంలో ఆర్మూర్ ఆర్డీఓ రాజాగౌడ్, జిల్లా వ్యవసాయ అధికారి వీరాస్వామి, ఐడీసీఎంఎస్ మాజీ చైర్మన్ మునిపల్లి సాయిరెడ్డి, శేఖర్ గౌడ్, సొసైటీల చైర్మన్ లు, వ్యవసాయ, అనుబంధ శాఖల అధికారులు, ఆదర్శ రైతులు పాల్గొన్నారు.

# ఫాదర్స్ డే చిత్రాన్ని ప్రారంభించిన డాబర్ సియెన్స్




అంకుర్ అగర్వాల్ అభివృద్ధి చేయగా నవ్య చతుర్వేది రచన, దర్శకత్వం వహించారని తెలిపారు.

హైదరాబాద్, జూన్ 16 (విజన్ ఆంధ్ర) : ఫాదర్స్ డే సందర్భంగా న్యూట్రాస్యూటికల్, వెల్నెస్ రంగంలోకి కంపెనీ కొత్త వ్యూహాత్మక ప్రయత్నంగా సియెన్స్ 'కాంప్లిమెంట్స్ హి నెవర్ హియర్డ్' అనే హృదయాన్ని కదిలించే ఫాదర్స్ డే చిత్రాన్ని ప్రారంభించిన్నట్లు డాబర్ ఇండియా లిమిటెడ్‌లోని కస్టమర్ మార్కెటింగ్, ఈకామ్ ఇన్నోవేషన్స్ హెడ్ ప్రత్యూష్ గుప్తా సోమవారం ఒక ప్రకటనలో పేర్కొన్నారు. ఈ ప్రచారం సంభాషణను శారీరక ఆరోగ్యం నుండి భావోద్వేగ దృశ్యమానతకు మార్చడం ద్వారా స్వీయ సంరక్షణ ఆలోచనను పునర్ నిర్వచిస్తుందన్నారు. డాబర్ ఇండియా లిమిటెడ్ ఆర్గనైజ్డ్ ట్రేడ్ సౌత్ బిజినెస్ హెడ్ స్మెర్త్ ఖన్నా మాట్లాడుతూ ఈ శక్తివంతమైన చిత్రాన్ని సియన్స్ కోసం డిజిటల్ మార్కెటింగ్ ఏజెన్సీ అయిన సోషియోహబ్ డాబర్ రూపొందించి అమలు చేసిందన్నారు. ఈ భావనను

# సమస్యలు విని, సత్వరమే పరిష్కరించి, ఫోన్ ద్వారా సంబంధిత సిబ్బందికి సమస్యల పరిష్కారానికి ఆదేశాలు

**బాధితుల సమస్యల పట్ల బాధ్యతాయుతంగా వ్యవహరించాలని పిలుపు**
**ప్రతి సమస్యకు పరిష్కారం చూపాలని ఆదేశం.**
**జిల్లా పోలీసు ముఖ్య కార్యాలయంలో దాదాపు 54 ఫిర్యాదుల స్వీకరణ.**
**సోమవారం ప్రజా ఫిర్యాదుల రోజును నిర్వహించిన జిల్లా ఎస్పీ అఖిల్ మహాజన్.**



ఆదిలాబాద్ జిల్లా ప్రతినిధి, జూన్ 16, (విజన్ ఆంధ్ర) బాధితుల సమస్యల పట్ల బాధ్యతాయుతంగా వ్యవహరించి, తమ పరిధిలో ఉండే ప్రతి ఒక్క సమస్య పరిష్కారానికి పోలీసు సిబ్బంది కృషి చేయాలని జిల్లా ఎస్పీ అఖిల్ మహాజన్ తెలియజేశారు. సోమవారం స్థానిక పోలీసు ముఖ్య కార్యాలయం నందు ప్రజా ఫిర్యాదుల రోజును నిర్వహించిన జిల్లా ఎస్పీ, దాదాపు జిల్లా నలుమూలల నుండి విచ్చేసిన ఫిర్యాదుదారుల సమస్యలను విని వెంటనే సంబంధిత పోలీసు అధికారులకు ఫోన్ ద్వారా సమస్యల ను పరిష్కరించాలని ఆదేశాలను జారీ చేశారు. పోలీసు ముఖ్య కార్యాలయంలో దాదాపు 54 ఫిర్యాదులు సోమవారం రాగా ఓపికగా సమస్యలను విన్న జిల్లా ఎస్పీ సిబ్బందికి పలు సూచనలు చేశారు. ముఖ్యంగా జిల్లా ఎస్పీ వద్దకు వచ్చే ఫిర్యాదులలో భూ సమస్యలతో ప్రజలను మాయమాటలతో నకిలీ రిజిస్ట్రేషన్లు డబల్ రిజిస్ట్రేషన్ లతో మోసం చేసే వ్యక్తుల పై ఫిర్యాదు లు అందాయని వాటిపై సరైన ఆధారాలతో కేసులను నమోదు చేయాలని తెలిపారు. తదుపరి జిల్లాలో వివిధ కారణాలతో పోలీస్ స్టేషన్లలో పెండింగ్లో ఉన్న కేసులపై మరియు భార్యాభర్తల సమస్యలపై మరియు కుటుంబ కలహాలు, తండ్రి కొడుకుల సమస్యల ఫిర్యాదులు, వడ్డీ వ్యాపారుల సమస్యలు, భూ సమస్యలు వాటి పరిష్కారానికి జిల్లా ఎస్పీకి ప్రజలు సంప్రదించడం జరిగింది. ప్రతి సోమవారం జిల్లా పోలీసు ముఖ్య కార్యాలయంలో ప్రజా ఫిర్యాదుల రోజున నిర్వహించడం జరుగుతుందని ప్రజలు సమస్యలపై సంబంధిత పోలీస్ స్టేషన్లలో లేదా నేరుగా జిల్లా ఎస్పీకి ఫిర్యాదులు సమర్పించవచ్చని తెలిపారు. సుదూర ప్రాంతాల వారు జిల్లా ఎస్పీకి వాట్సఅప్ ద్వారా సమాచారం అందించాలంటే లేదా ఫిర్యాదు చేయాలంటే 8712659973 నెంబర్ కు సంప్రదించవచ్చు అని తెలిపారు. ఈ కార్యక్రమంలో సిసి కొండరాజు, ప్రజా ఫిర్యాదుల విభాగం అధికారిని జైస్వాల్ కవిత, సిబ్బంది వామన్ తదితరులు పాల్గొన్నారు.

# ప్రభుత్వాలు మాలలపై పక్షపాత వైఖరిని వీడాలి

**- మాల మహానాడు జిల్లా అధ్యక్షుడు మహేష్**
**- మాలల చైతన్య యాత్ర కరపత్రం ఆవిష్కరణ**

చేవెళ్ల,జూన్ 16 (విజన్ ఆంధ్ర): మాలల హక్కుల సాధన కోసం అలుపెరుగని ఉద్యమం చేస్తామని మాల మహానాడు జిల్లా అధ్యక్షుడు మహేష్ అన్నారు. పల్లె పల్లెకు మాలల చైతన్య యాత్ర కార్యక్రమంలో భాగంగా సోమవారం శంకర్‌పల్లిలో కరపత్రం ఆవిష్కరించారు. ఈ సందర్భంగా మాల మహానాడు జిల్లా అధ్యక్షుడు మహేష్ మాట్లాడుతూ... కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు మాలలపై పక్షపాత వైఖరిని వీడాలని, మాలలు రాజ్యాంగం ద్వారా పొందాల్సిన హక్కులను కోల్పోతున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. ఒక వైపు మాలలపై దాడులు పెరుగుతున్నాయని, మరో వైపు విష ప్రచారం జరుగుతుందన్నారు. వారికి కల్పించాల్సిన హక్కులను న్యాయబద్ధంగా పొందడానికి ప్రభుత్వాలు కృషి చేయాలన్నారు. మాలలంతా ఐక్యమై పోరాటానికి సిద్ధం కావాలని కోరారు. కార్యక్రమంలో సమతా సైనిక్‌దళ్ రాష్ట్ర అధ్యక్షుడు రవీందర్ బౌద్ధ, మాల మహానాడు శంకర్ పల్లి మండల అధ్యక్షుడు ఎన్.వెంకటేష్, ఉపాధ్యక్షుడు ఎం.మల్లికార్జున, ఉపాధ్యాయులు రాములు, అశోక్, శంకర్, ఎం.నర్సింలు, బాలన్న పాల్గొన్నారు.

# మా భూమి మాకు ఇప్పించండి

**ఎమ్మార్వో కార్యాలయం వద్ద**
**భూమి బాధితుల ఆందోళన**

మంచిర్యాల ప్రతినిధి జూన్ 16,(విజన్ ఆంధ్ర): మంచిర్యాల జిల్లా కేంద్రంలోని గర్మిళ్ల శివారు గీతా మందిర్, తిలక్ నగర్ లో ఉన్న వివాదాస్పంగా మారిన సర్వే నంబర్ 290 భూమి సమస్యపై బాధితులు తాసిల్దార్ కార్యాలయం ముందు సోమవారం ఆందోళన చేశారు. ఈ సందర్భంగా భూమి బాధితులు భద్రి శ్రీనివాస్,మల్లారెడ్డి, శోభారాణి, పడాల రవీందర్, మాట్లాడుతూ ముదాం శ్రీనివాస్ పేరు మీద మోసపూరితంగా రిజిస్ట్రేషన్ చేసుకున్న 1.25 గు ల భూమీ నీ వెంటనే రద్దు చేయాలని కోరుతూ ఏప్రిల్ నెలలో డిఐ,ఎంసి, ఆర్ఐ లు వచ్చి సర్వే చేసిన రిపోర్ట్ ను వెంటనే ఇవ్వాలని కోరారు. భూమి మీద తమ హక్కును కోల్పోయిన బాధితులు, తమ ఆవేదనను సంబందిత అధికారుల కు తెలిపారు. భూమి సమస్యకు శాశ్వత పరిష్కారం లభించే వరకు తమ శాంతియుత ఆందోళన కొనసాగుతుందంటూ బాధితులు స్పష్టం చేశారు. అంతేకాకుండా ఈ తరహా వినూత్న ఆందోళనలు ప్రజా దృష్టిని ఆకర్షిస్తూ, న్యాయపరమైన పరిష్కారానికి దారి చూపిస్తాయని వారు ఆశాభావం వ్యక్తంచేశారు. జితేందర్ రెడ్డి, కత్తర్ల శ్రీనివాస్, కొత్తపల్లి సుమన్ తదితరులు పాల్గొన్నారు.



# పైప్ లైన్ నిర్మాణ పనులకు శంకుస్థాపన చేసిన పీఏసీ చైర్మన్ ఆరెకపూడి గాంధీ





శేరిలింగంపల్లి జూన్ 16 (విజన్ ఆంధ్ర): రూ.1 కోటి 60 లక్షల రూపాయల అంచనా వ్యయం తో నూతనంగా చేపట్టబోయే భూగర్భ డ్రైనేజి (UGD) పైప్ లైన్ నిర్మాణ పనులకు మరియు మంచి నీటి పైప్ లైన్ నిర్మాణం పనులకు శంకుస్థాపన చేసిన PAC చైర్మన్ ఆరెకపూడి గాంధీ . శేరిలింగంపల్లి మరియు కొండాపూర్ డివిజన్ల పరిధిలోని మసీదు బండ సుమధుర హారిజన్ , శ్రీ రామ్ నగర్ A బ్లాక్ మరియు రాఘవేంద్ర కాలనీలలో రూ. 1 ఒక కోటి 60 లక్షల రూపాయల అంచనా వ్యయం తో నూతనంగా చేపట్టబోయే భూగర్భ డ్రైనేజి (UGD) పైప్ లైన్ నిర్మాణ పనులకు మరియు మంచి నీటి పైప్ లైన్ నిర్మాణం పనులకు కార్పొరేటర్లు రాగం నాగేందర్ యాదవ్ హమీద్ పటేల్ ,జలమండలి అధికారులతో కలిసి ముఖ్యఅతిథిగా పాల్గొని శంకుస్థాపన చేసిన PAC చైర్మన్ ఆరెకపూడి గాంధీ . ఈ సందర్భంగా మాట్లాడుతూ భూగర్భ డ్రైనేజి సమస్య పరిష్కారమే ధ్యేయంగా ముందుకు వెళుతున్నాం అని, పలు కాలనీ లలో ప్రజల నుండి వచ్చిన వినతి మెరకు మరియు మా కార్పొరేటర్లు, మా దృష్టికి వచ్చిన సమస్యలను పరిగణలోకి తీసుకొని ప్రత్యేక చొరవ తో ఈ రోజు మసీదు బండ సుమధుర హారిజన్ , శ్రీ రామ్ నగర్ A బ్లాక్ మరియు రాఘవేంద్ర కాలనీలలో శంకుస్థాపన చేసుకోవడం చాలా సంతోషకరమైన విషయం అని తెలియచేసారు,అత్యవసరం ఉన్న చోట , నిత్యం పొంగుతున్న ప్రాంతలలోప్రథమ ప్రాధాన్యత గా పనులు పూర్తి చేస్తామని . ఏ చిన్న సమస్య అయిన నా దృష్టికి గాని ,కార్పొరేటర్ దృష్టికి వచ్చిన తప్పకుండా పరిష్కరిస్తామని, కాలనీ లలో మౌలిక వసతుల కల్పనకు ప్రథమ ప్రాధాన్యత ఇస్తూ ,కాలనీలను అన్ని రంగాలలో అభివృద్ధి పథంలో ముందుకు తీసుకువెళుతు సమస్య రహిత ఆదర్శవంతమైన కాలనీ లు గా తీర్చిదిద్దడమే నా ప్రథమ లక్ష్యం అని తెలియచేసారు. మసీదు బండ సుమధుర హారిజన్ , శ్రీ రామ్ నగర్ A బ్లాక్ మరియు రాఘవేంద్ర కాలనీలలో గల ఎన్నో ఏండ్ల సమస్య నేటి తో తిరునని, నిత్యం పొంగుతుండటం వలన కాలనీ వాసులు ,ప్రజలు ఇబ్బందులు పడుతున్నారు అని వాటిని దృష్టిలో పెట్టుకొని ఈ రోజు UGD పైప్ లైన్ నిర్మాణం పనులకు శంకుస్థాపన చేయడం జరిగినది అని, అదేవిధంగా ప్రతి కాలనీ లో స్వచ్ఛమైన మంచి నీటి పైప్ లైన్ నిర్మాణం చేపట్టడం ద్వారా కాలనీ వాసులకు ప్రజలకు, స్వచ్చైమన మంచి నీరు అందించడమే లక్ష్యంగా పనిచేస్తామని PAC చైర్మన్ అన్నారు. మౌలిక వసతుల కల్పనకు పెద్ద పీట వేస్తామని, UGD పైప్ లైన్ మరియు మంచి నీటి పైప్ లైన్ నిర్మాణము వంటి అభివృద్ధి పనులను నాణ్యత ప్రమాణాలతో చేపట్టాలని ,నాణ్యత విషయంలో ఎక్కడ రాజి పడకూడదని , ప్రజలకు స్వచ్ఛమైన, చక్కటి ఆహ్లాదకరమైన వాతావరణం కలిపిస్తామని చెప్పడం జరిగినది. పనుల్లో జాప్యం లేకుండా త్వరిత గతిన పనులు పూర్తి చేసి ప్రజలకు అందుబాటులోకి తీసుకురావాలని PAC చైర్మన్ అధికారులను ఆదేశించడం జరిగినది , నియోజకవర్గ అభివృద్ధికి శాయశక్తులా కృషి చేస్తానని ,అన్నివేళలో ప్రజలకు అందుబాటులోకి ఉంటానని ,మెరుగైన ప్రజా జీవనానికి అన్ని రకాల మౌలిక వసతుల కల్పనకు తనవంతు కృషి చేస్తానని ,నియోజకవర్గాన్ని ఆదర్శవంతమైన నియోజకవర్గంగా తీర్చిదిద్దుతానని, అదేవిధంగా సంక్షేమం మరియు అభివృద్ధికి ప్రభుత్వం చిత్తశుద్ధితో పనిచేస్తుందని ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి మార్గదర్శకం లో శేరిలింగంపల్లి నియోకజకర్గంను అన్ని రంగాలలో అభివృద్ధి చేసి ఆదర్శవంతమైన ,అగ్రగామి నియోజకవర్గంగా తీర్చిదితానని తెలియచేసారు.

మంజూరైన అభివృద్ధి పనులకు శంకుస్థాపన చేసిన వివరాలు

1. మసీదు బండ సుమధుర హారిజన్ లో రూ.55. లక్షల రూపాయల అంచనా వ్యయంతో చేపట్టబోయే (UGD) భూగర్భ డ్రైనేజి నిర్మాణం పనులకు శంకుస్థాపన చేయడం జరుగుతుంది. 2. శ్రీ రాంనగర్ A బ్లాక్ కాలనీ లో రూ.55 లక్షల రూపాయల అంచనా వ్యయంతో చేపట్టబోయే (UGD) భూగర్భ డ్రైనేజి నిర్మాణం పనులకు 3. రాఘవేంద్ర కాలనీ లో రూ.50 లక్షల రూపాయల అంచనా వ్యయంతో చేపట్టబోయే మంచి నీటి పైప్ లైన్ నిర్మాణం పనులకు. పైన పేర్కొన్న UGD పనులకు మరియు మంచి నీటి పైప్ లైన్ నిర్మాణం పనులకు శంకుస్థాపన చేయడం జరిగినది అని PAC చైర్మన్ తెలియచేసారు.

ఈ కార్యక్రమంలో జలమండలి అధికారుల మేనేజర్ సందీప్ మరియు నాయకులు కార్యకర్తలు, కాలనీల అసోసియేషన్ సభ్యులు,కాలనీ వాసులు, మహిళలు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

## అర్హులైన లబ్ధిదారులందరికీ ఇందిరమ్మ ఇండ్లు



ముధోల్:16జూన్( విజన్ ఆంధ్ర): అర్హులైన ప్రతి లబ్ధిదారులంద రికీ ఇందిరమ్మ ఇండ్లు అందు తాయని బీజేవైఎం నాయకు లు సూర్య వంశీ శ్రీధర్ అన్నా రు. సోమవారం మండలంలోని మచ్కల్ గ్రామంలో ఇందిరమ్మ ఇండ్ల నిర్మాణానికి ముగ్గు వేసి పనులను ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడు తూ గ్రామంలోని ఉన్న నిరుపే దలకు ఇందిరమ్మ ఇండ్లు తప్ప కుండా వస్తాయని తెలిపారు. అధికారులు ఎలాంటి అవకతవకలు లేకుండా అర్హులైన లబ్ధి దారులకు ఇళ్ళను మంజూరు చేయాలని అన్నారు. ఎమ్మెల్యే రామారావు పటేల్ నిరుపేదల అభివృద్ధి కి ఎంతో కృషి చేస్తు న్నారన్నా రు. నిరుపేదలకు అండగా ఎమ్మెల్యే ఎల్లప్పుడూ ఉంటారని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో పంచాయతీ కార్యదర్శి గంగాధర్,బిజెవైఎం నాయకులు శ్రీ ధర్, ఇమ్రాన్, పోతన్న తోపాటు గ్రామస్తులు పాల్గొన్నారు.

## విద్యుత్ ఉండని ప్రాంతాలు : ఏ ఈ రామకృష్ణ.

ఉప్పల్ /మల్కాజ్ గిరి, జూన్ 16 ( విజన్ ఆంధ్ర ప్రతినిధి): మరమ్మత్తుల కారణంగా కుషాయిగూడ సబ్ స్టేషన్ పరిధిలో క్రీడల పరిధిలోని ప్రాంతాల్లో మంగళవారం నాడు జూన్ 17 న విద్యుత్ సరఫరాల్లో అంతరాయం కలుగుతుందని కుషాయిగూడ విద్యుత్ ఏఈ రామకృష్ణ తెలిపారు. 11 కెవి ప్రణామం ఫీడర్ 33/11 కేవీ సాకేత్ ఫీడర్ పరిధిలో ఈ మెయింటెనెన్స్ కారణంగా సాకేత్ సబ్టేషన్ పరిధిలోని సాకేత్ ఫేస్ 1 వన్ ఫేస్ 2,ఫేస్ 3,శ్రీయుగ ఎంక్లేవ్ సాకేత్ ప్రణామం అపార్ట్మెంట్ ప్రాంతాలలో మంగళవారం ఉదయం 10 గంటల నుండి మధ్యాహ్నం 1 గంటల వరకు విద్యుత్ సరఫరా లో అంతరాయం కలుగుతుందని ఈ రామకృష్ణ తెలిపారు. విద్యుత్ అసౌకర్యానికి ప్రజలు సహకరించాలని కోరారు.

## రైతు సంక్షేమమే ప్రభుత్వ ధ్యేయం: జిల్లా కలెక్టర్ అభిలాష అభినవ్



నిర్మల్ జూన్ 16( విజన్ ఆంధ్ర జిల్లా ప్రతినిధి ): రైతుల సంక్షేమే ప్రభుత్వ ప్రధాన లక్ష్యమని, వారి సమస్యల పరిష్కారానికి రైతునేస్తం కేంద్రాలు కీలకంగా పనిచేయనున్నాయని జిల్లా కలెక్టర్ అభిలాష అభినవ్ తెలిపారు. సోమవారం హైదరాబాద్‌లోని ప్రొఫెసర్ జయశంకర్ తెలంగాణ రాష్ట్ర వ్యవసాయ విశ్వవిద్యాలయంలో ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి రైతునేస్తం కార్యక్రమాన్ని ప్రారంభించారు. ఈ నేపథ్యంలో నిర్మల్ గ్రామీణ మండలంలోని చిట్యాల రైతు వేదికలో జరిగిన కార్యక్రమంలో కలెక్టర్ పాల్గొన్నారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ, రైతుల అవసరాలను పరిగణనలోకి తీసుకుని ప్రభుత్వం పలు కీలక నిర్ణయాలు తీసుకుంటోందని తెలిపారు. పంటల సాగు, పెట్టుబడులపై వచ్చే భారం తగ్గించేందుకు రైతు భరోసా పథకాన్ని నేటి నుంచే అమలు చేస్తున్నట్లు వెల్లడించారు. ఇందిరమ్మ ఇండ్లకు అనుమతులు మంజూరు చేశామని, గృహ నిర్మాణానికి సిద్ధంగా ఉన్న లబ్ధిదారులకు తక్షణమే అనుమతులు ఇవ్వనున్నట్టు తెలిపారు. గ్రామాల్లో భూ సమస్యల పరిష్కారానికి భూభారతి రెవెన్యూ సదస్సులు జరుగుతున్నాయని, ప్రజలు ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలన్నారు. వివాదాస్పద భూములపై స్పష్టత ఇవ్వడంలో ఈ సదస్సులు ముఖ్యమైన పాత్ర పోషిస్తున్నాయని చెప్పారు. రాష్ట్ర ప్రభుత్వం అమలు చేస్తున్న అభివృద్ధి, సంక్షేమ పథకాలు జిల్లా స్థాయిలో సమర్థవంతంగా అమలవుతున్నాయని, ప్రతి పథకం అర్హులైన లబ్ధిదారులకు చేరేలా చర్యలు తీసుకుంటున్నామని కలెక్టర్ పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో అదనపు కలెక్టర్ కిషోర్ కుమార్, మార్కెట్ కమిటీ చైర్మన్ భీమ్ రెడ్డి, జిల్లా వ్యవసాయ శాఖాధికారి అంజి ప్రసాద్, అధికారులు, రైతులు, తదితరులు పాల్గొన్నారు.

## అమ్మ మాట..అంగన్వాడీ బాట..!



ఉప్పల్/మల్కాజ్ గిరి, జూన్ 14 (విజన్ ఆంధ్ర ప్రతినిధి): హౌసింగ్ బోర్డ్ డివిజన్ పరిధిలోని న్యూ - నర్సింహ నగర్ అంగన్వాడి కేంద్రంలో స్థానిక అంగన్వాడి టీచర్ సుజాత ఆధ్వర్యంలో అమ్మ మాట అంగన్వాడి బాట కార్యక్రమాన్ని శనివారం నాడు నిర్వహించడం జరిగింది. అంగన్వాడి కేంద్రాల్లో పూర్వ ప్రాథమిక విద్యను కూడా అమలు చేస్తున్నారు ప్రవేశాలు పెంచేందుకు అమ్మ మాట అంగన్వాడి బాట కార్యక్రమాన్ని చేపట్టారు ఈనెల 10వ తేదీ నుండి 17వ తేదీ వరకు ప్రత్యేక కార్యక్రమాలు నిర్వహిస్తున్నట్లు వివరించారు అంగన్వాడీ కేంద్రంలో పౌష్టికాహారం తో పాటు ప్రీస్కూల్ కార్యక్రమాలు కథ ఆట పాట సంసిద్ధత వంటి కృత్యాలు నేర్పిస్తాము ప్రైవేట్ స్కూల్ కి పంపించకుండా అంగన్వాడీ కేంద్రాల్లో చేర్పించాలని వివరించారు. ఈ కార్యక్రమంలో ఆశా వర్కర్లు మమత, శ్రీలత మహిళా సంఘం అధ్యక్షులు ఉమా, అనురాధ,సంపూర్ణ, రమాదేవి తల్లులు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.

## ఎస్పీ కి ప్రత్యేక ధన్యవాదాలు తెలియజేసిన సైబర్ క్రైమ్ బాధితులు

**జిల్లాలో ఈనెల 10 కేసులలో బాధితులకు తిరిగి డబ్బులు అందజేత**

**సైబర్ క్రైమ్ గురైన వెంటనే 1930 లేదా దగ్గరలో ఉన్న పోలీస్ స్టేషన్ ను సంప్రదించాలి**

**- జిల్లా ఎస్పీ అఖిల్ మహాజన్**

**సోషల్ మీడియా ఫ్రాడ్, ఇన్వెస్ట్మెంట్ ఫ్రాడ్, స్టాక్ మార్కెటింగ్ ఫ్రాడ్, బ్యాంకు కేవైసీ అప్డేట్ లలో బాధితులు పోగొట్టుకున్నటువంటి డబ్బులు తిరిగి అందజేత**

**జిల్లా పోలీసు కార్యాలయానికి విచ్చేసి ఐదుగురు బాధితులు జిల్లా ఎస్పీకి శాలువాతో సత్కారం**



ఆదిలాబాద్ జిల్లా ప్రతినిధి, జూన్ 16, (విజన్ ఆంధ్ర) : సైబర్ క్రైమ్ జరిగిన వెంటనే నేషనల్ సైబర్ హెల్ప్ లైన్ 1930 కి లేదా దగ్గరలో ఉన్న పోలీస్ స్టేషన్కు సంప్రదించాలని.. జిల్లా ఎస్పీ అఖిల్ మహాజన్ తెలియజేశారు. జిల్లా నందు సైబర్ నేరగాళ్ల ద్వారా మోసపోయి జిల్లా పోలీసు యంత్రాంగం సహాయం పొంది తిరిగి డబ్బులను అందుకున్నటువంటి బాధితులు సోమవారం స్థానిక ఎస్పీ కార్యాలయానికి విచ్చేసి జిల్లా ఎస్పీ అఖిల్ మహాజన్ ను శాలువాతో సత్కరించి మిఠాయి తినిపించి కృతజ్ఞతలు తెలియజేశారు. ఐదుగురు బాధితులు విచ్చేసిన కారణం సైబర్ క్రైమ్ ద్వారా వారికి వెంటనే సకాలంలో సహాయం చేసి మోసగాళ్ల చేత మోసపోయిన బాధితులకు సత్వర న్యాయం అందజేసి పోలీసులు ప్రజల రక్షణకై వారి సహాయార్థమై ఎల్లవేళలా అందుబాటులో ఉంటూ న్యాయం అందించడానికి ఇదే నిదర్శనం అని తెలిపారు. దాదాపు అయిదుగురు బాధితులు జిల్లా ఎస్పీ కి సన్మానం చేసి కృతజ్ఞతలు తెలియజేశారు. సైబర్ క్రైమ్ బాధితులు వెంటనే 1930కి సంప్రదించడం వల్ల మోసపోయిన డబ్బు తిరిగి వచ్చే అవకాశాలు ఎక్కువ ఉన్నాయని జిల్లా ఎస్పీ తెలిపారు. గత నెల రోజులలో జిల్లా పోలీసు యంత్రాంగం దాదాపు పది కేసుల లో కోర్టు ద్వారా అందరి బాధితుల మొత్తం లక్ష రూపాయల వరకు తిరిగి అందించడం జరిగిందని తెలిపారు. సైబర్ క్రైమ్ ద్వారా మోసపోయి పోలీసు యంత్రాంగం కృషి ద్వారా డబ్బులు తిరిగి వారి అకౌంటులకు చేరిన తర్వాత జిల్లా ఎస్పీకి కృతజ్ఞతలు తెలియజేసిన వారి వివరాలు, వారు మోసపోయినటువంటి విధానం, వారికి తిరిగి వచ్చినటువంటి డబ్బు . 1) యాపాలగూడ కు చెందిన నర్సింగ్ గత సంవత్సరం సైబర్ క్రైమ్ నేరగాళ్ల ద్వారా బ్యాంకు అకౌంట్ కేవైసీ అప్డేట్ అంటూ ఒక లింక్ ని పంపడం ద్వారా, దాని ఆధారంగా బ్యాంకు వివరాలను తెలియజేయడంతో రూ 16,901/- రూపాయలను పోగొట్టుకోవడం జరిగింది, వాటి మొత్తాన్ని జిల్లా సైబర్ క్రైమ్ బ్యూరో సిబ్బంది తిరిగి అందించడం జరిగింది. 2) జైనథ్ మండలానికి చెందిన లింగారెడ్డి google నందు స్టేట్ బ్యాంక్ ఆఫ్ ఇండియా కస్టమర్ కేర్ సర్వీస్ నెంబర్లు సెర్చ్ చేసి ఫేక్ నెంబర్ ద్వారా సైబర్ నెరగాళ్లకు వివరాలను తెలియజేయడంతో అతని అకౌంట్ నుండి 2,15,000/- పోగొట్టుకోవడంతో వెంటనే సైబర్ క్రైమ్ 1930 జైనథ్ పోలీసుల సహాయంతో 1,30,000/- రూపాయలను తిరిగి తన అకౌంట్ కు పొందడం జరిగిందని తెలిపారు. 3) మహాలక్ష్మి వాళ్ళకి చెందిన జీ రమేష్ ఇన్వెస్ట్మెంట్ ఫ్రాడ్ పేరుతో వాట్సప్ నందు గ్రూపులను క్రియేట్ చేస్తే డబ్బు అత్యాశ చూపి బాధితుని వద్ద నుండి సైబర్ నేరగాళ్లు 1,59,000/- వసూలు చేయగా బాధితుడు తిరిగి దాదాపు 60000 రూపాయలను తిరిగి పొందడం జరుగుతుందని తెలిపారు. 4) మావల చెందిన మిథాలీ అనే మహిళ ఇన్స్టాగ్రామ్ నందు సోషల్ మీడియాలో ఫేక్ స్నేహితుని అకౌంట్ ద్వారా సహాయం కోరిన వెంటనే 25 వేల రూపాయలను పంపడంతో అది ఫేక్ అకౌంట్ అని తెలిసి దానిని సైబర్ క్రైమ్ వెబ్సైట్ నందు ఫిర్యాదు చేయగా తనకు మోసపోయిన మొత్తాన్ని తిరిగి అందజేయడం జరిగింది. 5) ఉట్నూర్ కి చెందిన ప్రభుత్వ ఉద్యోగికి సైబర్ నేరగాళ్లు స్టాక్ మార్కెట్ నందు ఇన్స్టాగ్రామ్ లో టెలిగ్రామ్ లో ఎక్కువ డబ్బులను అత్యాశ చూపి అతని వద్ద నుండి దాదాపు మూడు లక్షల రూపాయలను వసూలు చేయడంతో మోసపోయానని గ్రహించిన బాధితుడు సైబర్ క్రైమ్ నందు ఫిర్యాదు చేయగా దాదాపు 50 వేల రూపాయలను కోర్టు ద్వారా తిరిగి తనకు అందజేయడం జరుగుతుందని తెలిపారు. ఈ కార్యక్రమంలో అదనపు ఎస్పి బి సురేందర్రావు, సైబర్ క్రైమ్ ఇంచార్జ్ బి ఏసుదాస్, సిబ్బంది కె సాయి శివ, అబ్దుల్ ఆహాద్, వై సంతోష్ తదితరులు పాల్గొన్నారు.

## మౌలిక వసతుల కల్పనకు కృషి: బొంతు శ్రీదేవి యాదవ్ నాగార్జున నగర్ కాలనీలో పర్యటన



ఉప్పల్ / మల్కాజ్ గిరి, జూన్ 16(విజన్ ఆంధ్ర ప్రతినిధి ): నాగార్జున నగర్ కాలనీ వెల్ఫేర్ అసోసియేషన్ కమిటీ అధ్యక్షుడు యావపురం రవి ఆధ్వర్యంలో సోమవారం నాడు చర్లపల్లి డివిజన్ కార్పొరేటర్, జిహెచ్ఎంసి స్టాండింగ్ కమిటీ సభ్యురాలు బొంతు శ్రీదేవి యాదవ్ కాలనీలో జిహెచ్ఎంసి ఏఈ స్వరూప, వర్క్ ఇన్స్పెక్టర్ ప్రవీణ్ లతో కలిసి పర్యటించారు. కాలనీలోని వివిధ సమస్యలను ప్రజలను అడిగి తెలుసుకున్నారు. ఈ సందర్భంగా కార్పొరేటర్ మాట్లాడుతూ కాలనీలోని రోడ్డు నెంబర్ 1 బీటీ రోడ్డు పనులను త్వరలో ప్రారంభిస్తామన్నారు. కాలనీలోని దెబ్బతిన్న మిగతా అంతర్గత రోడ్లను త్వరలో పునర్ నిర్మిస్తామన్నారు, అత్యవసరంగా ప్రజలకు ఇబ్బందులు లేకుండా ఉండడానికి ప్రస్తుతానికి అవసరమైన చోట పాట్ హోల్స్ ను పూడిచి, ప్యాచ్ వర్క్ చేయాలని అధికారులను సూచించారు. ప్రభుత్వానికి వేదికలు పంపి అంతర్గత రోడ్ల పునర్నిర్మాణం పనులను పూర్తి చేస్తానన్నారు. ప్రజల అభ్యర్థన మేరకు అండర్ గ్రౌండ్ డ్రైనేజీ సమస్యలున్న చోట యుద్ధ ప్రాతిపదికన మరమ్మత్తు పనులు చేపట్టాలని జలమండిలి అధికారులను సూచించారు. వీధి దీపాల సమస్యకు త్వరలో శాశ్వత పరిష్కారం చూపిస్తానన్నారు. శానిటేషన్ స్పెషల్ డ్రైవ్ కార్యక్రమంలో భాగంగా రోడ్ నెంబర్ 2 గౌడ స్మశానాటిక వద్ద విజయలక్ష్మి టెక్స్టైల్స్ యజమాని సురేష్ సౌజన్యంతో సీసీ కెమెరా అనౌన్స్మెంట్ మైక్ ఏర్పాటు చేసేందుకు అవగాహన కల్పించారు. ఈ కార్యక్రమంలో కాలనీ ప్రధాన కార్యదర్శి కరుణాకర్ రెడ్డి, ఉపాధ్యక్షులు గోపాల్ యాదవ్, మహేందర్ గౌడ్, శ్రీశైలం, సాదిక్, నాగరాజు, సాయి వివేక్, వెంకటేష్ గౌడ్, మేడ్చల్ మల్కాజ్గిరి జిల్లా మార్కెట్ కమిటీ డైరెక్టర్ నాగిళ్ల బాల్ రెడ్డి, కాంగ్రెస్ పార్టీ డివిజన్ అధ్యక్షులు వెంకటరెడ్డి,కాసుల పోచయ్య గౌడ్, శ్రీకాంత్ యాదవ్,రఘు గౌడ్ మహిళా నాయకురాలు నీరజ, పాల్గొన్నారు.

## నిర్మల్ పోలీస్.. మీ పోలీస్..

**బాసర ఘాట్ ఘటనా స్థలాన్ని పరిశీలించి నిన్న జరిగిన బాసర గోదావరి దుర్ఘటన నేపథ్యంలో తగిన భద్రత చర్యలు తీసుకోవాలని జిల్లా ఎస్పీ డా.జి.జానకి షర్మిల ఐపీఎస్ ఆదేశించారు**



నిర్మల్ జూన్ 16(విజన్ ఆంధ్ర జిల్లా ప్రతినిధి ): ఆదివారం బాసర గోదావరి లో జరిగిన దుర్ఘటన ప్రదేశాన్ని జిల్లా ఎస్పీ పరిశీలించిన తరువాత దుర్ఘటన నేపథ్యంలో తగిన భద్రత చర్యలు తీసుకోవాలని అధికారులను ఆదేశించారు. కలెక్టర్ తో చర్చించామని భక్తుల రతిని దృష్టిలో పెట్టుకొని పుష్కర స్నానాల వద్ద భక్తులకు ఇబ్బందులు కలగకుండా అన్ని ఏర్పాట్లు చేస్తామని వెల్లడించారు. ఇలాంటి సంఘటనలు మరో మారు జరగకుండా చూస్తామని తెలిపినారు. పుష్కర ఘాట్ల వద్ద ప్రత్యేక హెచ్చరిక బోర్డులను ఏర్పాటు చూపించారు. విధుల పట్ల అప్రమత్తంగా ఉండాలని పోలీస్ సిబ్బందిని ఆదేశించిటం జరిగింది. గోదావరి నదిలో పడవలు నడిపే వారిని పిలిపించి తీసుకోవలసిన జాగ్రత్తల గురించి ఎస్పీ స్వయంగా చెప్పటం జరిగింది. ఈ కార్యక్రమం లో ఎస్పీ తో పాటు అవినాష్ కుమార్ ఐపిఎస్, ముధోల్ సర్కిల్ ఇన్స్పెక్టర్ మల్లేష్, బాసర ఎస్ఐ శ్రీనివాస్ తదితరులు పాల్గొన్నారు

## ఘనంగా ఎమ్మెల్యే బొజ్జు పటేల్ జన్మదిన వేడుకలు



జన్నారం, జూన్ 16 (విజన్ అంధ్ర) : ఎమ్మెల్యే బొజ్జు పటేల్ జన్మదిన వేడుకలను కాంగ్రెస్ పార్టీ ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు. ఖానాపూర్ నియోజకవర్గ ఎమ్మెల్యే వెడ్మ బొజ్జు పటేల్ జన్మది నాన్ని పురస్కరించుకుని సోమవారంరోజున జన్నా రం మండలకేంద్రంలోని ఆర్ అర్ ఎస్ పంక్షన్ హాల్లో కాంగ్రెస్ పార్టీ ఆధ్వర్యంలో ఎమ్మెల్యే జన్మది న వేడుకలను ఘనంగా నిర్వహించారు. ఈ సంద ర్భంగా పార్టీ మండల అధ్యక్షుడు ముజాఫర్ అలీ ఆధ్వర్యంలోకేక్ కట్ చేసి ఒకరికొకరు తినిపించు కుంటు సంబరాలు జరుపుకున్నారు. అనంతరం మండలకేంద్రంలో ప్రభుత్వ ఆసుపత్రిలో రోగులకు పండ్లను పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో మా ర్కెట్ కమిటీ చైర్మన్ దుర్గం లక్ష్మీనారాయణ, సీని యర్ నాయకులు రాజశేఖర్,శుభాష్ రెడ్డి,మోహన్ రెడ్డి, సయ్యద్ ఇసాక్, రాజమౌళి, మల్క లక్ష్మన్, అల్లం రవి, ఇందయ్య, మచ్చ శంకరయ్య ,కరుణాక ర్, నందునాయక్ ,ధూమల్ల రమేష్, ప్రవీణ్, స్వామి, షాకిర్, పలు గ్రామాల నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు

EDITED,PRINTED, PUBLISHED AND OWNED BY J.NARENDER PRINTED AT SREE DATTA SAI GRAPHICS,# H.NO.1-1-651/8. GANDHINAGAR.HYDERABAD-500020.TELANGANA STATE,PUBLISHED AT J.N.PUBLICATIONS,H.NO.2-1-340/A/4,G.H.M.C NO 12, NEAR FEVER HOSPITAL, BESIDE SBI ATM CENTRE, O.U.ROAD, NALLAKUNTTA MAIN ROAD, HYDERABAD-500044, TELANGANA STATE. RNI.NO.70731/1999 EDITOR : J.NARENDER, CELL:9440897445, Mail visionandhra1999@gmail.com.